



# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com






సంపుటి : 19 | సంచిక : 145 వెల : 4 శనివారం 10 మే 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


# డిఫెన్స్ ఫండ్‌కు నెల జీతం విరాళం

- సిఎం రేవంత్ రెడ్డి, భట్టి నిర్ణయం
- ఆలయాల్లో ప్రత్యేక పూజలకు కొండా ఆదేశం





/హైదరాబాద్,మే9: పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సైనిక దాడి నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ఒక నెల వేతనం విరాళంగా ఇవ్వాలని నిర్ణయించారు. విరాళం ఇచ్చే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క చర్చించారు. సీఎం సూచన మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చర్చించి ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించనున్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ విజ్ఞప్తి చేసింది.మన భారత గడ్డ మీద పర్యాటకులను చంపిన తీవ్రవాదులను ఏరివేతే లక్ష్యంగా దేశ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ టార్గెట్ విజయవంతం అయ్యేందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని మన రాష్ట్రంలో ఉన్న ప్రతి దేవాలయంలో పూజలు చేయాలని మంత్రి ఆదేశించారు. ఇంతటి సంక్లిష్టమైన సమయంలో భారత ఆర్మీకి అంతా అండగా నిలవాల్సిన సందర్భమన్నారు. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ రెండో దాడి విజయవంతం అవడం హర్షించదగ్గ విషయమని

వివరాలు 2లో



- ఆర్మీ హెడ్ క్వార్టర్స్..విమానాశ్రయాలు లక్ష్యంగా దాడులు
- సరిహద్దుల వెంట నిరంతరంగా కాల్పులు
- గురుద్వారాలపైనా దాడులకు యత్నం
- అన్నింటినీ సమర్థంగా తిప్పికొట్టాం
- పాకిస్థాన్ కోలుకోలేని నష్టం కలిగించాం
- భారతరక్షణ శాఖ వెల్లడి
- అధికారులతో అమిత్ షా చర్చలు

# సరిహద్దుల వెంట నిరంతరంగా కాల్పులు



/న్యూఢిల్లీ, మే 09: భారత్‌లోని సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని గురువారం రాత్రి పాకిస్థాన్ డ్రోన్ దాడులకు తెగబడిందని, అయితే వాటిని ధీటుగా భారత సైన్యం తిప్పికొట్టిందని రక్షణశాఖ తెలిపింది. ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి భారత ప్రభుత్వం వివరాలు వెల్లడించింది. జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్‌లోని 36 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని 300 నుంచి 400 డ్రోన్లతో పాక్ ఈ దాడులకు పాల్పడినట్లు భారత విదేశాంగ శాఖకార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పాకిస్థాన్ తన పౌర విమానాలను రక్షణ కవచాలుగా ఉపయోగిస్తోందని వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. భారత గగనతల రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచార సేకరణే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని తెలిపారు. భారత సరిహద్దుల్లో పాక్ ఉల్లంఘనలకు పాల్పడుతోంది. పాక్ దాడులను డ్రోన్లతో తిప్పికొట్టాం. పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో పాక్ దాడులకు పాల్పడింది. లేహ్ నుంచి సర్‌క్రీక్ వరకు 36 చోట్ల దాడులు చేసింది. కైనటిక్, నాన్ కైనటిక్ సాధనాలతో భారత్ పాక్ దాడుల్ని తిప్పికొట్టింది. పాక్ డ్రోన్లన్నీ టర్కీకి చెందినవి గుర్తించాం. బఠిండా సైనిక స్థావరంపై దాడికి యత్నించారు. అయితే, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం అని కల్నల్ సోఫియా ఖురేషి వెల్లడించారు.భారత మిలిటరీ బేస్‌లు టార్గెట్‌గా పాక్ దాడులు జరిగాయని సోఫియా ఖురేషి తెలిపారు. ఉత్తర ప్రాంతంలోని 26 ప్రదేశాలు టార్గెట్‌గా పాక్ దాడులు చేసిందని, పాక్ డ్రోన్లను భారత బలగాలు కూల్చివేశాయని వెల్లడించారు. ఇక, ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ చెప్పిన వివరాల ప్రకారం భారత్ దాడిలో పాక్‌కు తీవ్ర నష్టం కలిగింది. పౌర విమానాలను కవచంగా చేసుకుని పాక్ దాడి చేసింది. కరాచీ-లాహోర్ మధ్య

వివరాలు 2లో



# ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

- జిల్లాకు ముగ్గురు మంత్రుల ఉన్నా శూన్యం
- ఎక్కడి సమస్యలు అక్కడే అన్నచందంగా పాలన
- స్థానిక ఎన్నికల్లో సత్తాచాటి బుద్ధి చెబుతాం
- ఖమ్మం పర్యటనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

/ఖమ్మం,మే9: ధాన్యం కొనుగోళ్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. రుణమాఫీ కూడా చేయలేక పోయారు. ఒక్క జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు, మన ప్రభుత్వం పోయాక ముగ్గురుకి పదవులు వచ్చాయి.. అయినా సమస్యలు మాత్రం తీరడం లేదని

వివరాలు 2లో

# యుద్ధభూమిలో కన్నుమూసిన తెలుగువీరుడు

- నేలకు ఒరిగిన సత్యసాయి జిల్లాకు చెందిన మురళీ నాయక్
- మురళీ నాయక్ కుటుంబానికి బాబు పరామర్శ
- దేశం కోసం వీరమరణం పొందాడని కితాబు
- కుటుంబానికి అండగా ఉంటామని భరోసా
- తల్లిదండ్రులకు పవన్ కళ్యాణ్ పరామర్శ





అమరావతి,మే 09: భారత్ - పాకిస్థాన్ యుద్ధ భూమిలో వీరమరణం పొందిన తెలుగు జవాన్ మురళీ నాయక్ కుటుంబాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్‌లో పరామర్శించారు. దేశ రక్షణలో పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం కల్లితండాకు చెందిన మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మురళీ నాయక్ తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరాం నాయక్‌లతో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళీ త్యాగాన్ని దేశమంతా గుర్తుపెట్టుకుంటుందన్నారు. 25 ఏళ్ల వయసులోనే

వివరాలు 2లో



# అవసరమైతే నేనూ సరిహద్దుకు వెళతా...

- యుద్ధంలో నా సేవలు అందిస్తా
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన

/హైదరాబాద్,మే9: పాకిస్థాన్ తో భారత్ యుద్ధ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక- వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ దొంగ దాడులను ఇండియన్ ఆర్మీ ధీటుగా ఎదుర్కొందని ప్రశంసించారు. పూర్తి స్థాయి యుద్ధమే వస్తే.. అవసరం అయితే వెళ్లి బార్డర్ లో యుద్ధంలో పాల్గొంటానని సంచలన ప్రకటన చేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో మన ఇండియన్ ఆర్మీ సాహసాన్ని చూసి దేశం గర్విస్తోందని తెలిపారు. 'పహల్గాంలో పాకిస్థాన్ ప్రేరేపిత టెర్రరిస్టులు అత్యంత ఘాతుకానికి

వివరాలు 2లో

# హైదరాబాద్ వేదికగా అతివల అందాల పోటీలు

- నేడు గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభం
- తెలంగాణ సంస్కృతీ,సంప్రదాయాలకు పెద్దపీట
- ఆకట్టుకోనున్న కళారూపాల ప్రదర్శనలు
- రామాచారి బృందంతో అందెశ్రీ తెలంగాణ గీతాలాపన
- ఇప్పటికే నగరానికి చేరుకున్నసుందరీమణులు
- మిస్‌వరల్డ్-2024 క్రిస్టినాకు ఘనంగా స్వాగతం



వివరాలు 2లో..

# ప్రధాన సమాచార కమిషనర్‌గా చంద్రశేఖర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

/హైదరాబాద్,మే9: రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్‌గా రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మధ్యాహ్నం 12 గంటలకు రాజ్‌భవన్ దర్బార్ హాల్‌లో నిర్వహించిన కార్యక్ర మంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఎస్ఈసీ రాణి కుముదిని, విజిలెన్స్ కమిషనర్ ఎంజీ గోపాల్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



వివరాలు 2లో..

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

### యుద్ధభూమిలో కన్నుమూసిన

# తెలుగువీరుడు

(మొదటి పేజీ తరువాయి)

దేశం కోసం అమరుడైన మురళీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. వీరజవాన్ మురళి తల్లిదండ్రుల ఆవేదన తీర్చలేనిదని.. వారు ధైర్యంగా ఉండాలని కోరుతున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో వీర మరణం పొందిన జవాన్ మురళీ నాయక్ త్యాగాన్ని భారత జాతి ఎన్నడూ మరచిపోదని డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. జమ్ము కశ్మీర్ సరిహద్దుల్లో శత్రు మూకలతో పోరాడి మరణించిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా కల్లి తండాకు చెందిన ఈ యువ జవాన్ దేశ రక్షణకు అంకితమై, సమర భూమిలో అమరులయ్యారన్నారు. ఈ వీరుడి తల్లితండ్రులు జ్యోతి బాయి, శ్రీరామ్ నాయక్, ఇతర కుటు-ంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆ కుటుంబానికి భరోసా ఇస్తుందని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

## అవసరమైతే నేనూ సరిహద్దుకు వెళతా...

(మొదటి పేజీ తరువాయి)

ఒడిగట్టారు. టెర్రరిస్టులు నిరాయుధులైన వారిని కాల్చి చంపడం అమానవీయ చర్య. హిందూ, ముస్లింల మధ్య విభేదాలు పెంచడానికే ఇలాంటి పని చేశారు. దానికి ప్రతీకారంగా ఇండియా చేస్తున్న స్ట్రయిక్స్ అద్భుతం' అంటూ కొనియాడారు. నేను మిలటరీలో పని చేశా. నాకు యుద్ధం గురించి అవగాహన ఉంది. రఫెల్, డ్రోన్ లను మొన్న ఆపరేషన సింధూర్ లో వాడారు. కామికజెన్ డ్రోన్ లను కూడా వాడారు. మన బార్డర్ లో ఉండి టార్గెట్ ను చేజ్ చేశారు. బార్డర్ ను కూడా క్రాస్ చేయలేదు. హ్యామర్ అనే బాంబులను ఇండియన్ ఆర్మీ ఉపయోగించింది. 100 కిమీ వరకు టార్గెట్ ను సక్సెస్ చేశారు. మన రఫెల్ ను కూల్చేశాం అని పాక్ చేస్తున్న ప్రచారం ఉత్తదే. మన ఇండియన్ ఆర్మీ బలం ఏంటో ప్రపంచం చూసింది. ఇలాంటి సమయంలో అందరూ ఆర్మీకి మద్దతుగా ఉండాలి. ఎలాంటి ఫేక్ ప్రచారాలు నమ్మొద్దు. ఇలాంటి క్లిష్ట సమయంలో రాజకీయాలు చేయబోం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం' అంటూ ఉత్తమ్ చెప్పుకొచ్చారు.

## 11న తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల విడుదల

/హైదరాబాద్,మే9: తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఆదివారం ఉదయం 11 గంటలకు ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేయను న్నారు. మే 11వ తేదీ ఉదయం 11 గంటలకు విద్యార్థులు సాధించిన ర్యాంకులు, మార్కుల జాబితాను విడుదల చేయను న్నట్లు- అధికారులు వెల్లడించారు. ఇటీవల తెలంగాణ ఎప్‌సెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్- ఫార్మసీ విభాగాల ప్రిలిమినరీ కీ విడుదల చేసిన అధికారులు.. ఫలితాల విడుదలకు రంగం సిద్ధం చేశారు.తెలంగాణలో ఏప్రిల్ 29 నుంచి మే 4 వరకు ఈఏపీ సెట్ పరీక్షలు జరిగాయి. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ప్రవేశ పరీక్ష, మే 2 నుంచి 4 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష పరీక్షలు నిర్వహించారు. దాదాపు 3లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. మూ ల్యాంకనం తరవాత ఫలితాల ప్రకటనకు అధికారులు ఏర్పాటు చేశారు.

## తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

హైదరాబాద్,మే9: భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల దృష్ట్యా దిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఎపి కూడా ఇదే తరహాలె కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. సరిహద్దు రాష్ట్రాల్లో ఉంటున్న లేదా చిక్కుకున్న తెలంగాణ వాసులకు సాయం చేసేందుకు, సమాచారం ఇచ్చేందుకు, వారికి అవసరమైన సేవలు అందించేందుకు ఈ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఎలాంటి సాయం కావాలన్నా కంట్రోల్ రూమ్ నంబర్ 011-23380556ను సంప్రదించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ నంబర్‌తో పాటు- రెసిడెంట్ కమిషనర్ ప్రైవేటు- సెక్రటరీ, లైజన్ హెడ్ నంబర్ 98719-99044, రెసిడెంట్ కమిషనర్ వ్యక్తిగత సహాయకుడి నంబర్ 99713-87500, తెలంగాణ భవన్‌లో లైజన్ ఆఫీసర్ నంబర్ 96437-23157, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ నంబర్ 99493-51270ను సంప్రదించాలని అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



# సరిహద్దుల వెంట నిరంతరంగా కాల్పులు

(మొదటి పేజీ తరువాయి)

విమానాలు తిరుగుతున్నాయి. మన వాయుసేన ఎంతో సంయమనం పాటిస్తోంది. ఎయిర్ స్పేస్ మూసివేసినట్లు పాక్ తప్పుడు ప్రచారం చేస్తోందిని వ్యోమికా సింగ్ తెలిపారు.ఇక, విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఇచ్చిన వివరాల ప్రకారం.. గత రాత్రి పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు దిగింది. పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం. పలు భారత నగరాలు లక్ష్యంగా పాక్ దాడులు చేసింది. నిన్నటి దాడుల్లో పాకిస్థాన్‌కే ఎక్కువ నష్టం జరిగిందని అన్నారు. ప్రధానంగా ఆర్మీ హెడ్ క్వార్టర్లు, విమనాశ్రయాలు లక్ష్యంగా పాక్ దాడులు చేసిందన్నారు. సరిహద్దుల వెంట నిరంతరంగా పౌరులపై కాల్పులు సాగిస్తోందన్నారు. వీటన్నింటిన సైన్యం ధీటుగా ఎదుర్కొందన్నారు. ప్రాథమిక నివేదికల ప్రకారం తుర్కియేకు చెందిన 'ఆసిస్‌గార్డ్ సోంగర్' డ్రోన్లను ప్రయోగించినట్లు తెలిసిందన్నారు. కల్నల్ సోఫియా ఖురేషి అందించిన వివరాల ప్రకారం.. భారత్‌లోని సరిహద్దు జిల్లాలపై పాకిస్థాన్ డ్రోన్, క్షిపణి దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అమృత్‌సర్‌లోని ఓ గ్రామంలో పంటపొలాల్లో గురువారం పేలని పదార్థాలను అధికారులు గుర్తించారు. అనంతరం సైన్యానికి సమాచారం అందించారు. వాటిని సేకరించిన భారత సైన్యం.. విజయవంతంగా నిర్వీర్యం చేసింది. ఆపరేషన్ సిందూర్'తో భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇకపోతే గురుద్వారాలపై దాడి చేయడం ద్వారా మతపరమైన ఉద్రిక్తతలకు పాక్ యత్నించిందని, అయితే దీనిని కూడా తిప్పికొట్టామని మిస్రీ తెలిపారు. ఇకపోతే అనేక రకాలుగా దుష్ప్రచారాలు, ఫేక్ వార్తల ప్రచారంతో పాక్ హంగామా సృష్టిస్తోందన్నారు. పాక్ రెచ్చగొట్టే చర్యలకు దీటుగా బదులిచ్చేందుకు కేంద్రం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. అన్ని అత్యవసర వ్యవస్థల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. ఈ క్రమంలో వరుస భేటీలు జరుగుతున్నాయి. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ బీఎస్ఎఫ్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సీఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో , విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సమావేశానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా హాజరయ్యారు. కేంద్రమంత్రి నివాసంలో ఈ భేటీ- జరిగింది. చొరబాటు- ఘటనలు చోటు-చేసుకుంటు-న్న తరుణంలో పాక్‌తో సరిహద్దు పంచుకుంటున్న ఆయా రాష్ట్రాలు ఇప్పటికే కీలక చర్యలు చేపట్టాయి. మన దేశంలోకి చొరబాటుకు యత్నించిన పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తిని పంజాబ్ సరిహద్దు వద్ద బీఎస్ఎఫ్‌కు చెందిన జవాన్లు హతమార్చిన సంగతి తెలిసిందే. రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్లున్న పాక్ సరిహద్దును మూసివేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మూకశ్మీర్‌లోని సాంబ జిల్లాలో సరిహద్దు దాటి చొరబడేందుకు పాక్ ఉగ్రవాదులు చేసిన ప్రయత్నాలను బీఎస్ఎఫ్ తిప్పికొట్టింది. కనీసం ఏడుగురు ఉగ్రవాదులను మట్టు-పెట్టినట్లు- ఆ వర్గాలు వెల్లడించాయి. పాకిస్థాన్ నేడు కూడా నియంత్రణ రేఖకు ఆవలివైపు నుంచి భారీస్థాయిలో షెల్లింగ్ కొనసాగిస్తోంది. ముఖ్యంగా ఉరి, జమ్మూకశ్మీర్ ప్రాంతాల్లో వీటి తీవ్రత ఎక్కువగా ఉంది. చాలామంది ప్రజలు ఇప్పటికే ఈ ప్రాంతాల్లో ఇళ్లు ఖాళీ చేసి వెళుతున్నారు.

# డిఫెన్స్ ఫండ్‌కు నెల జీతం విరాళం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు.మన ఆర్మీ బలగాలు సరిహద్దులో పెద్ద ఎత్తున పోరాడుతున్న సమయంలో వారి క్షేమం కోరి అంతా పూజలు చేయడం సందర్భోచితమని మంత్రి కొండా సురేఖ అన్నారు. తీవ్రవాదాన్ని యావత్ భారతమంతా ఉక్కు పిడికిలితో ఎదుర్కొన్నద న్నారు. ఈ సమైక్యత దేశ భద్రత విషయంలో రానున్న రోజుల్లో కూడా ఉంటుందన్నారు. తీవ్రవాదం ఏ రూపంలో ఉన్నా.. ఎక్కడ ఉన్నా కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. మన దేశ పౌరుల మీద ఇటీవల కాశ్మీర్‌లో జరిగిన దాడికి నిరసనగా ఇండియన్ మిలటరీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అందరూ స్వాగతిస్తున్నా మన్నారు. తెలంగాణ మంత్రిగా కాదు, ఇంతటి గొప్ప దేశ పౌరురాలిగా ఈ చర్యపై చాలా సంతోషంగా భావిస్తున్నట్లు తెలిపారు. పుల్వామాలో మనం కోల్పోయిన వీర సైనికులను తిరిగి తీసుకురాలేమని.. వారి త్యాగం శాశ్వతమన్నారు. మనమున్నంత కాలం వారిని స్మరించుకుంటామని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ తలెత్తి నిలిచిందన్నారు. ఏకత్వంతో, శక్తితో, నిశ్శబ్దమైన సంకల్పంతో మనల్ని ప్రపంచం నిలబెట్టిందని చెప్పుకొచ్చారు. ఇది కేవలం ప్రతిస్పందన కాదని.. ఒక ప్రతి సమాధానమని వెల్లడించారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో చాలా మర్యాదగా ప్రవర్తించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ భద్రత విషయంలో అందరినీ కలుపుకుపోవాలని.. ఎందుకంటే ఇది దేశానికి సంబంధించిన విషయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎటు-వంటి రాజకీయం చేయాలని అనుకోవడం లేదని... చేయదు కూడా అని స్పష్టం చేశారు. తాము భారత ఆర్మీకి పూర్తి మద్దతుగా ఉన్నామని.. రానున్న రోజుల్లో కూడా ఉంటామన్నారు. అందుకే ఈరోజు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గుడిలో, దేవాలయాలో ఆర్మీకి మంచి జరగాలని పూజలు చేస్తున్నామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయని, స్థానిక ఎన్నికల్లో సీరియస్‌గా పోటీ- చేస్తామని కేటీఆర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 50 ఏళ్లు మోసపోయాం అని, మళ్లీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారని.. కానీ తాత్కాలికంగా మోసపోయాం అని పేరొన్నారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని, రుణమాఫీ కూడా చేయలేకపోయిందని మండిపడ్డారు. రైతుబంధు మొదటి పంటకే గతి లేదు అని ఎద్దేవా చేశారు. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీ-ఆర్ చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో పర్యటించిన కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 17 నెలల తర్వాత వున్న స్కీములు పోయాయి. కేసీఆర్ కిట్ పోయింది. రైతుబంధు మొదటి పంటకే గతి లేదు. ఫ్రీ బస్, తులం బంగారం అన్నారు.. ఎటుపోయాయి. ఖమ్మం జిల్లా అంతా మార్పు అన్నారు. ఇప్పుడు ఏమి అయ్యింది' అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. అయిదేళ్లు మేము ప్రక్కకు ఉంటాము. ఆరు గ్యారెంటీ-లు, 420 హామీలు ఇచ్చారు. వాటిని మేము వదిలిపెట్టేది లేదు. రేవంత్ రెడ్డి మాదిరిగా ఏ సీఎం కూడా ఇలా మాట్లాడలేదు. ఢిల్లీకి పోతే రేవంత్ రెడ్డిని దొంగల మాదిరిగా చూస్తున్నారు అని అంటు-న్నారు. నిజమే రేవంత్ రెడ్డి దొంగే కదా. ఓ సీఎం అలా మాట్లాడవచ్చా. రేవంత్ రెడ్డిని చూస్తే కేంద్రం దొంగలా చూస్తోంది. ఒక్క ఓటు-కి శిక్ష అయిదేళ్లు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయి, సీరియస్‌గా పోటీ- చేస్తాం. నాయకులూ ప్రజల్లో ఉండాలి, ధాన్యం కల్లాల వద్ద మనమే ఉండాలి. ఇక్కడ ఎమ్మెల్యేని గెలిపించాం, కాంగ్రెస్ లో చేరారు. భద్రాచలం ఉప ఎన్నిక వస్తుంది, ఉమ్మడి జిల్లా క్యాడర్ భద్రాచలం వెళ్లి గెలిపించుకుందాం. 50 ఏళ్లు మోసపోయాం, మళ్ళీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారు కానీ.. తాత్కాలికంగా మోసపోయాం. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

# హైదరాబాద్ వేదికగా అతివల అందాల పోటీలు

- నేడు గచ్చీబౌలి స్టేడియంలో ప్రారంభం
- తెలంగాణ సంస్కృతీ,సంప్రదాయాలకు పెద్దపీట
- ఆకట్టుకోనున్న కళారూపాల ప్రదర్శనలు
- రామాచారి బృందంతో అందెశ్రీ తెలంగాణ గీతాలాపన
- ఇప్పటికే నగరానికి చేరుకున్నసుందరీమణులు
- మిస్‌వరల్డ్-2024 క్రిస్టినాకు ఘనంగా స్వాగతం



హైదరాబాద్,మే9: మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. శనివారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా పోటీలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన అందాల భామలు నగరానికి చేరుకున్నారు. 'మిస్ వరల్డ్-2024' విజేతగా నిలిచిన చెక్ రిపబ్లిక్ సుందరి క్రిస్టినా పిస్కోవా శుక్రవారం వచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న క్రిస్టినాకు తెలంగాణ అధికారులు ఘనస్వాగతం పలికారు. కళాకారులు సంప్రదాయ రీతిలో ఆమెను స్వాగతించారు. శనివారం కన్నుల పండువగా మిస్ వరల్డ్ 2025 ప్రారంభ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా మిస్ వరల్డ్ ఈవెంట్ లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సంస్కృతి, సౌందర్యం రెండింటి మేళవింపుగా నిర్వహించనున్న మిస్ వరల్డ్ -2025 ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. తెలంగాణాకు చెందిన వివిధ రకాల జానపద, గిరిజన, శాస్త్రీయ కళలు, హైదరాబాది దక్కని కళారూపాలను ఈ ఉత్సవాలలో సమ్మిళితం చేసి ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ ఖ్యాతిని, సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.ప్రపంచ దేశాల నుంచి హైదరాబాద్ నగరానికి విచ్చేసే సుందరీమణుల ఆహ్వానం కోసం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఈనెల 3వ తారీఖు నుంచి 9వ తారీఖు వరకు కూచిపూడి, భరతనాట్యం, పేరిణి, కథక్, డప్పులు, బాజాభజంత్రీలు, మంగళ వాయిద్యాల తో కూడిన బృందాలతో స్వాగతం పలికేలా ఏర్పాటు- చేయడం జరిగింది. 24 గంటల పాటు అందుబాటు-లో ఉండి ఈ కళాకారులు ఎయిర్‌పోర్టులో ప్రపంచ సుందరి పోటీలకు విచ్చేస్తున్న సుందరీమణులకు స్వాగతం పలకడం జరిగింది. వారందరూ తెలంగాణ నేల మీద, హైదరాబాదులో కాలిడగానే కుంకుమ తిలకం దిద్ది, హారతులతో వారికి స్వాగతం పలకడం జరిగింది. నేడు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ప్రపంచ సుందరి ప్రారంభోత్సవ వేడుకలలో తెలంగాణ సంస్కృతి, కళలు ఆకట్టుకునేలా రూపొందించడం జరిగింది. వాటిలో మొదట తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపనతో ప్రారంభం అవుతాయి. కవి డాక్టర్ అందెశ్రీ రచించిన ఈ గీతానికి, ఆస్కార్ పురస్కార గ్రహీత ఎం.ఎం.కీరవాణి గారు సంగీతాన్ని సమకూర్చగా, ఈ పాటని ఈ ప్రపంచ సుందరి వేడుకలలో ప్రముఖ గాయకుడు, శిక్షకుడు కొమాండూరి రామాచారి శిష్య బృందం 50 మంది బృంద గీతంగా ఆలపిస్తారు. ఆ తర్వాత కాకతీయుల కాలం నుండి తెలంగాణ శాస్త్రీయ నృత్య రీతిగా ఖ్యాతి గడించిన పేరిణి నాట్య ప్రదర్శన అత్యంత వైభవంగా జరగనుంది. 250 మంది మహిళా కళాకారిణులు పేరిణి లాస్య సంప్రదాయాన్ని అనుసరించి ఈ నృత్యాన్ని ప్రదర్శించబోతున్నారు. దీనికి శ్రీ పేరిణి సందీప్ నృత్య దర్శకత్వం వహించగా, ప్రముఖ సంగీత నిపుణుడు ఫణి నారాయణ గారు స్వరాలు సమకూర్చడం జరిగింది. దాదాపు పది నిమిషాల పాటు- జరిగే ఈ పేరిణి నాట్యం లో సౌందర్యం, సంస్కృతి, స్త్రీల సాధికారత అంశాలు ప్రధానంగా ఉదహరించడం జరిగింది. దాంతోపాటు- కళాకారులు అందరూ కలిసి నక్షత్రం ఆకారం లో, సీతాకోకచిలుక ఆకారాన్ని, అలాగే మిస్ వరల్డ్ లోగో ఆకృతిని కూడా తమ విన్యాసాల లో భాగంగా ప్రదర్శిస్తారు. ఆ తర్వాత ప్రపంచ దేశాల నుంచి విచ్చేసిన సుందరీమణుల పరిచయ కార్యక్రమానికి ప్రారంభ సూచికగా, ఖండాల వారీగా తెలంగాణ జానపద, గిరిజన కళారూపాల ప్రదర్శనలతో ప్రారంభమవుతాయి. వాటిలో భద్రాచలం గోదావరి పరివాహక ప్రాంతానికి పట్టు-గొమ్మగా నిలిచిన కొమ్ము కోయ కళాకారులు శ్రీ రామకృష్ణ బృందం ప్రదర్శన ఉంటు-ంది. ఆ తర్వాత ఆదిలాబాద్ ప్రాంతం నుంచి గోండు జాతి ప్రజల విశిష్ట కళారూపం గుస్సాడీ కళా ప్రదర్శన శ్రీ కత్లే శ్రీధర్ బృందంతో మరొక ఖండానికి సంబంధించిన సుందరీమణులు వేదిక కి పరిచయం అవుతారు. అలాగే తెలంగాణ జానపద సంప్రదాయానికి నిలువెత్తు నిర్వచనంగా నిలిచే డప్పులు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ అందే భాస్కర్ బృందంతో, తెలంగాణ గిరిజన వైభవానికి ప్రతీకగా నిలిచే బంజారా మహిళల విన్యాసాలు శ్రీమతి స్వప్న బృందంతో ప్రదర్శనకి వస్తాయి. ఆ తర్వాత తెలంగాణ గ్రామీణ పల్లె జీవన ప్రతీకగా నిలిచిన ఒగ్గుడోలు కళా విన్యాసాలు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ చౌదరపల్లి రవి కుమార్ బృందంచే ప్రదర్శితమవుతోంది. ఈ కళారూపాలు అన్నింటి మేళవింపుగా ముగింపు ఉంటుంది. ఇలా సౌందర్యం, సంస్కృతి రెండు కలగలిసిన వేడుకగా ఈ ప్రారంభోత్సవ సంబరాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించింది.

# బార్డర్ లో ఏడుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టిన బిఎస్ఎఫ్

జమ్మూ,మే9: జమ్మూ కాశ్మీర్‌లోని సాంబా జిల్లాలో ఏడుగురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. శుక్రవారం తెల్లవారుజామున సాంబా జిల్లాలోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి భారీగా ఉగ్రవాదుల చొరబాటు ప్రయత్నాన్ని సరిహద్దు భద్రతా దళం భగ్నం చేసింది. జైష్-ఎ-మొహమ్మద్‌తో సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్న ఏడుగురు ఉగ్రవాదులను హతమార్చినట్లు అధికారులు వెల్లడించారు. నిన్న రాత్రి 11 గంటల ప్రాంతంలో సాంబా సరిహద్దు సమీపంలో నిఘా గ్రిడ్ ద్వారా అనుమానాస్పద కదలికను బిఎస్ఎఫ్ దళాలు గుర్తించి.. చొరబడేందుకు ప్రయత్నించిన ఉగ్రవాదులను అంతమొం దించాయి.

## మానవత్వానికి మారు పేరు గురిజాల గ్రామం.....

**ఊరంతా కలిసి పేషెంట్ కు 1 లక్ష 11 వేల 755 రూపాయల సహాయం అందచేత...**



**నర్సంపేట, మే 09, ( న్యూస్ 9 )**నర్సంపేట డివిజన్ లోని గురిజాల గ్రామంలో ఒక కుటుంబం ఆపదలో ఉన్నది అని తెలిస్తే మేమున్నాము అంటూ ముందుకు వచ్చే ఏకైక గ్రామం గురజాల గ్రామం అని చెప్పవచ్చు. వివరాలలోకి వెళితే..... హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో ప్రాణాపాయ స్థితిలో అపస్మారక స్థితిలో కొట్టు మిట్టాడుతున్న నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన అవివాహితుడు చిన్నపెల్లి అజయ్ (23)కి మెరుగైన వైద్య చికిత్స కోసం గురిజాల గ్రామానికి చెందిన ఆర్టీసీ ఉద్యోగి గొలనకొండ వేణు 138 మందిని నుండి వాట్సప్ గ్రూప్ ల ద్వారా విరాళాలు సేకరించి 1 లక్ష 11 వేల 755 రూపాయలను వీరబోయిన కృష్ణ, ఆముదాల సతీష్, ఎండీ. అక్బర్, బత్తిని ప్రశాంత్ తదితరులతో కలిసి నగదు మొత్తాన్ని అందజేశారు. నర్సంపేట డివిజన్ లోనే మానవత్వానికి మారుపేరుగా గురజాల గ్రామం నిలిచిందని పలువురు అభినందనలు తెలిపారు.

## పార్టీలో చురుకుగా పని చేసే శ్రీనివాస్ గుండెపోటుతో హఠాత్ మరణం చెందడం చాలా బాధాకరం...

**సోషల్ మీడియా కోఆర్డినేటర్ కట్ట శ్రీనివాస్ మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు గారు... కట్ట శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే నాగరాజు**





**వరంగల్ జిల్లా...** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం పరిధిలోని వడ్లకొండ గ్రామానికి చెందిన పర్వతగిరి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కట్ట శ్రీనివాస్ గారు నేడు ఉదయం గుండెపోటుతో హఠాత్ మరణం చెందగా వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ప్రభుత్వం తరఫున కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు...ఎమ్మెల్యే గారి వెంట ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ గ్రామస్తుల తో పాటు పాల్గొన్నారు....

## దామరచర్ల మండల కేంద్రంలో వరుస దొంగతనాలతో దొంగలు హల్ చల్......

**- మండల కేంద్రంలో ప్రధమ శ్రేణి పరిశ్రమలు ఉండడం చేత వలస కూలీల తాకిడి ఎక్కువగా ఉంది... దొంగలు ఎవరో, వలస కూలీలు ఎవరో తెలియక స్థానిక ప్రజలు అయోమయం...- అవసరమైతే మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ నిర్మించి దొంగతనాలను అదుపులో ఉంచాలని స్థానికుల నుండి విజ్ఞప్తి...**

**దామరచర్ల 09,మే :**నల్గొండ జిల్లా దామచర్ల మండల కేంద్రంలో దొంగలు వరుస దొంగతనాలతో స్థానిక ప్రజలను అదలిస్తేస్తున్నారు. వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలు పోలీస్ సిబ్బందికి సవాళ్లు విసురుతున్నారు.ఇటీవల ఎస్బిఐ ఎటిఎంను కొల్లగొట్టి సుమారుగా 30 లక్షల రూపాయలతో పరార్ కావడం జరిగింది.అలాగే జాతీయ రహదారిపై కనకదుర్గమ్మ గుడికి ఎదురుగా దుకాణంలో వరుసగా రెండుసార్లు చోరీకి గురి కావడంతో పాటుగా లారీలలో వాహనాల్లోని డిజిల్,పలు ద్విచక్ర వాహనాలు సైతం చోరీకి కావడం మరో విశేషంగా చెప్పవచ్చు.గతంలో కూడా ఇతర విజయశ్రీ జ్యువెలరీలో గురువారం రాత్రి చోరీ జరిగింది. గుర్తుతెలియని దుండగులు షట్టర్ ధ్వసం చేసి సుమారు 30 తులాల బంగారు నగలు




ఎత్తుకెల్లి నట్లు వాడపల్లి పిఎస్ లో ఫిర్యాదు చేసిన షాప్ యజమాని కాలే బ్రహ్మయ్య.సంఘటన స్థలానికి చేరుకొన్న రూరల్ సి ఐ పి ఎన్ డి ప్రసాద్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు.నల్లగొండ నుంచి క్లూస్ టీం రప్పించి ఆదారాలు సేకరిస్తున్నారు.సి సి పుటేజీ దొరకుండా హార్డ్ డిస్క్ ఎత్తుకెళ్లిన దొంగలు. చేయితిరిగిన పాత నేరస్తుల పనిగా ప్రాథమిక అంచనాకొచ్చిన పోలీసులు.పక్క షాపు లో సిసి పుటేజీ పరిశీలిస్తున్నారు. దామరచర్ల లోని అద్దంకి %-% నార్కట్పల్లి ప్రధాన రహదారి ఉన్న బంగారం షాపులోనే దొంగతనం జరగటంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొద్దిరోజుల క్రితం ఇదే రహదారి పక్కనున్న ఏటీఎం ను దొంగలు కొల్లగొట్టిన విషయం గమనార్హం.

# సత్సంకల్పాలకు శ్రీకారం..!

**● విష్ణు సహస్రనామ పారాయణ మండలి అధ్యక్షులు టి. స్వరాజ్ బాబు ● షాద్ నగర్ కోట మైసమ్మ దేవాలయంలో 41 రోజుల విష్ణు సహస్రనామ పారాయణం ● రైతు కాలనీ కోట మైసమ్మ దేవాలయంలో మండలి సభ్యులకు ఘన సన్మానం ● అన్న వితరణ కార్యక్రమాన్ని చేపట్టిన జర్నలిస్టు కెపి ● ఇండియా - పాకిస్తాన్ యుద్ధం నేపథ్యంలో ప్రత్యేక పూజలు**

**● ఉగ్రవాదుల చేతిలో హతమైన ప్రజలకు, జవానులకు మౌనం పాటించి నివాళి**











**అశ్వారావుపేట:**మనం చేపట్టే ఎలాంటి కార్యకలాపాలకైనా ఆలోచనలే ఆధారం అని అవి మంచివైతే సత్సంకల్పాలకు శ్రీకారం చుడతాయనీ, చెడువైతే దుర్మార్గాలను ప్రేరేపిస్తాయనీఅందుకే నిత్యం భవనావస్మరణతో జీవితాన్ని ప్రశాంతమయం చేసుకోవాలని షాద్ నగర్ విష్ణు సహస్రనామ పారాయణ మండలి అధ్యక్షులు టి స్వరాజ్ బాబు, కార్యదర్శి నక్కల నరసింహులు అన్నారు. విష్ణు సహస్రనామ పారాయణ మండలి ఆధ్వర్యంలో గత 41 రోజులుగా పట్టణంలోని రైతు కాలనీలో గల కోట మైసమ్మ దేవాలయంలో రైతు కాలనీ సంక్షేమ సంఘం, కోట మైసమ్మ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా 41 రోజులపాటు మండలం పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం కోట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. మండలి అధ్యక్షులు టి స్వరాజ్ బాబు, కార్యదర్శి నక్కల నరసింహులు సభ్యులను కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ జర్నలిస్ట్, రైతు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండి ఖాజాపాషా (కేపీ) అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పారాయణ మండలి అధ్యక్షులు టి స్వరాజ్ బాబు మాట్లాడుతూ..ధర్మం, మోక్షం, మరియు కామ అనేవి హిందూ తత్వశాస్త్రంలో నాలుగు ముఖ్యమైన లక్ష్యాలను సూచిస్తాయనీ ధర్మం అంటే నీతి, నైతికత మరియు బాధ్యతను కలిగి ఉండటం, కామ అనేది కోరికలు మరియు ఆనందం, మోక్షం అనేది జనన మరణ చక్రం నుండి విముక్తి అని హితబోధ చేశారు. మానవుడు వీటిని జయించినప్పుడే జన్మ సార్ధకత చెందుతుందని అన్నారు. స్థానికంగా విష్ణు సహస్రనామ పారాయణ మండలి ఏర్పాటు చేసి దాదాపు 2050 మంది సభ్యులతో అనేక దేవాలయాలలో ప్రజల అభీష్టం మేరకు సహస్ర పారాయణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు వారు వివరించారు. దీని ద్వారా ఎంతోమందికి ఆధ్యాత్మిక సామాజిక సేవలు అలవాడేల కార్యక్రమాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. అన్నదానాలు, సామాజిక స్పృహతో కుట్టుమిషన్ల పంపిణీ తైతల కార్యక్రమాలను ఇప్పటివరకు చేపట్టినట్టు వారు వివరించారు. విష్ణు సహస్ర పారాయణం భగవద్గీత పారాయణం లక్ష్మీ అష్టోత్తరం హనుమాన్ చాలీసా మండలం రోజులలో పూర్తిచేసి భక్తులలో ప్రజలలో ఆధ్యాత్మిక చింతన పెరిగేలా కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందని టి స్వరాజ్ బాబు పేర్కొన్నారు. 41 రోజులపాటు ఎంతో సహకారం అందించిన రైతు కాలనీ సంక్షేమ సంఘం కోట మైసమ్మ సేవా సమితి సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రైతు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు కెపి మాట్లాడుతూ.. భగవద్గీత పారాయణం, విష్ణు సహస్ర నామ పారాయణం లాంటి కార్యక్రమాలు ఈ దేవాలయంలో చేపట్టి స్థానికులను ఆధ్యాత్మికం వైపు నడిపిన మండలి సభ్యులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎంత చక్కని అవకాశం ఇదని దీనివల్ల సమాజంలో లోక కళ్యాణం జరుగుతుందని అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఈ సందర్భంగా కాలనీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మండల సభ్యులను అందరిని శాలువాలతో సన్మానించారు. అంతకుముందు పారాయణం అనంతరం అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమాన్ని చేపట్టారు. భజన ఆటపాటల ద్వారా భక్తులు అలరించారు. 41 రోజులపాటు విష్ణు సహస్రనామం పారాయణ సందర్భంగా ప్రసాదాన్ని అందించిన స్థానికులు మధుసూదన్ రెడ్డి దంపతులు దంపతులకు పరాయణ మండలి అదేవిధంగా స్థానిక కమిటీ సభ్యులు సన్మానం చేశారు.

**పేద మహిళలకు కుట్టు మిషన్ అందజేత** ఆర్టీసీ కాలనీకి చెందిన పేద మహిళ సుధకు మాజీ కౌన్సిలర్ మురళీమోహన్ అప్పి చేతుల మీదుగా ఉచితంగా కుట్టు మిషన్ ను అందజేశారు. విష్ణు సహస్ర పారాయణ చివరి రోజు ఏర్పాటుచేసిన కార్యక్రమం సందర్భంగా నిరుపేద మహిళ అయిన సుధకు మురళీమోహన్ అప్పి చేతులమీదుగా ఉచితంగా కుట్టు మిషన్ అందజేశారు. ఈ సందర్భంగా మురళీమోహన్ అప్పికి పలువురు అభినందించారు.

**ఇండియా గెలుపు కోసం పూజలు** భారత్ పాకిస్తాన్ మధ్య యుద్ధం వాతావరణం నెలకొని భీకర పోరాటం జరుగుతున్న నేపథ్యంలో ఇండియా ఘన విజయం సాధించి ఉగ్రవాద దేశాన్ని మట్టు పెట్టాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కార్యక్రమాల అనంతరం ఆలయంలో టెర్రరిస్టుల చేతిలో హతమైన పౌరులు జవానుల ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఇండియాకు విజయం సిద్ధించాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతుకల్లు సంక్షేమ సంఘం అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ కేపి, సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ బుచ్చిబాబు, కమిటీ సభ్యులు మల్లేష్ గౌడ్, విజయ రాములు గౌడ్, మారుతి, స్వాతి శివ, సంపత్, అదేవిధంగా మండలి సభ్యులు శివ నాగయ్య విజయరత్నం మాణిక్యం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# మురళి నాయక్ త్యాగం చరిత్రలో నిలిచిపోతుంది

**● లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ నాయక్ ● షాద్ నగర్ లో మురళి నాయక్ ఆత్మశాంతికి క్యాండిల్ ర్యాలీ ● మురళి నాయక్ అమర్ రహే అంటూ గిరిజన నాయకుల శ్రద్ధాంజలి**






**రంగారెడ్డి :** పాకిస్తాన్‌తో పోరాటంలో జవాన్ మురళి నాయక్ మృతి పట్ల లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవ రాంబల్ నాయక్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గిరిజన నాయకులు పలువురు క్యాండిల్ ర్యాలీ ఏర్పాటు చేశారు. మురళి నాయక్ అమర్ రహే అంటూ పెద్ద ఎత్తున నినదించారు. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన మురళి నాయక్ కుటుంబానికి కోట్లాదిమంది భారతీయులు అండగా నిలుస్తారని అన్నారు. ఈ సందర్భంగా మురళి నాయక్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి రాంబాల్ నాయక్ మాట్లాడుతూ.. మురళి నాయక్ వీరమరణాన్ని యావత్ భారతదేశం గుర్తుంచుకుంటుందని తెలిపారు. దేశం కోసం మురళీనాయక్ చేసిన త్యాగం వెలకట్టలేనిదని అన్నారు. మురళి నాయక్ త్యాగం చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు. వారి కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాలుగా అండగా ఉంటాయని భరోసా కల్పించారు. కాగా.. భారతదేశం పాకిస్తాన్ దేశాల మధ్య జరుగుతున్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తెలుగు గిరిజన బిడ్డ జవన్ మురళి నాయక్ అమరడు కావడం పట్ల అతని త్యాగాలను ఈ దేశంలోని గిరిజన జాతి ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన మురళి నాయక్ గత కొన్నేళ్లుగా భారత సైన్యంలో విధులు నిర్వర్తిస్తున్నారనీ (గురువారం) రాత్రి యుద్ధభూమిలో జవాన్ మురళి నాయక్ వీరమరణం పొందారన్నారు. ఈ విషయం తెలుసుకున్న జవన్ కుటుంబ సభ్యులు తీవ్ర శోక సంద్రంలో మునిగిపోయారనీ అయితే రేపు (శనివారం) జవన్ మురళి నాయక్ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు ఆర్మీ అధికారులు ఏర్పాట్లు చేశారన్నారు. ఇప్పటికే మురళి నాయక్ మృతిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులు బండి సంజయ్ కిషన్ రెడ్డి ఇంకా పలువురు నేతలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారన్నారు. మురళి నాయక్ కుటుంబానికి గిరిజన జాతి మొత్తం అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబల్ నాయక్, రమావత్ రాజు నాయక్, లక్ష్మణ్ నాయక్, వర్త్య చందు నాయక్, బద్రి నాయక్ మోహన్ నాయక్, అయోధ్య శ్రీనివాస్ నాయక్, చందర్ నాయక్, పరశురాం నాయక్, అంబా దాస్ నాయక్, రవి నాయక్,, బిక్ నాథ్ నాయ క్, రాజేష్ నాయక్ పాండు నాయక్ వినోద్ నాయక్ రమేశ్ నాయక్ వెంకట్ నాయక్ లక్ష్మణ్ నాయక్ జగన్ నాయక్ రాజేందర్ నాయక్ రవీందర్ నాయక్ పవన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## పెళ్లి రోజున సేవా కార్యక్రమాల్లో "వంగూరి" దంపతులు

**షాద్ నగర్** సామాజికవేత్త , కవి ,రచయిత వంగూరి గంగిరెడ్డి 41 వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సతీమణి పద్మజ తో కలిసి 10 రూపాయలకే భోజనం అందించే సేవా కార్యక్రమం ప్రారంభించారు. షాద్ నగర్ లోని విజయనగర్ కాలనీ అన్నపూర్ణాలయంలో శ్రీ రామలింగేశ్వర సేవా సమితి సహకారంతో ఉపాధ్యాయ సేవా వారధి కల్పవృక్షం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు 10 రూపాయలకే భోజనం కార్యక్రమం దాతల సహకారంతో నిర్వహించబడుతున్నది. ఈరోజు వంద మంది పేదలకు భోజన పంపిణీ కార్యక్రమాన్ని వంగూరి గంగిరెడ్డి గారి ఆర్థిక సహకారంతో నిర్వహించారు. సేవా కార్యక్రమానికి సహకరించిన వంగూరి గంగిరెడ్డి దంపతులను నిర్వాహకులు అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో బద్యా, బుచ్చయ్య,వెంకటయ్య,పాతూరి బ్రహ్మయ్య, నందిగామ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చౌడమ్మ గుట్టలో చౌడమ్మ యాడి అమ్మవారికి పూజలు

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి





**షాద్ నగర్** పట్టణంలోని చౌడమ్మ గుట్టలో చౌడమ్మ అమ్మవారికి చౌడమ్మ గుట్ట తాండా వాసులు కిషన్ నాయక్ లింగం నాయక్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో పూజలు మరియు ఆలయ పుర నిర్మాణం ప్రారంభించడం జరిగింది. ఈయొక్క పూజ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. బిజెపి నాయకులు మోహన్ సింగ్, ఇస్నాతి శ్రీనివాస్, చేగు సుధాకర్ అప్ప, శ్రీను నాయక్, రాజ్ కుమార్ నాయక్, రవి, లచ్చిరాం, రాజు నాయక్, శ్రీరామ్ రెడ్డి, పాల్గొన్నారు..

## శ్రీ నాగలింగేశ్వర స్వామిని దర్శించుకున్న నాయకులు జిల్లా గణేష్ నేత...

**కూకట్పల్లి:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గల దత్తాత్రేయ కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వాన మేరకు స్వామివారిని దర్శించుకొని తదనంతరం అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత తదితరులు పాల్గొన్నారు.ఏడవ వార్షికోత్సవ సందర్భంగా గణపతి హోమం నవగ్రహాల పూజ ధ్వజస్తంభ పూజ నాగలింగేశ్వర స్వామి 54 కలశపూజలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నేను హాజరై స్వామివారి దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించడంతో పాటు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉంద నీ జిల్లా గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ దేవి భూదేవి సమేత అనంత పద్మనాభ స్వామి బ్రహ్మోత్సవాలకి ముస్తాబైన ఆలయం

- సోమవారం నాడు స్వామివారి కళ్యాణం
- భక్తులు స్వామివారి కళ్యాణంలో అధిక సంఖ్యలో పాల్గొనాలి: ఆలయ చైర్మన్ అనిత రెడ్డి
- భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బ్రహ్మశ్రీ డాక్టర్ ఎల్వి గంగాధర్ శాస్త్రి గారిచే గీత గాన ప్రవచనం






**కొత్తూరు:** శ్రీదేవి భూదేవి సమేత శ్రీ అనంతపద్మనాభ స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరపడానికి ఆలయ చైర్మన్ అనిత రెడ్డి ఆధ్వర్యంలో భారీగా ముస్తాబు చేయడం జరుగుతుంది. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో వెలిసిన శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు శనివారం మొదలుకొని సోమవారం వరకు బ్రహ్మోత్సవాలు జరపడానికి ఆలయ చైర్మన్ అనిత రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లను చేయడం జరుగుతుంది. అలాగే తేదీ 11/05/2025 రోజు ఉదయం 10 గంటలకు భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బ్రహ్మశ్రీ డాక్టర్ ఎల్వి గంగాధర్ శాస్త్రి గారిచే గీత గాన ప్రవచనం ఉంటుంది. ఈ సందర్భంగా చైర్మన్ అనిత రెడ్డి మాట్లాడుతూ..స్వామివారికి భక్తులు కోరికలు కోరుకుంటే వారి కోరికలు తీరుస్తారన్నారు. అదేవిధంగా స్వామివారికి దర్శించుకుంటే పుణ్యఫలం దక్కుతుందన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవం కార్యక్రమాల్లో పాల్గొనడానికి భక్తులు రాష్ట్రం నలుమూలల నుండి అదేవిధంగా షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. **బ్రహ్మోత్సవ కార్యక్రమం వివరాలు..!** సోమవారం రోజు స్వామివారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుపబడుతుందిశనివారం 10-05-2024 నుండి మొదలుకొని 12-05-2024 సోమవారం వరకి ఆలయంలో బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా సోమవారం ఉదయం 10:00 గంటలకు స్వామి వారి కళ్యాణం జరుగును. ఇందులో భాగంగా స్వామివారి కళ్యాణం జరపడానికి ఆలయం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామివారి కృపకి కాగలరని తెలపడం జరిగింది.

## ప్రపంచ పటంలో పాకిస్తాన్ కనిపించకుండా ఉండాలని పూజలు చేసిన బిజెపి శ్రేణులు...



**కూకట్పల్లి:** కాశ్మీర్లోని పహాల్గం లో యాత్రికులపై దాడి చేసి 26 మంది భారతీయులను అన్యాయంగా చంపినందుకు ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్పై భారత సైనికులు జరిపిన దాడులలో పాకిస్తాన్ అతలాకుతలమై ప్రధానమంత్రి కూడా ఇంటి నుంచి పారిపోయే పరిస్థితి పాకిస్థాన్కు వచ్చింది. ఆలాంటి పాకిస్థాన్ను ఏ విధంగా కూడా ప్రపంచంలో ఆర్థికంగా ఉగ్రవాదాన్ని ప్రేరేపించకుండా ప్రపంచ పటంలో పాకిస్తాన్ ఉండకూడదని అలాంటి పరిస్థితి రావాలని బిజెపి శ్రేణులు పేర్కొన్నారు. భారత సైన్యానికి సెల్యూట్ చేస్తూ వారికి మద్దతుగాబిజెపి నాయకులు చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలోశుక్రవారం కూకట్పల్లి రామాలయం దేవస్థానంలో భారత్ సైన్యం మరింత శక్తివంతంగా పనిచేయాలని వారికి ఆరోగ్యంతో ఆ భగవంతుడు మంచి శక్తి నివ్వాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కట్టా శంకర్ రెడ్డి, సంతోష్ గుప్తా, దానబోయిన నర్సింగ్ రావు, మంజునాథ, రమణారెడ్డి, హరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్, విజయవంతం కావాలని పూజలు చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు...



**కూకట్పల్లి:** ఉగ్రవాదంపై భారత్ జరుపుతున్న ధర్మ యుద్ధంలో ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా పూర్తి అవ్వాలని భారతదేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్పల్లిలోని రామాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరం ఇప్పుడు ఒక సైనికుల్లా పని చేయాలని ఏకతాటిపై నిలుచుని దేశానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగారావు, తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబురావు, ఆలయ చైర్మన్ తులసీరావు తదితరులు పాల్గొన్నారు. **కెపిహెచ్బి కాలనీలో...** కెపిహెచ్బి కాలనీలోని ఆరో పేస్ లోని శివాలయంలో మూడో వార్షికోత్సవం సందర్భంగా పాకిస్తాన్పై భారత్ విజయం సాధించాలని కోరుతూ ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## జోనల్ కమిషనర్‌ను కలిసిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగారం సంగారెడ్డి



**శేరిలింగంపల్లి:** శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన హేమంత్ బొర?డెనుక్ శుక్రవారం జోనల్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శేర్లింగంపల్లి ప్రధాన కార్యదర్శి గంగారం సంగారెడ్డిమర్యాదపూర్వకంగా కలిసిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆయనకు శాలువాతో సత్కరించారు. శేర్లింగంపల్లి నియోజకవర్గంలో అభివృద్ధికి బాటలు వేసే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ మాట్లాడుతూ కాలనీలలో బస్తీలలో నెలకొన్న సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు ఈ సందర్భంగా సంగారెడ్డి కాలనీలలో ప్రధాన సమస్యలు ఉన్నాయని రోడ్లు అధ్వానంగా నెలకొన్నాయని ఆయన దృష్టికి తీసుకువచ్చారు ప్రధానంగా కాలనీలలో రోడ్లపైనే మురుగు నీరు ప్రవహిస్తుందని చెత్తాచెదారాలు రోడ్లపైనే ఉంటుందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కమిషనర్ ను కలిసిన వారిలో శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, రవీందర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ నేతను పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి డివిజన్ సీనియర్ బిజెపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి ఇటీవల అనారోగ్య సమస్యలతో బాధపడు చికిత్స నిమిత్తం గౌతమ్ న్యూరో హాస్పిటల్లో చేరారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కెపిహెచ్బి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డితో కలిసి గౌతమ్ న్యూరో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న శ్రీనివాస్ రెడ్డిని ఆ రోజు పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. నిత్యం చురుగ్గ పలు కార్యక్రమలలో పాల్గొంటూ చలాకీగా ఉండే శ్రీనివాస్ రెడ్డినీ రాజేశ్వరరావు చలించి పోయారు. ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేక పోవడంవలన ఇబ్బందికరమైన పరిస్థితులలో సరైన చికిత్సను చేయించలేకపోతున్నామని శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుకి తెలియజేయగా, శ్రీనివాస్ రెడ్డికి మెరువైన వైద్యం అందించి త్వరగా కోలుకునే విధంగా చూడాలని ఆసుపత్రిలోని డాక్టర్లకు రాజేశ్వరరావు సూచించి ఆర్థిక సహాయం అందించారు.

## రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం విక్రయించేందుకు మొగ్గు : ఎస్ చిన్న రాముడు


- రూ.550 కోట్ల 26 లక్షలు రైతుల బ్యాంకు ఖాతాలో జమ



**(అనపర్తి, రాజమహేంద్రవరం):** తూర్పు గోదావరి జిల్లాలో రబీ 2024 -2025 సీజన్ లో ధాన్యం సేకరణ 3.30 లక్షల మెట్రిక్ టన్నులను లక్ష్యంగా అంచనా వేయడం జరిగిందని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్. చిన్న రాముడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం(9 వ తేదీ)నాటికి ధాన్యం సేకరణకు సంబంధించి 39,856 (ఎఫ్ టీ వో) కూపన్ లను జనరేట్ చేయుట జరిగిందన్నారు. ఇప్పటి వరకు 24,798 మంది రైతుల నుండి 2,86,684,840 మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. 31,582 ఎఫ్ టి ఓ లకు సంబంధించి రూ. 550 కోట్ల 26 లక్షలు రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేసినట్టు తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు నిమిత్తమై ఇప్పటివరకు 62 లక్షల గోనెసంచులు రైతులు వినియోగించుకున్నారని, ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర కామన్ వెరైటీ క్వింటాల్ రూ. 2300, "గ్రేడ్ ఏ" క్వింటాల్ కు రూ. 2320 చెల్లించడం జరుగుతుందని చెప్పారు. రబీ 2024-25 సీజన్లో ఎండలతో రైతులు ఇబ్బంది పడకుండా ఇంటి వద్ద నుండే వాట్స్ యాప్ నంబరు 7337359375 ద్వారా షెడ్యూల్ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు ప్రకటించారు. ఈ రబీ సీజన్ లో 2833 వాహనాలకు జిపిఎస్ పరికరాలు అమర్చి ధాన్యం రవాణాకు ఉపయోగించడంజరిగిందని వివరించారు. రైతులకు తాము అమ్మిన ధాన్యం సొమ్ము 24 నుండి 48 గంటల్లో రైతుల ఖాతాలలో జమ చేయడం వలన రైతు సేవా కేంద్రాలలో మాత్రమే ధాన్యం విక్రయించడానికి మొగ్గు చూపుచున్నారని ప్రకటనలో తెలిపారు.

# యుద్ధానికి కాలుదువ్విన పాక్..

# పీచమణచాల్సిందే!




పాకిస్తాన్ ఉగ్రవాదానికే జై కొట్టింది. పహల్గామ్ దాడికి ప్రతిగా భారత్ కేవలం ఉగ్రస్థావరాలపైనే దాడికి దిగింది. వందమంది ఉగ్రవాదులను హతమార్చింది. కానీ దీనిని తట్టుకోలేకపోయిన పాక్...భారత్‌పై డ్రోన్ దాడులతో యుద్ధానికి కాలుదువ్వింది.మొత్తంగా ఇప్పుడు భారత్, పాక్‌ల మధ్య యుద్ధం అనివార్యం అయ్యింది. ఉగ్రవాదులను అంతమొందిస్తామని, వారికి అండగా ఉండబోమని ప్రపంచానికి చెప్పాల్సిన పాకిస్థాన్ భారత్‌తో యుద్ధానికి సిద్ధమయ్యింది. ఈయుద్ధం ఇక ఇదే చివరిది కావాలి. పాక్ ప్రపంచపటంలో ఉంటుందా లేదా తేల్చాలి. గతానుభవాల దృష్ట్యా భారత్ గట్టి గుణపాఠం చెప్పాలి. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేస్తే తట్టుకోలేక పోయిన పాక్ భారత పౌరులు లక్ష్యంగా దాడులకు దిగింది. మన రక్షణ దళాలు అత్యంత సమర్థంగా వాటిని తిప్పికొట్టడమే గాకుండా కరాచీకి చెందిన నావల్ బేస్‌పై దాడులు చేసింది. అలాగే లాహోర్ ఎయిర్ బేస్‌ను ధ్వంసం చేసింది. మొత్తంగా ఇది పరిమిత యుద్ధంగా గాకుండా పూర్తిస్థాయి యుద్ధంగా మార్చేలా పాక్ తనకుతాను రంగంలోకి దిగింది. ఓ రకగా భారత్ ఈ అవకాశాన్ని వినియోగించు కుని పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవాలి. పాక్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను పూర్తిగా మట్టుబెట్టాలి. అప్పుడే దానికి బుద్ధి వస్తుంది. ఉగ్రవాద చర్యలకు భవిష్యత్‌లో పాక్ అండగా నివకుండా ప్రపంచం ముందు దోషిగా నిలబెట్టాలి. ఎంత వారించినా.. వద్దన్నా.. కయ్యానికి కాలు దువ్వినటువంటి పాకిస్తాన్ కు ఇప్పుడు చుక్కలు కనబడుతున్నాయి. యుద్ధమంటే ఆషామాషీ కాదని గతంలో అనుభవాలు ఉన్నా...మళ్లీ కాలు దువ్వింది. దీంతో భారత్ దాడులకు పాక్ కకావికలమవుతోంది. భారత్ ప్రతిదాడులతో పాకిస్తాన్ అల్లకల్లోలం గా మారింది. భారత్ దాడులతో పొరుగుదేశం పాకిస్తాన్ తీవ్రంగా నష్టపోయింది. ప్రధాని సహా కీలక నేతలు అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన పరిస్థితి నెలకొంది. బారత్ మెరుపుదాడులతో పాకిస్తాన్ ఆర్మీ క్యాంపుల్లో భయం నెలకొంది. అంతర్జాతీయంగా పాకిస్తాన్‌కు మద్దతు కరువైంది. వద్దని ఎంత వారించినా పాకిస్తాన్ కయ్యానికి కాలు దువ్వింది. భారత్ సైన్యం దాడులతో పాకిస్తాన్ ఖంగుతింటోంది. ఈ క్రమంలో అక్కడ ఉన్నటువంటి ప్రజలే ప్రభుత్వంపై తిరగబడే పరిస్థితి పాకిస్తాన్‌లో కనిపిస్తోంది. సరిహద్దుల వద్ద ఉల్లంఘనలకు పాల్పడుతూ గురువారం రాత్రి పాక్ జరిపిన దాడులకు భారత సైన్యం గట్టిగా బదులిచ్చింది. భారత్‌లోని 15 నగరాల్లో ఉన్న సైనిక స్థావరాలపై పాకిస్థాన్ క్షిపణులు, డ్రోన్లతో పెద్దఎత్తున దాడి చేసింది. ఆ దాడుల్ని సమర్థంగా అడ్డుకున్నామని భారత రక్షణ శాఖ ప్రకటించింది. ప్రతిగా లాహోర్ సహా పాక్ చెందిన 9 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలపై భారత్ సైన్యం భీకర దాడులు చేసింది. దాంతో మరింత రెచ్చిపోయిన పాక్ డ్రోన్లు, రాకెట్లతో సరిహద్దుల్లో దాడులకు పాల్పడింది. అయితే భారత్ సైన్యం వాటిని గాల్లోనే అడ్డుకుని ధ్వంసం చేసింది. అలాంటి అధునాతనమైన సిస్టమ్ భారత్‌కు అందుబాటులో ఉంది. కాగా పహల్గాం దుర్ఘటన అనంతరం భారత సరిహద్దులో సవాళ్లను ఎదుర్కొంటున్న పాకిస్థాన్‌కు బలోచిస్థాన్‌లో మరో ఎదురుదెబ్బ తగిలింది. బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) ఏకంగా పాక్ సైన్యంపై విరుచుకుపడింది. బీఎల్‌ఏకు చెందిన 'డెత్ స్క్వాడ్' కలత్ జిల్లాలోని మంగోచెర్ నగరాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుంది. ప్రభుత్వ కార్యాల యాలు, భవనాలను కూడా తన కంట్రోల్‌లో ఉంచుకుంది. బలోచ్ తిరుగుబాటుదార్లు ఆర్మీ క్యాంపుపై దాడి చేసి, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. పాక్ తన సైన్యాన్ని భారత్ సరిహద్దుకు తరలిస్తున్న తరుణంలో బలూచ్‌లో ఎదురుదెబ్బ తగిలింది. ఎన్నో ఏళ్లుగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ వస్తున్న పాకిస్థాన్ తమ దేశంలో టెర్రరిస్టులు లేరని ఇంతకాలంగా బుకాయిస్తోంది. ఈ నేపథ్యంలో యూకేలోని ఇండియా హైకమిషనర్ విక్రమ్ దొరైస్వామి ప్రపంచ దేశాల ముందు కీలక ఆధారాలు తీసుకొచ్చారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్‌లోని టెర్రరిస్టు క్యాంపుల మీద భారత్ జరిపిన దాడుల్లో జైషే ఉగ్రవాది అబ్దుల్ రౌఫ్ అజహర్ చనిపోయాడు. దీంతో అతడితో పాటు– ఇతర టెర్రరిస్టుల అంత్యక్రియలకు అక్కడి ఆర్మీ, సర్కారు అధికారులు హాజరై, నివాళులు అర్పిస్తున్న ఫొటోలను యూకే మీడియాకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టారు. ఇందులో టెర్రరిస్టుల శవపేటికపై పాక్ జెండాలు కప్పి ఉన్నాయి. దీని ద్వారా ఉగ్రదాదుల వెనుక ఎవరు ఉన్నారు, వాళ్లకు ఇన్నాళ్లూ అండగా ఉంటోంది ఎవరనేది ప్రపంచానికి స్పష్టం చేశారు. టెర్రరిస్టుల వెనుక పాకిస్థాన్ ఉందనే దానికి ఇంతకుమించి మరో ఆధారం మరోటి ఉండదు. దీంతో ప్రపంచం ముందు అడ్డంగా బుక్కయింది.. ఇప్పుడు పాక్ మొహం ఎక్కడ పెట్టుకుంటుందనే వ్యాఖ్యలు వినిపిస్తు న్నాయి. ఆ దేశానికి మద్దతు ఇవ్వడానికి ఎవరూ ముందుకు రారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ప్రజలను సయితం విరాళా అడుక్కునే పరిస్థితికి పాకిస్తాన్ దిగజారింది. అప్పుల కోసం అంతర్జాతీయ సంస్థలను అర్థిస్తోంది. ఇటు ప్రపంచ బ్యాంకుకు ట్యాగ్ చేయాలంటూ పాక్ పౌరులకు ప్రభుత్వం విజ్ఞప్తులు చేసే పరిస్థితి నెలకొంది. అభివృద్ధి చెందడం పక్కన పెట్టి ఉగ్రమూకలను పెంచి పోషించిన పాకిస్థాన్ ఎంతసేపు భారత్ మీద విషం చిమ్ముదామనే ప్రయత్నిస్తూ వస్తోంది. గతంలో జరిగిన అనేక యుద్ధాల్లో దెబ్బతిన్నా బుద్ధి తెచ్చుకోలేదు. ఏళ్లుగా టెర్రరిజాన్ని పెంచి పోషిస్తూ భారత్ మీదకు వదులుతోంది. అదే ఉగ్రవాదులు ఇటీవల పహల్గాంలో టూరిస్టులను బలిగొన్నారు. దీంతో సహించలేకపోయిన భారత సర్కారు.. ఉగ్రవాదులతో పాటు పాక్‌పై అప్రకటిత యుద్ధం ప్రకటించింది. టెర్రరిస్టులతో పాటు వాళ్లకు అండగా ఉన్న దాయాదిపై ప్రతీకార చర్యలు తీసుకుంటోంది. దీనిని సమర్థించాల్సిన పాక్ తన ఉగ్రవాదాన్ని బయట పెట్టుకుని యుద్ధంలోకి దిగింది. ఈ దెబ్బతో ఇక పాక్‌కు బుద్ధి రావాలి. దానిని నడుం విరిగేలా చేయాలి. మరోమారు భారత్ వైపు కన్నెత్తి చూడకుండా చేయాలి. ఈ యుద్ధంతో భారత్ ఇదే విషయం తేల్చితే మనకు భవిష్యత్‌లో మరిన్ని ఉగ్రదాడులకు జరక్కుండా చూసుకోవాలి.

# పాకిస్థాన్ స్వయంకృతాపరాధం

పాకిస్థాన్ స్వయంకృతాపరాధాలే ఈనాడు అనేక విధాలుగా వెంటాడుతున్నాయి. ఉగ్రవాదం విషసర్పాలకు నిధుల పాలు పోసి పెంచడమేకాక, తమ నీడలో ఆశ్రయం కల్పించడం ప్రపంచ వేదిక మీదనే కాదు, తమకు మద్దతు ఇచ్చే దేశాల దృష్టిలోనూ పలుచనైపోతోంది. ఆపరేషన్ సిందూర్ పేరున భారత్ పాకిస్థాన్ పరిధిలోని తొమ్మిది ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. వీటిలో పాకిస్థాన్ కోట్లీ మిలిటరీ క్యాంపస్‌కు కేవలం రెండు కిమీ దూరంలోనే మర్కాజ్ అబ్బాస్ ఉగ్రస్థావరం ఉందంటే ఏమనుకోవాలి? పాకిస్థాన్ రక్షణ మంత్రి కూడా ఉగ్రవాదులకు తమ ప్రోత్సాహం ఉండడం పొరపాటే అని ఒప్పుకున్నారు కూడా. ఆపరేషన్ సిందూర్‌లో హతమైన ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాకిస్థాన్ సైనికులు హాజరు కావడం అనేక దేశాలు తప్పు పడుతున్నాయి. ఈ వాస్తవాలన్నిటినీ విస్మరించి పాకిస్థాన్ తన సార్వభౌమత్వానికి భారత్ తీవ్ర విఘాతం కలిగించిందని ప్రచారం చేయడం విస్మయం కలిగిస్తోంది. అణ్వాయుధాలను ఇప్పుడు ప్రయోగిస్తామని బెదిరిస్తోంది.అమెరికన్ సైంటిస్టుల ఫెడరేషన్ వివరాల ప్రకారం పాకిస్థాన్ తన అణ్వాయుధాలను తన దేశంలో అనేక చోట్ల గుట్టుగా పెట్టి ఉంచింది. భారత్‌కు 180 వరకు అణ్వాయుధాలు ఉండగా, పాకిస్థాన్‌కు 170 వరకు సరిసమానంగా అణ్వాయుధాలు ఉన్నాయని ఫెడరేషన్ పరిశీలనలో తేలింది. ఇంత భారీగా అణ్వాయుధాలను ఎలా సేకరించిందో అంతుపట్టడం లేదని అమెరికా కూడా ఆందోళన వ్యక్తం చేస్తోంది. పాకిస్థాన్ దగ్గర భూ ఆధారిత వ్యూహాత్మక, యుద్ధభూమి శ్రేణి బాలిస్టిక్ క్షిపణి హెచ్‌ఎటిఎఫ్ ఉంది. ఇవి గరిష్ఠంగా వంద కిలోమీటర్ల లోపు లక్షాలను ఛేదిస్తాయి. సింధుజలాల ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్టు ఎప్పుడైతే భారత్ ప్రకటించిందో అప్పటినుంచి అణ్వాయుధాలను ప్రయోగిస్తామని పాక్ హెచ్చరించడం మొదలు పెట్టింది. సింధుజలాలు అందకుంటే తమ దేశంలో జలవిద్యుత్ ఉత్పత్తికి, ప్రజల మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పాకిస్థాన్ భయపడుతోంది. అందుకనే అణ్వాయుధాల బూచిని చూపించి భారత్‌ను భయపెడుతోంది.భద్రతా మండలి సమావేశంలో ఇరుగుపొరుగు దేశాలైన భారత్, పాకిస్థాన్ ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని, యుద్ధం వరకు పరిస్థితి తీసుకురావద్దని సూచనలు వచ్చినా పాక్ పెడచెవిని పెడుతోంది. రెండేళ్ల క్రితం సౌదీ అరేబియా పర్యటనలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్



అల్ అరేబియా వార్తా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఉభయ దేశాలకు యుద్ధం ప్రత్యామ్నాయం కాబోదని, అణుయుద్ధమే వస్తే ఎవరూ బతకరని అన్నారు. తాము అణ్వస్త్ర దేశమే అయినప్పటికీ, ఆత్మరక్షణ కోసమే తప్ప ఎవరిమీదనో ప్రయోగించడానికి కాదని కూడా ఆయన స్పష్టం చేశారు. మరి ఇప్పుడు అణ్వాయుధ ప్రయోగం గురించి ఎందుకు మళ్లీ ప్రస్తావిస్తున్నారో, ఎవరి అండచూసుకుని బెదిరిస్తున్నారో తెలియడం లేదు. అణ్వాయుధ ప్రయోగం ఆర్థికంగా ఎంతో నష్టం కలిగిస్తుంది. గత కొన్నేళ్ల నుంచి ఆర్థిక సంక్షోభంలో పాకిస్థాన్ కూరుకుపోతోంది. 2023 జూన్‌లో వరదల వల్ల పాకిస్థాన్ 30 బిలియన్ డాలర్ల వరకు నష్టపోయింది. చైనాతో సంబంధాలు పాకిస్థాన్‌ను అప్పుల ఊబిలోకి నెట్టేశాయి. చైనా పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ ఇస్లామాబాద్ శక్తికి మించిపోయింది. దీనివల్లనే పాకిస్థాన్ 64 బిలియన్ డాలర్ల వరకు చైనాకు రుణపడవలసి వచ్చింది. సౌదీ అరేబియాతో సాన్నిహిత్యం ఉన్నప్పటికీ పాక్‌కు గట్టెక్కేదారి కనిపించడం లేదు. షెహబాజ్ షరీఫ్ సోదరుడు నవాజ్ షరీఫ్ పాక్ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రధాని మోడీ రెండు దేశాల మధ్య శాంతిని నెలకొల్పడానికి గట్టిగానే ప్రయత్నించారు. అంతకు ముందు 1999 ఫిబ్రవరిలో అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పాయ్ పాకిస్థాన్‌తో మైత్రికి ఎంతో కృషి చేశారు. లాహెూర్‌కు బస్సు యాత్ర నిర్వహించారు.ఆ తర్వాతే కార్గిల్ యుద్ధం జరిగి భారత్ గెలిచింది. ఆ తర్వాత ఢిల్లీ ఖాట్మండ్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని ఉగ్రవాదులు హైజాక్ చేశారు.అప్పటి విదేశాంగ మంత్రి జస్వంత్ సింగ్ ఉగ్రవాదుల డిమాండ్‌కు తలవంచి కరడుగట్టిన ఉగ్రవాది మసూద్ అజర్‌ను విడుదల చేశారు.అప్పటి నుంచి పాకిస్థాన్ ప్రోత్సాహం వల్లనే ఉగ్రవాదుల మారణకాండ సాగుతోందనడానికి ఎన్నో సంఘటనలు ఉదాహరణగా నిలుస్తాయి. అయితే నేరుగా పాకిస్థాన్ అణ్వాయుధాలను ప్రయోగించేటంత శత్రుత్వస్థాయి ఇప్పటికింకా లేదని అణువిజ్ఞాన నిపుణులు చెబుతున్నారు. భారతదేశ కోల్డ్ స్టార్ డాక్ట్రిన్ (చల్లని ప్రారంభ సిద్ధాంతం) ప్రకారం పదాతిదళాలతో శత్రుసేనలను ఎదుర్కొంటాయి తప్ప ఎలాంటి అణ్వాయుధాలకు అవకాశం ఇవ్వరని నిపుణులు చెబుతున్నారు. అయితే మున్ముందు రెండు దేశాలు ప్రతీకారాలు పెంచుకోవడం, ఉద్రిక్తతలు కొనసాగించడం నిత్యం జరిగే పరిస్థితి కనిపిస్తోంది.రెండు వైపులా తమ లక్షాలను సాధించుకోవడానికి భౌగోళికంగా సైన్యాలు పోరాటం సాగిస్తుంటాయి. అందువల్ల అణ్వాయుధ ప్రయోగం వైపు రెండు దేశాలు మొగ్గు చూపితే ప్రపంచ దేశాలకే సమస్యగా పరిణమించవచ్చు. రెండు దేశాల వద్దనున్న చెరో 160 అణ్వాయుధాలు యుద్ధక్షేత్రంలో వినియోగించవలసి వస్తే స్వల్పశ్రేణి వ్యవస్థలు కూడా కీలకంగా మారతాయి. అంతులేని తీవ్ర పరిణామాలకు దారితీస్తాయి.




## ఎఐ లిటరసీ పెరగాలి

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ)ని పిలవడం అంటే పిశాచాన్ని పిలిచినట్టే అని ఎలాన్ మస్క్ అన్నప్పుడు, ఆయన హెచ్చరిక మన భవిష్యత్తుపై ఒక గంభీరమైన ప్రభావాన్ని చూపింది. కానీ ఈ హెచ్చరికలను లక్ష్యపెట్టకుండా ఎఐ అనే శక్తి ఇప్పటికీ మానవాళిని ఆకర్షిస్తూ ముందుకు దూసుకుపోతుంది. మన ఫోన్‌లోని వాయిస్ అసిస్టెంట్ల నుంచి, డ్రైవర్ లేకుండా నడిచే కార్ల వరకూ ఈ ఎఐ సైన్స్ ఫిక్షన్ కాదని స్పష్టమైంది. గూగుల్, ఫేస్‌బుక్ వంటి 'డేటా ఆధారిత' దిగ్గజ సంస్థలు ఈ రంగలో మరింతవేగంగా దూసుకుపోతున్నాయి. ఈ వేగవంతమైన మార్పు ను అర్థం చేసుకోవటానికి మనం కొత్త రకమైన అక్షరాస్యతను, అంటే ఎఐ లిటరసీని మన పాఠశాలల్లో, ఉన్నంత విద్యా సంస్థల్లో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఏర్పడింది.ఎఐ అంటే కేవలం యంత్రాలు పని చేయడమే కాదుబీ అవి మానవబుద్ధిని అనుకరిస్తూ, నేర్చుకుంటూ, సమస్యలను పరిష్కరిస్తూ పని చేస్తాయి. ఎలాన్ ట్యూరింగ్ నమూనాలో మానవులతో సమానంగా మాట్లాడగల చాట్‌బాట్లు, సమర్థంగా లక్ష్యాలను చేరుకునే రేషనల్ ఏజెంట్లు మొదలైనవి అన్నీ ఎఐ పరిమితులను విస్తరించాయి. కానీ ఈ శక్తి అనేక సవాళ్లను కూడా తీసుకొచ్చింది. ఓపెన్ ఎఐ ఎస్ 03, గూగుల్ జెమిని -2.5 వంటి తాజా మోడల్స్ నూతన దిశగా దూసుకు పోతున్నాయి. వెబ్‌లో తాము శోధించి, కోడ్ రాసి, గ్రాఫ్‌లు రూపొందించి, వివిధ మాధ్యమాలను కలిపి మంచి ఫలితాలను ఇస్తున్నాయి. ఈ వాస్తవంలో పైన చెప్పిన ఈ జవాబు నిజమా? అన్న సందేహం, ఈ సమాచారం ఎలా బయటకు పొక్కింది? అన్న ప్రశ్నగా మారింది.ఇలాంటి పరిస్థితుల్లో ఎఐ లిటరసీ మనకు అత్యవసరం. ఇది కేవలం టెక్నాలజీ ఉపయోగించడమే కాదు. దాని వెనుకనున్న విధానాలనుకూలంగా అర్థం చేసుకోవడం. వాటి పరిమితులను గుర్తించడం కూడా అవసరమే. కనుక ఎఐ సామాజిక ప్రభావాలను, మానవ హక్కులపై దాని ప్రభావాన్ని విశ్లేషించగలగడం కూడా ముఖ్యమే. వ్యక్తి గత డేటా భద్రత, సమాచారం వాస్తవికత, నైతికత– ఇవి అన్నీ ఈ అక్షరాస్యతలో ఇమిడి ఉన్న భాగాలే. ఇప్పుడు ప్రపంచం మొత్తం ఈ ఎఐ చుట్టూ తిరిగుతోంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని
## పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన



**ఇల్లందు, మే 09 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం చంద్రుతండా గ్రామ పంచాయతీ పరిధిలో గల చంద్రుతండా, రాజుతండా, సూర్యతండా, గోపియతండాలో పలువురి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయి. అధికారులు వచ్చి మీకు ఇల్లు వచ్చాయి నిర్మాణానికి ఏర్పాట్లు చేసుకోమని పలువురికి చెప్పారు. దీంతో రాజుతండాకు చెందిన జరుపుల రమేశ్, అలాగే చంద్రుతండా, గోపితండాకు చెందిన పలువురు ఇంటి నిర్మాణానికి ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే తీరా ఇంటి నిర్మాణానికి ఏర్పాటు చేసుకున్న తర్వాత ఇందిరమ్మ కమిటీ అధికారులు వచ్చి మీకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని, రెండో లిస్ట్‌లో ఇస్తారని తెలిపారు. దీంతో పెద్ద పెద్ద బిల్డింగులు ఉన్నవారికి మరో ఇల్లు కట్టుకునేందుకు ప్రభుత్వం మంజూరు చేయడాన్ని నిరసిస్తూ చంద్రుతండా పంచాయతీ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అధికార పార్టీ స్థానిక నాయకులు ఇందిరమ్మ ఇంటికి డబ్బులు తీసుకుని అనర్హులకు మంజూరు చేయిస్తున్నారని, ఇందిరమ్మ కమిటీని రద్దు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా
## రక్త నిల్వలు అందుబాటులో ఉంచాలి : డాక్టర్ రఘు

**నాగర్ కర్నూల్:** భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా రక్త నిల్వలనుఅధిక మొత్తంలో సేకరించి ఉంచాలని నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్ రఘుసూచించారు. ఈ నెల 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా ఆస్పత్రిలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా రక్తనిల్వలను అధిక మొత్తంలో సేకరించి ఉంచాలని అన్నారు. అవసరమైతే సైనికులకు రక్తం నిల్వలను పంపిస్తామని తెలిపారు. రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సీ హనుమంతరావు పలుమార్లు రక్తాన్ని ఇస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. రక్తదానం చేయడం వల్ల దాతల్లో నూతన ఉత్తేజితం ఏర్పడుతుందని, రక్త కణాలు తిరిగి పునరుత్పత్తి అవుతాయని వెల్లడించారు .జిల్లా ఆస్పత్రిలో



ప్రసవాలకు వచ్చిన గర్భిణులకు , ఆర్థోపెడిక్, సాధారణ శస్త్ర చికిత్సలకు రోగులకు నిత్యం పాజిటివ్ గ్రూపులతో పాటు నెగటివ్ గ్రూపు నిల్వలు కూడా అందుబాటులో ఉంచి ఉచితంగా అందజేస్తున్నామని వివరించారు. సాధారణ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ నుంచి కల్వకుర్తి అచ్చంపేట బ్లడ్ బ్యాంక్ స్టోరేజ్ సెంటర్లకు కూడా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రక్త నిధి సేకరణ నర్సింగ్ సిబ్బందితో జరుగుతున్నట్లు జిల్లా నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు జానకిదేవి, కార్యదర్శి యం. ఆనంద్, జోన్ సెవన్ ప్రెసిడెంట్ మన్మోహన్ రెడ్డి తెలిపారు. శిబిరంలో 40 మంది నర్సింగ్ ఆఫీసర్లు, 10మంది ఇతరులు రక్తదానం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ సి హనుమంతరావు, డాక్టర్ ప్రశాంత్, అజీమ్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏ రోహిత్, డాక్టర్ అనిత, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లు నిర్మల, అమృత, పద్మ ,సునీత, నర్సింగ్ ఆఫీసర్లు, మన్మోహన్ రెడ్డి రామాంజనేయులు, హరికృష్ణ, రాజశేఖర్, రాజు, మహేష్, పుష్పలత, చెన్నకేశవులు, ఉమాదేవి, సరస్వతి, జ్ఞానేశ్వరి, సువేద, రేవతి, కవిత, కిరణ్ బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నిషియన్లు ఆంజనేయులు, ఫయాజ్ షాకీర్, పి.రామకృష్ణ, హెల్ప్ డెస్క్ ఇన్‌చార్జి టీయాదగిరి ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో.. ఆరోగ్య
## మౌలిక సదుపాయాలపై జేపీ నడ్డా సమీక్ష



**న్యూఢిల్లీ:** భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. సరిహద్దుల్లో సైనిక దాడులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా ఆ శాఖ సీనియర్ అధికారులతో శుక్రవారం సమావేశమయ్యారు. దేశంలోని ఆసుపత్రుల్లో ఆరోగ్య మౌలిక సదుపాయాల సంసిద్ధతను ఆయన సమీక్షించారు. దేశవ్యాప్తంగా హాస్పిటల్స్, ఆరోగ్య సౌకర్యాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు ఆరోగ్య శాఖ అధికారులు కేంద్ర మంత్రి జేపీ నడ్డాకు వివరించారు. కాగా, ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో పర్యాటకులతో సహా 26 మంది మరణించారు. దీనికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో సైనిక దాడులను భారత్ చేపట్టింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లోని 9 కీలక ఉగ్రవాద స్థావరాలు, శిక్షణ కేంద్రాలను ధ్వంసం చేసింది. సైనిక దాడుల్లో సుమారు వంద మంది ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ నేపథ్యంలో సరిహద్దుల్లో పాక్ పాల్పడుతున్న దాడులను భారత్ తిప్పికొడుతున్నది.

# జూబ్లీహిల్స్‌లో వెస్ట్‌జోన్ ఆర్టీఏ కార్యాలయానికి స్థలం..
## వివాదాస్పదంగా ప్రభుత్వ నిర్ణయం




**బంజారాహిల్స్, మే 9:** ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే జూబ్లీహిల్స్ డివిజన్ పద్మాలయ అంబేద్కర్ బస్తీని అనుకుని ఉన్న ఖాళీ ప్రభుత్వ స్థలాన్ని పాతబస్తీకి చెందిన ఆర్టీఏ కార్యాలయం కోసం కేటాయించడం వివాదాన్ని రాజేసింది. పేదలు నివాసం ఉంటున్న ఫిలింనగర్ బస్తీల్లోని విద్యార్థుల కోసం జూనియర్ కాలేజీ, పేదల కోసం దవాఖాన నిర్మాణాల కోసం తాము ఎన్నో ఏండ్లుగా పోరాడుతుంటే ఖాళీ స్థలాలు లేవని చెప్పిన రెవెన్యూ అధికారులు.. వేరే నియోజకవర్గానికి చెందిన ఆర్టీఏ కార్యాలయానికి ఖరీదైన స్థలం ఎలా ఇస్తారంటూ స్థానిక కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ అభ్యంతరం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే.. షేక్‌పేట మండలం సర్వే నెంబర్ 403 టీఎస్-1, బ్లాక్ ఎఫ్, వార్డు 9లో జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 78లో పద్మాలయ అంబేద్కర్ బస్తీని ఆనుకుని ఉన్న 1.30 ఎకరాల ఖాళీ స్థలంలో జూనియర్ కాలేజీ నిర్మించాలంటూ స్థానికులు ఎంతో కాలంగా డిమాండ్ చేస్తున్నారు. ఫిలింనగర్ 18 బస్తీల్లో సుమారు 1లక్షకు పైగా జనాభా ఉంటుందని, ఇక్కడ జూనియర్ కాలేజీ నిర్మిస్తే స్థానికులకు ప్రయోజనం ఉంటుందని ఇప్పటికే పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేసారు. ఇదిలా ఉండా ఈ స్థలాన్ని వెస్ట్‌జోన్ ఆర్టీఏ కార్యాలయం నిర్మాణం కోసం కేటాయిస్తూ నెలరోజుల క్రితం జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం వివాదాస్పదంగా మారింది. ఈ నేపథ్యంలో కొన్నిరోజులుగా స్థలాన్ని చదును చేసేందుకు పనులు జరుగుతున్నాయి. కొండప్రాంతం కావడంతో మట్టి డంపింగ్ చేస్తూ స్థలాన్ని చదును చేస్తున్నారు. కాగా ఈ విషయంపై సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్‌తో పాటు స్థానికులు శుక్రవారం అక్కడకు వెళ్లి పనులను అడ్డుకున్నారు. పేద పిల్లల కోసం కాలేజీ నిర్మాణం చేయాల్సిన స్థలాన్ని వెస్ట్‌జోన్ ఆర్టీఏ కార్యాలయానికి ఎలా ఇచ్చారంటూ కార్పొరేటర్ వెంకటేష్ రెవెన్యూ అధికారులతో పాటు ఆర్టీఏ అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ ఈ వ్యవహారంపై తక్షణమే స్పందించాలని, ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ప్రజల ఓట్లతో గెలిసిన దానం నాగేందర్ ఇక్కడి ప్రజలను గాలికి వదిలివేయడం దారుణమని ఆరోపించారు. పద్మాలయ అంబేద్కర్‌నగర్ బస్తీ పక్కనున్న 1.30 ఎకరాల స్థలాన్ని ఆర్టీఏ కార్యాలయానికి కేటాయిస్తూ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వెస్ట్‌జోన్ ఆర్టీఏతో మాకేం సంబంధం..ప్రస్తుతం టోలీచౌకి సమీపంలోని నానల్‌నగర్‌లో ఓల్డ్ ముంబై రోడ్డుపై ఉన్న వెస్ట్‌జోన్ ఆర్టీఏ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతున్నందున తమకు స్థలం కేటాయించాలంటూ ఆరునెలల క్రితం జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ప్రభుత్వాన్ని కోరారు. దీంతో స్థలాన్ని చూడాలని కలెక్టర్ ఆదేశాల మేరకు సికింద్రాబాద్ ఆర్డీవో, షేక్‌పేట తహసీల్దార్ పద్మాలయ అంబేద్కర్‌నగర్‌ను అనుకుని కేరళ భవన్ స్థలం పక్కనున్న 1.30ఎకరాల స్థలాన్ని సూచించారు. దీంతో ఈ స్థలాన్ని ఆర్టీఏ ఆఫీసు కోసం కేటాయించారు. కాగా తమకు ఎలాంటి సంబంధం లేని వెస్ట్‌జోన్ ఆర్టీఏ కార్యాలయం కోసం మా బస్తీని అనుకుని ఉన్న స్థలాన్ని ఎలా కేటాయిస్తారంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వెస్ట్‌జోన్ ఆర్టీఏ పరిధిలోకి కార్వాన్, గోషామహల్, నాంపల్లి నియోజకవర్గాల పరిధిలోని అసిఫ్‌నగర్, గోల్కొండ, అహ్మద్‌నగర్, గోషా మహల్, జుమ్మెరాత్ బజార్, ఫస్ట్ లాన్సర్, మంగళ్‌హాట్, మాసాబ్ ట్యాంక్, రెడ్‌హిల్స్, టప్పా చబుత్రా, టోలీచౌకి, విజయనగర్ కాలనీ, మెహదీపట్నం ప్రాంతాలు వస్తాయి. ప్రస్తుతం ఓల్డ్ ముంబై రోడ్డులో ఉన్న వెస్ట్‌జోన్ కార్యాలయానికి ఖైరతాబాద్ నియోజకవర్గంలోని పద్మాలయ అంబేద్కర్‌నగర్‌కు తరలించడం మానుకోవాలని, షేక్‌పేట, టోలీచౌకి, పరిసర ప్రాంతాల్లో ఖాళీ ప్రభుత్వ స్థలాల్లో ఆర్టీఏ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. వెంటనే స్థలం కేటాయింపును రద్దు చేయకపోతే నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలు తక్కువగా ఉండడంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోయాయని, ఉన్న స్థలాలను వేరే వారికి కేటాయిస్తే ఊరుకునేది లేదని తేల్చిచెబుతున్నారు.

## పూరి జగన్నాథ్ ఆలయం వద్ద భద్రత కట్టుదిట్టం



**భువనేశ్వర్ :** భారత్ పాకిస్తాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఒడిశాలోని పూరి జగన్నాథ్ ఆలయం వద్ద భద్రత కట్టుదిట్టం చేశారు. ఆలయ పరిసరాల్లో పోలీసులు భారీగా మోహరించారు. ఎన్‌ఎస్‌జీ కమాండోలు ఆలయం వద్ద పరిస్థితిని సమీక్షించారు. ఆలయం చుట్టు, పరిసర ప్రాంతాల్లో నిఘా పెంచాలని, అనుమానాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులు ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని పోలీసులు తెలిపారు. స్పెషల్ ఫోర్స్‌ను రంగంలోకి దించుతున్నట్లు పేర్కొన్నారు. పెట్రోలింగ్ వ్యవస్థను కూడా పెంచుతున్నామని చెప్పారు. పూరి ఆలయంతో పాటు సాంబాల్‌పూర్ జిల్లాలోని హీరాకుడ్ డ్యామ్ వద్ద పోలీసులు భద్రతను పెంచారు. ఇది ప్రపంచంలోనే అతి పొడవైన డ్యామ్. సరిహద్దుల్లో ఉద్రిక్తత నేపథ్యంలో ఈ డ్యామ్ వద్దకు పర్యాటకులు ఎవర్నీ అనుమతించొద్దని అధికార యంత్రాంగం ఆదేశాలు జారీ చేసింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయన్నారు. భువనేశ్వర్‌లోని బిజు పట్నాయక్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, జగత్‌సింగ్‌పూర్‌లోని పారాదీప్ పోర్ట్ వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. మరో వైపు బాలాసోర్‌లోని డీఆర్‌డీవో వద్ద ఉన్నతాధికారులు అత్యున్నతస్థాయి సమావేశం నిర్వహించారు. రక్షణ శాఖకు సంబంధించిన అంశాలపై చర్చించారు.

# పెరిగిన బాస్మతి బియ్యం ధరలు.. ఇండోపాక్ ఉద్రిక్తతల వల్ల కాదు !




**న్యూఢిల్లీ:** ఇటీవల బాస్మతి బియ్యం ధరలు పెరిగాయి. ఈ నేపథ్యంలో ఆల్ ఇండియా రైస్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సతీశ్ గోయల్ ఓ ప్రకటన చేశారు. బాస్మతి బియ్యానికి అధిక డిమాండ్ ఉందని, దాని వల్లే ఆ రైస్ రేటు పెరిగినట్లు వెల్లడించారు. ఇండోపాక్ ఉద్రిక్తతల వల్ల ఆ బియ్యానికి ధర పెరగలేదన్నారు. బాస్మతి రైస్‌కి చెందిన 1509, 1718 వెరైటీల ధరలు ఇటీవల మార్చి నెలలో పెరిగాయన్నారు. ఆ బియ్యానికి డిమాండ్ ఎక్కువగా ఉందన్నారు. ఇండోపాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో జరుగుతున్న రవాణా జాప్యం వల్ల బియ్యం ధర పెరగలేదన్నారు. సౌదీ అరేబియా, ఇరాన్, ఇరాక్ దేశాల్లో బాస్మతి బియ్యానికి ఎక్కువ డిమాండ్ ఉందని, దాని వల్ల ఆ రేట్లు పెరిగినట్లు చెప్పారు. ఇప్పటి వరకు బాస్మతి బియ్యం వాణిజ్యం ఎటువంటి ప్రభావం పడలేదన్నారు. ఆర్డర్‌లను చాలా స్మూత్‌గా డీల్ చేస్తున్నట్లు చెప్పారు. గత ఏడాది సెప్టెంబర్ 1509 బాస్మతి వెరైటీ బియ్యాన్ని కిలో రూ.62 కు అమ్మారని, ఆ తర్వాత వాటి ధరలు తగ్గాయని, పంట దిగుబడి పెరగడంవల్ల ధరలు తగ్గాయని ఏఐఆర్‌ఈఏ మాజీ అధ్యక్షుడు విజయ్ సేథియా తెలిపారు. ఫిబ్రవరి వరకు ఆ వెరైటీ ధర కిలో 52గా ఉందన్నారు. మార్చి నుంచి మాత్రం బియ్యం ధరలు పెరినట్లు చెప్పారు. ఇండో, పాక్ ఉద్రిక్తతలతో సంబంధం లేదన్నారు. 2024-25 సీజన్‌లో ఇండియా 60 లక్షల టన్నుల బాస్మతి బియ్యాన్ని ఎగుమతి చేశారని, ఇక పాకిస్థాన్ పది లక్షల టన్నుల బియ్యాన్ని షిప్పింగ్ చేసిందన్నారు.

# ఉపాధ్యాయ శిక్షణ తరగతులను ఒక పూట
## నిర్వహించాలి : టీఎస్ యూటీఎఫ్



**బోనకల్లు, మే 09 :** ప్రభుత్వం ఈ నెల 13వ తేదీ నుండి ఉపాధ్యాయులకు నిర్వహించే శిక్షణను ఎండల తీవ్రత దృష్ట్యా ఒక పూట మాత్రమే నిర్వహించాలని, అలాగే శిక్షణా కేంద్రంలో సరైన వసతులు కల్పించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ శుక్రవారం విద్యాశా ఖాధికారులకు విజ్ఞప్తి చేసింది. బోనకల్లులో జరిగిన కార్యకర్తల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడు తూం ఉపాధ్యాయులకు శిక్షణలు డివిజన్ కేంద్రాల్లో కూడా నిర్వహించాలని, ఉపాధ్యా యులందరూ సరైంది కాదన్నారు. ఉపాధ్యాయుల నివాస ప్రాంతాల ఆధారంగా వారికి ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంపు కోసం ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా బడిబాట నిర్వహించాలని పిలుపు నిచ్చారు. పాఠశాలలు తెరిచేనాటికే పాఠ్యపుస్తకా లు, నోటు పుస్తకాలు, యూనిఫామ్స్ అందిం చాలన్నారు. ప్రభుత్వం, అధికారులు, ఉపాధ్యా యులు సమన్వయంతో గ్రామాల్లో బడిబాట అందుబా టులో ఉన్న కేంద్రంలో శిక్షణకు హాజరయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సవి ఎండల తీవ్రత దృష్ట్యా జాగ్రత్తలు తీసుకుంటూ, ఎలాంటి అసౌకర్యం కలుగకుండా శిక్షణలు నిర్వహించే విధంగా అధికారులు చూడాల న్నారు. ప్రభుత్వ పాఠశా లల్లో నమోదు పెంపు కోసం ఉపాధ్యా యులు స్వచ్ఛందంగా బడిబాట నిర్వహిం చాలని పిలుపు నిచ్చారు. పాఠశాలలు తెరిచేనాటికే పాఠ్యపుస్తకా లు, నోటు పుస్తకాలు, యూనిఫామ్స్ అందిం చాలన్నారు. ప్రభుత్వం, అధికారులు, ఉపాధ్యా యులు సమన్వయంతో గ్రామాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించా లన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వల్లంకొండ రాంబాబు, జిల్లా కార్యదర్శులు గుగులోతు రామకృష్ణ, బానోత్ రాందాస్, డీఎస్ నాగేశ్వరరావు, ఉద్దండ్ షరీఫ్, బానోత్

# ఆ పది నగరాలకు ఇండిగో
## విమానాలు రద్దు.. ఎందుకంటే?




**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల వేళ ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో ట్రావెల్ అడ్వైజరీ ప్రకటించింది. డ్రోన్లు, మిసైళ్ల దాడులు కొనసాగుతుండటంతో దేశంలోని పది నగరాలకు విమాన సర్వీసులను రద్దుచేసింది. ఉత్తర, పశ్చిమ భారతదేశంలోని నగరాలకు శనివారం అర్ధరాత్రి వరకు విమానాల రద్దు కొనసాగుతుందని వెల్లడించింది. దీనివల్ల శ్రీనగర్, జమ్ము, అమృత్‌సర్, లేహ్, చండీగఢ్, ధర్మశాల, బికనేర్, జోధ్‌పూర్, కిషన్‌గఢ్, రాజ్‌కోట్ సర్వీసులపై ప్రభావం ఉంటుందని తెలిపింది. ప్రయాణికులు సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదించాలని పేర్కొంది. పరిస్థితులను తాము ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని వెల్లడించింది. తదుపరి సమాచారం, విమానాల రాకపోకల్లో మార్పులు చేర్పులకు సంబంధించి ప్రయాణికులు అధికారిక చానల్స్ ద్వారా మాత్రమే తెలుసుకోవాలని సూచించింది. ప్రయాణికుల సంక్షేమ కోసమే ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. కాగా, పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, చండీగఢ్, జమ్ముకశ్మీర్, లడఖ్, రాజస్థాన్, గుజరాత్‌లోని 24న విమానాశ్రయాలను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తాత్కాలికంగా మూసివేసింది. ఈ క్రమంలో పలు విమానయాన సంస్థలు ప్రయాణికులకు అడ్వైజరీని జారీ చేశాయి. స్పైస్‌జెట్ ఎయిర్‌లైన్స్ జారీ చేసిన అడ్వైజరీలో ప్రయాణికులు తప్పనిసరిగా మూడుగంటల ముందుగానే ఎయిర్‌పోర్టులకు చేరుకోవాలని సూచించింది. అన్ని విమానాశ్రయాల్లో భద్రతా చర్యలు పెంచినట్లు పేర్కొంది. భద్రతా చర్యలు, చెక్-ఇన్, బోర్డింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రయాణికులు మూడుగంటల ముందుగానే ఎయిర్‌పోర్టులకు చేరుకోవాలని సూచించింది. అలాగే ఇండిగో సైతం సోషల్ మీడియా పోస్ట్‌లో ఈ అసాధారణ సమయంలో అన్ని విమానాశ్రయాలలో కఠినమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామని తెలిపింది. తాజాగా పది పట్టణాలకు ఇండిగో తన సర్వీసులను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది.

## జైసల్మేర్‌లో బాంబు వంటి వస్తువు గుర్తింపు..
## పరిశీలించిన పోలీసులు, భద్రతా దళాలు



**జైపూర్:** రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో బాంబు వంటి వస్తువును స్థానికులు గుర్తించారు. కిషన్‌ఘాట్ ప్రాంతంలోని నర్సరీ సమీపంలో శుక్రవారం ఉదయం దీనిని కనుగొన్నారు. సర్పంచ్‌కు ఈ విషయం తెలియజేశారు. ఆయన వెంటనే పోలీసులు, ఆర్మీ అధికారులకు సమచారం ఇచ్చారు. ముందు జాగ్రత్త కోసం ఆ ప్రాంతం వద్దకు ఎవరూ వెళ్లకుండా మూసివేశారు. అనంతరం స్థానిక పోలీసులు, భారత వైమానిక దళానికి చెందిన సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బాంబు వంటి వస్తువును పరిశీలించారు. కాగా, గురువారం రాత్రి జైసల్మేర్‌తో పాటు పలు ప్రాంతాలపై డ్రోన్‌లు, క్షిపణులను పాకిస్థాన్ ప్రయోగించింది. భారత సైనిక దళాలు వీటిని కూల్చివేశాయి. ఈ నేపథ్యంలో పాక్ డ్రోన్‌కు చెందిన బాంబు భాగంగా దీనిని అనుమానిస్తున్నారు. నిర్వీర్యం చేసేందుకు బాంబు స్క్వాడ్ బృందం అక్కడకు చేరుకున్నది. మరోవైపు పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతమైన రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో బ్లాక్‌అవుట్ అమలులో ఉన్నది. ఈ ప్రాంతంలో భద్రతా చర్యలను ముమ్మరం చేశారు. ప్రజలు ప్రశాంతంగా ఉండాలని, భద్రతా సూచనలను పాటించాలని అధికారులు కోరారు

# రాష్ట్రం రాకముందున్న పరిస్థితులను మళ్లీ చూస్తున్నాం..గంగ్యాడ గ్రామస్థుల ఆరోపణ

**నవాబుపేట:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఉన్న విద్యుత్ సమస్య కాంగ్రెస్ పాలనలో మళ్లీ చూస్తున్నామని వికారాబాద్ జిల్లా గంగ్యాడ గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలలుగా గ్రామంలో తీవ్రంగా ఉన్న విద్యుత్ సమస్యను తీర్చే నాథుడే లేక తమ బాధను ఎవరికి చెప్పుకోలేక సతమతమవుతున్నారు. సంబంధిత అధికారులు ఏఈ , లైన్‌మెన్‌కు వివరించినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపించారు. ఇంటి పన్నులు, ఇతర బిల్లులు సకాంలో చెల్లిస్తున్నా కరెంట్ సరఫరాను మాత్రం తీర్చడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీసీ కాలనీలో ఈ సమస్య మరింత జఠిలంగా ఉందని అధికారులకు చెప్పిన కూడా ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పరిస్థితి మరి దారుణంగా ఉందని విద్యుత్ సమస్యతో పంట సాగుకు రైతులు



ముందుకు రావడం లేదని తెలిపారు. వేసవిలో రాత్రి, పగళ్లు కలిపి నాలుగు గంటలు కూడా కరెంటు సరఫరా కావడం లేదని అన్నారు. సబ్ స్టేషన్ కోసం ఎన్నో ప్రయత్నాలు చేసిన కూడా ఫలించడంఉందని అధికారులకు చెప్పిన కూడా ఫలితం లేకుండా లేదని, పూల్లపల్లి, నరేగూడం, గంగ్యాడ గ్రామాలకు కలిపి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని రైతులు, గ్రామస్థులు, చిరువ్యాపారులు పేర్కొన్నారు. మూడు గ్రామాలకు కలిపి ఒక సబ్ స్టేషన్‌ను నిర్మిస్తే విద్యుత్ సరఫరా సమస్య తీరుతుందని వెల్లడించారు. ఇటీవల గ్రామంలో గ్రామదేవతల జాతర సమయంలో జనరేటర్‌తో జాతర ఉత్సవాలను నిర్వహించుకున్నామని అన్నారు. సెల్‌ఫోన్ల ఛార్జింగ్ పెట్టుకోవడానికి కరెంట్ లేకుండా పోతుందని వివరించారు.

## బిలాస్‌పూర్‌లో బ్లాక్‌ఔట్.. రాత్రివేళ
## వాహనాల రాకపోకలపై నిషేధం

**బిలాస్‌పూర్:** దాయాది దేశాలపైన భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాకిస్థాన్‌లోని ముష్కర స్థావరాలపై భారత సైన్యం దాడులు నిర్వహించింది. దీంతో పాకిస్థాన్‌పై భారత్‌పై నిర్విరామంగా కాల్పులకు తెగడుతుతున్నది. దేశంలోని ప్రధాన నగరాలు, ఆర్మీ స్థావరాలే లక్ష్యంగా క్షిపణులను ప్రయోగిస్తున్నది. ఈ నేపథ్యంలో హిమాచల్‌ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్ అధికారులు అప్రమత్తమయ్యారు. పంజాబ్ సరిహద్దుల్లో ఉండటంతో పాక్ దాడులు చేయవచ్చున్న ఉద్దేశంతో బ్లాక్‌ఔట్ ప్రకటించారు. ప్రజలు రాత్రివేళల్లో ఎట్టిపరిస్థితుల్లో లైట్లు వెలిగించకూడదని జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాలు జారీచేశారు. ఇంటా బయట విద్యుత్ దీపాలు ఆర్పివేసే ఉంచాలని స్పష్టం చేశారు. అదేవిధంగా సురక్షితమైన ప్రదేశాల్లో ఉండాలని, అనవసరమైన ప్రయాణాలు పెట్టుకోకూడదని పేర్కొన్నారు. ప్రజల భద్రత, రక్షణే తమకు ప్రధాన లక్ష్యం అని వెల్లడించారు. వైమానిక దాడుల ముప్పును తప్పించుకునేందుకు ఆయా ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో బ్లాక్‌ఔట్ ప్రకటిస్తున్నామని జిల్లా



మేజిస్ట్రేట్ రాహుల్ కుమార్ వెల్లడించారు. రాత్రి వేళల్లో ఇన్‌డోర్, ఔట్‌డోర్‌లో అన్ని లైట్లు బంద్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఇండ్లలోనే ఉండాలని, రాత్రి సమయంలో వాహనాల రాకపోకలు నిలిపివేస్తున్నామని చెప్పారు. దీనివల్ల అత్యవసర పరిస్థితుల్లో భద్రతా బళగాల రవాణా సులభతరమవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే ఉనా జిల్లాలో విద్యాసంస్థలను మూసివేశామని అధికారులు వెల్లడించారు.

# పాకిస్తాన్ అనుకూల పోస్ట్.. మెడికల్ స్టూడెంట్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు..!

**విజయపుర :** భారత్-పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య కర్నాటకలో ఓ మెడికల్ కాలేజీ విద్యార్థి సోషల్ మీడియాలో పాకిస్తాన్ అనుకూలంగా పోస్ట్ చేసిందుకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు శుక్రవారం తెలిపారు. ఈ సోషల్ మీడియా పోస్టుపై హిందూ సంస్థలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. దాంతో పోలీసులు బీఎన్ఎస్ 152తో పాటు 197(3)(5) సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు వివరించారు. సదరు విద్యార్థి ముంబయిలో ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. సదరు విద్యార్థిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. విద్యార్థి సోషల్ మీడియా పోస్ట్ వైరల్ కావడంతో హిందూ సంఘాల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. దాంతో విజయపుర పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. విజయ్‌పురలోని అల్ అమీన్ మెడికల్ కాలేజీ విద్యార్థి తసౌద్ ఫరూకీ షేక్ అనే విద్యార్థి




సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. ఉద్రిక్తతల నేపథ్యంలో 'నా పాకిస్తానీ స్నేహితులకు.. భారత్ ఆక్రమిత కశ్మీర్, ఆజాద్ కశ్మీర్ ప్రజలు సైనిక, ప్రభుత్వ స్థావరాలకు దగ్గరగా వెళ్లొద్దు. మీరు 200 కిలోమీటర్ల సరిహద్దుకు దగ్గరగా నివసిస్తుంటే దూరంగా వెళ్లిపోయండి. అల్లా మనందరినీ భారత్ నుంచి రక్షించుగాక. అమీన్' అంటూ పాకిస్తాన్ జెండాను షేర్ చేసింది. ఆమె వాట్సాప్ స్టేటస్‌లోనూ ఇదే తరహాలో స్టేటస్ పెట్టింది. ఎఫ్ఐఆర్ నమోదు చేయడంతో సదరు విద్యార్థి క్షమాపణలు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. 'తన చర్యల కారణంగా బాధపడిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వకంగా క్షమాపణలు కోరుతున్నాను. తాను భారతీయురాలినని.. నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. ఇది నా మాతృ భూమి. నేను భారత్‌లోనే పుట్టాను. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అవివేకం. మళ్లీ ఇలాంటి పనులు చేయను. అందరినీ క్షమాపణలు కోరుతున్నా. జై హింద్' అంటూ పోస్ట్ పెట్టిందని పోలీసులు వివరించారు. ప్రస్తుతం ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రాజౌరీ ఆర్మీ బ్రిగేడ్‌పై సూసైడ్ దాడి..
## ఫేక్ న్యూస్ అని పేర్కొన్న ప్రభుత్వం

**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లోని రాజౌరి జిల్లాలో ఆర్మీ బ్రిగేడ్‌పై సూసైడ్ దాడి జరిగినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొన్నది. పంజాబ్‌లోని జలంధర్‌పై డ్రోన్ అటాక్ జరిగినట్లు కూడా వస్తున్న వార్తలను ఫేక్ న్యూస్‌గా కేంద్రం ప్రకటించింది. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఫ్యాక్ట్ చెక్యూనిట్ దీనిపై వివరణ ఇచ్చింది. ఆర్మీ కంటోన్మెంట్‌పై ఫిదాయిన్ లేదా సూసైడ్ దాడి జరగలేదని పీఐబీ వెల్లడించింది. జలంధర్‌లో డ్రోన్ దాడి కేవలం వ్యవసాయ క్షేత్రంలోని మంటలు మాత్రమే అని పీఐబీ ఫ్యాక్ట్ చెక్ చెప్పింది. జలంధర్ జిల్లా కలెక్టర్ ఎటువంటి డ్రోన్ దాడి జరగలేదని చెప్పినట్లు పీఐబీ పేర్కొన్నది. మే 8వ తేదీ రాత్రి పది గంటల నుంచి మే 9వ తేదీ ఉదయం 6.30 నిమిషాల వరకు మొత్తం ఏడు వీడియోలను పరిశీలించామని, ఫ్యాక్ట్ చెక్ చేసిన వీడియోలు, వాటి లింక్‌లను సేకరించిన ట్లు పీఐబీ తెలిపింది. ఇండియాపై మిస్సైల్ దాడి జరిగినట్లు ప్రచారం అవుతున్న ఓ పురాత న వీడియోపై కూడా పీఐబీ క్లారిటీ ఇచ్చింది. వాస్తవానికి ఆ మిస్సైల్ దాడి 2020లో లెబనాన్‌లోని బీరట్‌లో జరిగిన పేలుడు ఘటన అని ప్రభుత్వం పేర్కొన్నది. జమ్మూకశ్మీర్‌లోని




రాజౌరి జిల్లాలో ఆర్మీ బ్రిగేడ్‌పై సూసైడ్ దాడి జరిగినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొన్నది. పంజాబ్‌లోని జలంధర్‌పై డ్రోన్ అటాక్ జరిగినట్లు కూడా వస్తున్న వార్తలను ఫేక్ న్యూస్‌గా కేంద్రం ప్రకటించింది. ఇండియన్ ఆర్మీ పోస్టును పాకిస్థానీ దళాలు ధ్వంసం చేసినట్లు ప్రచారం అవుతున్న మరో వీడియో కూడా ఫేక్ అని ప్రభుత్వం తేల్చింది. భారతీయ సైన్యంలో 20 రాజ్ బెటాలియన్ అనే యూనిట్ లేదని ఫ్యాక్ట్ చెక్ పేర్కొన్నది. కొందరు సోషల్ మీడియా ద్వారా, పాకిస్థాన్‌లోని ప్రధాన మీడియా కూడా..భారత ప్రజల్లో భయాందోళనలు కలిగించే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు పీఐబీ తన స్టేట్మెంట్‌లో పేర్కొన్నది.

# సరిహద్దుల్లో ఉద్రిక్తత.. జమ్మూ, ఉదంపూర్ నుంచి ఢిల్లీకి మూడు ప్రత్యేక రైళ్లు

**న్యూఢిల్లీ** సరిహద్దుల్లో భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నెలకొన్న విషయం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ తర్వాత సరిహద్దుల్లో ఉద్రిక్తతలు మరింత పెరగడంతో అక్కడ చిక్కుకుపోయిన ప్రయాణికులను తరలించేందుకు రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకున్నది. జమ్మూ, ఉదంపూర్ నుంచి మూడు ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు తెలిపింది. భద్రతా సమస్యలు పెరిగిన నేపథ్యంలో ప్రజల డిమాండ్ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. 12 అన్‌రిజర్వ్‌డ్, 12 రిజర్వ్‌డ్ కోచ్‌లతో కూడిన 04612 నంబరు గల రైలు ఉదయం 10.45 గంటలకు జమ్మూ నుంచి బయలుదేరుతుంది. వందే భారత్ రైలు 12.45 గంటలకు ఉదంపూర్ నుంచి బయలుదేరి జమ్మూ, పఠాన్‌కోట్ మీదుగా ఢిల్లీకి చేరుకుంటుందని చెప్పింది. పూర్తిగా రిజర్వ్ చేసిన ప్రత్యేక రైలు కూడా సాయంత్రం 7 గంటలకు జమ్మూ నుంచి బయలుదేరుతుందని రైల్వే తెలిపింది. రాత్రి 7 గంటలకు మరో 22 కోచ్‌లతో కూడిన రిజర్వ్‌డ్ ట్రైన్ ఢిల్లీకి బయలుదేరుతుందని



వివరించింది. ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని జమ్మూ, ఉదంపూర్ నుంచి ఢిల్లీకి మూడు ప్రత్యేక రైళ్లను నడపాలని భారత రైల్వే నిర్ణయించిందని రైల్వేస్ పేర్కొంది. ఇదిలా ఉండగా.. ఏపీలోని నెల్లూరు రైల్వేస్టేషన్‌లో పోలీసులు డాగ్‌స్క్వాడ్స్, జీఆర్‌పీ బృందం సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఏపీ డీజీపీ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు. స్థానిక ఇన్‌స్పెక్టర్, ముగ్గురు టౌన్ ఇన్‌స్పెక్టర్లు, జీపీఆర్, ఆర్‌పీఎఫ్, దాదాపు వంద మంది పోలీసులు ముమ్మరంగా తనిఖీ చేశారు. ప్లాట్‌ఫారమ్, స్టేషన్ పరిసరాల్లో తనిఖీలు చేపట్టారు. గూడూరు, నెల్లూరు, కావలి, ఒంగోలు, చీరాల స్టేషన్లలోనూ తనిఖీలు జరిపినట్లు చెప్పారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భద్రత కట్టుదిట్టం




**హైదరాబాద్ :** శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పోలీసులు భద్రత కట్టుదిట్టం చేశారు. సీఐఎస్ఎఫ్ బలగాల పర్యవేక్షణలో శంషాబాద్ ఎయిర్‌పోర్టు వద్ద నిఘా పెంచారు. డేగ కళ్లతో సీఐఎస్ఎఫ్ బలగాలు విమానాశ్రయానికి భద్రత కల్పిస్తున్నాయి. శాంతి భద్రతల విభాగం, ఇంటెలిజెన్స్, ఎస్బీ పోలీసుల సమన్వయంతో భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ఎయిర్‌పోర్టు చుట్టూ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా భద్రతను పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికులు 3 గంటల ముందే ఎయిర్‌పోర్టుకు రావాలని సూచించారు. పౌర విమానయాన శాఖ ఆదేశాలతో ప్రయాణికులను సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేస్తుంది. శ్రీనగర్, అమృత్ సర్, జోధ్‌పూర్, చండీగఢ్, రాజ్‌కోట్‌వెళ్లేవిమానాలనుర్దు చేశారు.

# మళ్లీ సైన్యంలో చేరేందుకు సిద్ధం.. మాజీ సైనికుల మనోగతం

**న్యూఢిల్లీ** ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతీకారం తీర్చుకోవాలన్న వాంఛతో భారత్‌పై క్షిపణుల దాడికి దిగింది. కానీ దుస్సాహసంతో కాలుదువ్విన పాకిస్థాన్‌కు భారత్ గట్టి గుణపాఠం చెబుతోంది. పాక్ దాడులను సమర్థంగా తిప్పికొడుతూ.. ఆపరేషన్ సిందూర్‌ను మరింత ముందుకు తీసుకెళ్తున్నది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌తో పోరుపై పలువురు మాజీ సైనికులు నమస్తే తెలంగాణతో తమ అభిప్రాయాలను పంచుకున్నారు. మళ్లీ సైన్యంలో చేరేందుకు సిద్ధం..2002లో ఆర్మీ ఎయిర్ డిఫెన్స్‌లో చేరాను. జమ్మూకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో 8 ఏండ్లు పనిచేసిన. పాకిస్థాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాద మూకల చర్యలను ఎప్పటికప్పుడు సమర్థవంతంగా తిప్పికొట్టాం. 2019లో రిటైర్ అయ్యాను. ఇటీవల పహల్గాంలో ఉగ్రవాదుల దాడితో మనోవేదనకు గురయ్యా. ప్రస్తుతం ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడులు చేస్తున్నది. సైన్యం నన్ను పిలిస్తే సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నా. పాకిస్థాన్‌కు ఓటమి తప్పదుభారత్‌తో ఎప్పుడు పెట్టుకున్నా పాకిస్థాన్‌కు ఓటమి తప్పదు. మనం అన్ని రంగాల్లో బలంగా ఉన్నాం. మన ముందు పాకిస్థాన్ నిలబడలేదు. నేను 1980 నుంచి 1988 వరకు ఆర్మీలో పనిచేసిన. బార్డర్‌లో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటారు. బార్డర్‌లో విధులు నిర్వహిస్తున్న క్రమంలో 1985లో కౌంటర్ అటాక్‌లో రెండు బుల్లెట్ గాయాలు కావడంతో ఉద్యోగం వీడాల్సి వచ్చింది. ఆర్మీలో చేరి బార్డర్‌లో విధులు నిర్వహించడం అంటే గర్వంగా ఉంటుంది. భారత్ దాడి సరైనదే..ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ చేస్తున్న దాడి సరైందే. పాకిస్థాన్ కవ్వింపు చర్యలను చూస్తూ ఉపేక్షించేది లేదు. సైనికుడిగా పనిచేయాలనే కోరికతో నేను 2000 సంవత్సరంలో మిల్ట్రీలో చేరాను. 2007 వరకు పంజాబ్, జమ్మూకశ్మీర్‌లోని సరిహద్దుల్లో పనిచేశా. నిత్యం కూంబింగ్ జరిగేది. రోజూ పాకిస్థాన్ సైన్యం, ఉగ్రవాదులు కవ్వింపు చర్యలకు పాల్పడేవారు. జమ్మూకశ్మీర్‌లోని మచ్చల్ సెక్టార్ వద్ద జరిగిన కాల్పుల్లో నేను తీవ్రంగా గాయపడ్డా. హెలికాప్టర్‌లో దవాఖానకు తరలించారు. రెండు నెలలు చికిత్స పొంది మిల్ట్రీ నుంచి తిరిగి



వచ్చేశా. భారత్‌ను పాక్ ఢీకొట్టలేదుభారత్‌ను ఢీకొట్టే సత్తా పాకిస్థాన్‌కు లేదు. భారత సైన్యం అన్ని రంగాల్లో బలంగా ఉంది. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనే సత్తా మనకు ఉంది. 1998 ఆగస్టు 19న ఇండియన్ ఆర్మీలో సైనికుడిగా చేరా. 1999 కార్గిల్ వార్ పాల్గొన్నా. జమ్మూకశ్మీర్, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, హరియాణ, మహారాష్ట్ర, ఢిల్లీలో 18 ఏండ్లపాటు విధులు నిర్వహించా. కార్గిల్ యుద్ధ సమయంలో సరిహద్దుల్లోని డేంజర్ జోన్‌లో ఏర్పాటు చేసిన పికెట్‌లో ఒక కమాండర్ ఆధ్వర్యంలో ఆరుగురు సెంట్రీలం పోస్టు డ్యూటీ, పెట్రోలింగ్, క్యూఆర్టీ, ఆర్‌వోపీ, అంబూస్‌లో డ్యూటీ చేసే వాళ్లం. రాత్రీపగలు వంతెనలు, రహదారులను క్షుణ్ణంగా పరిశీలించేవాళ్లం. శత్రువులు మన భూభాగం వైపు రాకుండా అర్ధరాత్రి చీకట్లో కిరోసిన్ దీపాలు పట్టుకొని కాపలా కాసేవాళ్లం. గడ్డకట్టే మంచులో బుకారీ (ఇనుప డబ్బా)లో రైలు బొగ్గుకు మంట పెట్టి దాని వేడికి అక్కడ నిలబడి డ్యూటీ చేసేవాళ్లం. నాడే పాకిస్థాన్‌ను ఖతం చేసే వాళ్లంరెండుసార్లు పాకిస్థాన్‌ను మట్టుబెట్టే దిశగా ముందుకు పోయామని, నాటి ప్రధానమంత్రుల ఆదేశాలతో వెనక్కి తగ్గాల్సి వచ్చిందని మాజీ సైనికుడు సంది పాపిరెడ్డి తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో పాపిరెడ్డి 'నమస్తే తెలంగాణ'తో తన అనుభవాలను పంచుకున్నారు. 1965లో ఎంతోమంది భారత సైనికులు ప్రాణాలు కోల్పోయినప్పటికీ ధైర్యంతో ముందుకు వెళ్లి లాహోర్ దగ్గరకు చేరుకున్నాం. కానీ అప్పటి ప్రధాని ఆదేశాలతో వెనక్కి తగ్గాం. ఆ ఒక్కరోజు ప్రధాని ఆదేశాలు రాకుంటే లాహోర్‌ను మట్టుబెట్టేవాళ్లం. 1971లో కూడా పాకిస్థాన్‌తో రెండోసారి యుద్ధం చేయాల్సి వచ్చింది. 19 రోజులపాటు వారితో యుద్ధం చేశాం. 99వేల మంది పాకిస్థాన్ సైన్యాన్ని గ్వాలియర్ వద్ద బంధించి తీసుకొచ్చాం. వారిని అప్పటి ప్రధాని ఇందిరాగాంధీకి అప్పగిస్తే మూడు నెలల తరువాత వారిని పంపించారు. అప్పుడే పాకిస్థాన్‌ను ఖతం చేస్తే ఇప్పుడు ఈ బాధలు ఉండేవి కాదు.

# తుర్కియేకు చెందిన డ్రోన్లతో పాక్ దాడి..! వెల్లడించిన రక్షణ శాఖ



న్యూఢిల్లీ: భారత్‌లోని 36 ప్రాంతాల్లో పాకిస్తాన్ 300 400 వరకు డ్రోన్లు ప్రయోగించిందని విదేశాంగ శాఖ కార్యదర్శి, రక్షణ శాఖ ప్రతినిధులు తెలిపారు. భారత గగనతల రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచార సేకరణే లక్ష్యంగా దాడులు జరిగాయని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. రక్షణ శాఖ ప్రతినిధులు కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కీలక వివరాలు వెల్లడించారు. ప్రాథమిక నివేదికల ప్రకారం తుర్కియేకు చెందిన ఆసిస్‌గార్డ్ సోంగర్ అనే డ్రోన్లను ప్రయోగించినట్లు తెలిసింది. పాక్ నుంచి వచ్చిన డ్రోన్లను చాలా వరకు ధ్వంసం చేశాం. భటిండా సైనిక కేంద్రంపై దాడికి ప్రయత్నించారు. ప్రయాణికుల విమానాశ్రయాన్ని పాక్ సైనికులు రక్షణగా వాడుకున్నారు. మన సైనికుల మౌలిక వసతులు దెబ్బతీసేందుకు యత్నించారు. సరిహద్దు వెంబడి భారీస్థాయిలో కాల్పులకు దిగారు. పాక్ దాడులను మన రక్షణ వ్యవస్థ సమర్థవంతంగా తిప్పికొట్టింది. పాక్ వినియోగించే డ్రోన్ల ప్రయోగ కేంద్రాన్ని ధ్వంసం చేశాం. భారత బలగాల ప్రతి దాడుల్లో పాక్ భారీగా నష్టపోయింది. పాక్ తన పౌర విమానాశ్రయాలను ఇంకా మూసివేయలేదు. తమ దాడులకు భారత్ నుంచి ప్రతిస్పందన ఉంటుందని తెలిసీ పౌర విమానాలను రక్షణ కవచంగా పాకిస్తాన్ వాడుకుంటోంది. ఇది భారత్ పాక్ మధ్య అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో వెళ్లే విమానాలతో పాటు అక్కడి పౌర విమానాలకు సురక్షితం కాదు. అంతర్జాతీయ విమానాలను దృష్టిలో ఉంచుకుని భారత వాయుసేన పూర్తి సంయమనంగా వ్యవహరించాలి అని పేర్కొన్నారు. రాత్రి పాకిస్తాన్ రెచ్చగొట్టే చర్యలకు దిగింది అని విక్రం మిస్రీ తెలిపారు. పలు నగరాలు లక్ష్యంగా డ్రోన్లతో దాడికి దిగింది పాకిస్తాన్. దాయాది దేశం దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టాం. పూంఛ్‌లోని గురుద్వారాపై దాడి చేయడం దారుణం. ప్రార్థనా మందిరాలే లక్ష్యంగా పాకిస్తాన్ దాడులు చేస్తోంది. ప్రపంచాన్ని తప్పుదోవ పట్టించేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తోంది. భారత్ ప్రతి దాడులతో పాక్‌కు భారీ నష్టం జరిగింది. పాక్ సైనికుల కాల్పుల్లో ఇద్దరు పాఠశాల విద్యార్థులు మరణించారు. సరిహద్దుల్లో పాక్ సైన్యం ప్రయోగించిన క్షిపణి శకలాలు కనిపించాయి. కర్తార్‌పూర్ కారిడార్‌ను తాత్కాలికంగా మూసివేశామని వారు తెలిపారు.

# ఓబుళాపురం మైనింగ్ కేసులో శిక్ష.. గాలి జనార్దన్ రెడ్డి శాసన సభ్యత్వం రద్దు

బెంగళూరు: కర్ణాటకకు చెందిన మైనింగ్ వ్యాపారి, బీజేపీ ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డి (%+ఖ్రీఱ ఙీఘఖ్రతీసష్ఘుఱ =వసఎఎ%) శాసనసభ సభ్యత్వం రద్దయింది. అనంతపురం జిల్లా ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో హైదరాబాద్ సీబీఐ కోర్టు ఆయనను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. గాలి జనార్దన్ రెడ్డి సహా ఐదుగురికి ఏడేండ్ల జైలు శిక్ష విధించింది. ఈ నేపథ్యంలో ఆయన శాసనసభ సభ్యత్వం రద్దు చేస్తూ కర్ణాటక అసెంబ్లీ ప్రకటించింది. ఈ మేరకు కర్ణాటక విధాన సభ కార్యదర్శి ఎంకే విశాలాక్షి ఉత్తర్వులు జారీ చేసింది. 'హైదరాబాద్‌లోని సీబీఐ కేసుల ప్రధాన ప్రత్యేక న్యాయమూర్తి కోర్టు, సీసీ నెం.1 ఆఫ్ 2012లో గంగావతి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కర్ణాటక శాసనసభ సభ్యుడు జి. జనార్దన్ రెడ్డిని మే 6న దోషిగా నిర్ధారించింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 191(1)(ఇ), ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 8 నిబంధనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నాం. ఇది శిక్ష పడిన నాటి నుంచే అమలులోకి వస్తుంది. జనార్దన్ రెడ్డికి విధించిన శిక్షపై ఉన్నత న్యాయస్థానం స్టే విధించకపోతే.. విడుదలైన నాటి నుంచి మరో ఆరేండ్లపాటు అనర్హత కొనసాగుతుంది' అని అందులో పేర్కొన్నారు. గాలి జనార్దన్ రెడ్డిపై అనర్హత వేటు వేసిన తక్షణమే అసెంబ్లీలో ఒక



స్థానం ఖాళీ అయ్యిందంటూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఓఎంసీ కేసులు ప్రధాన నిందితుడిగా ఉన్న గాలి జనార్దన్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీలో చేరారు. దీంతో గంగావతి నియోజకవర్గం నుంచి ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించారు. అయితే ఓబుళాపుంర కేసులో ఓఎంసీ కంపెనీ, బీవీ శ్రీనివాసరెడ్డి, గాలి జనార్దన్ రెడ్డి, వీడీ రాజగోపాల్, కె.మెఫజ్ అలీఖాన్‌ను హైదరాబాద్ సీబీఐ కోర్టు దోషులుగా తేల్చింది. గాలి జనార్దన్ రెడ్డి సహా ఐదుగురికి ఏడేళ్ల జైలు శిక్ష ఖరారు చేసింది. అలాగే ఒక లక్ష రూపాయల జరిమానా విధించింది. ఓఎంసీ ఆక్రమణలు, అక్రమ మైనింగ్‌పై 2009లో నాటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. 2011లో మొదటి ఛార్జిషీట్ దాఖలు చేసింది. అనంతరం ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి, గాలి జనార్దన్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు మెఫజ్ అలీఖాన్, అప్పటి మంత్రి సబితా ఇంద్రారెడ్డిని నిందితులుగా చేర్చింది. మొత్తంగా ఈ కేసులో 9 మందిని నిందితులుగా చేర్చింది. కర్ణాటకకు చెందిన మైనింగ్ వ్యాపారి, బీజేపీ ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డి శాసనసభ సభ్యత్వం రద్దయింది. అనంతపురం జిల్లా ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో హైదరాబాద్ సీబీఐ కోర్టు ఆయనను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. ఏ1గా బీవీ శ్రీనివాసరెడ్డి, ఏ2గా గాలి జనార్దన్ రెడ్డి, ఏ3గా గనుల శాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్, ఏ4గా ఓఎంసీ మైనింగ్ కంపెనీ, ఏ5గా లింగారెడ్డి, ఏ6 ఐఏఎస్ శ్రీలక్ష్మి, ఏ7గా మెఫజ్ అలీఖాన్, ఏ8గా మాజీ ఐఏఎస్ కృపానందం, ఏ9గా సబితా ఇంద్రారెడ్డి పేర్లను చేర్చింది. ఈ కేసులో భాగంగా నాంపల్లి సీబీఐ కోర్టు 219 మంది సాక్షులను విచారించింది. 3400 పత్రాలను పరిశీలించింది.

# ఏపీ జవాన్ కశ్మీర్‌లో వీర మరణం.. తెలంగాణ గిరిజన తండా పెళ్లి వేడుకలో కొవ్వొత్తులతో నివాళి



మరికల్: దేశాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న సైనికుల సేవలు నిత్యం స్మరణీయం. శత్రుదేశాలు, ఉగ్రవాదుల పోరులో ప్రాణాలు కోల్పోయ్యే అమరవీర సైనికులకు దేశ ప్రజలిచ్చే గౌరవం అనిర్వచనీయం. పాకిస్తాన్ సరిహద్దులో ప్రాణాలకు ఒడ్డి పోరాడిన ఏపీలోని సత్యసాయి జిల్లాకు చెందిన జవాన్ మురళీ నాయక్ నిన్న కశ్మీర్‌లో చొరబాటు దారుల కాల్పుల్లో వీరమరణం పొందారు. ఆ సైనికుడి సేవలను స్మరించుకుంటూ తెలంగాణకు చెందిన ఓ గిరిజన నూతన దంపతులు వినూత్న తరహాలో పెళ్లి పందిరిలో నివాళి అర్పించారు. నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన మరికల్ మండలంలోని బుడ్డగాని తండాకు చెందిన అనిల్ కుమార్, రక్షిత వివాహ వేడుకలో కొవ్వొత్తులు వెలిగించి మురళి నాయక్ అమర్‌హై అంటూ నివాళి అర్పించారు. దేశ రక్షణలో ప్రాణ త్యాగం చేసిన మురళి నాయక్ మరణం వృధాగా పోదంటూ, పాక్‌కు భారత్ సరియైన గుణపాఠం చెబుతుందని తండావాసులు పేర్కొన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన సైనికుడి సేవలను కొనియాడారు. జై జవాన్ జై కిసాన్ అంటూ గ్రామస్థులు నినాదాలు చేశారు.

# నా రక్తమూ మరుగుతున్నది.. 1965 ఇండియా పాక్ యుద్ధంలో పాల్గొన్న తెలంగాణ బిడ్డ కెప్టెన్ లింగాల పాండురంగారెడ్డి స్పెషల్ ఇంటర్వ్యూ

హైదరాబాద్.: పహల్గాం ఉగ్ర దాడిని చూస్తే తన రక్తం మరుగుతున్నదని 1965 ఇండియా-పాకిస్థాన్ యుద్ధంలో నేరుగా పాల్గొన్న తెలంగాణ బిడ్డ కెప్టెన్ లింగాల పాండురంగారెడ్డి 'నమస్తే తెలంగాణ' ఇంటర్వ్యూలో చెప్పారు. నాడు ఆయన పాకిస్థాన్ బులెట్లకు ఎదురొడ్డి మరీ శత్రు సైనికులను సంహరించారు. నేటి యుద్ధం సందర్భంగా ఆనాటి తెగువను 'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా మరోసారి ఆయన స్మరించుకున్నారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి తర్వాత మీకు ఏమనిపించింది? ఆ రోజు నా మనసు ఎంత బాధపడిందో నాకే తెలుసు. కొత్తగా పెండ్లయిన జంటను విడదీసి మరీ కాల్చి చంపారని తెలిసిన తర్వాత ఈ వృద్ధాప్యంలోనూ ఓ సైనికుడిగా నా రక్తం మరిగింది. ఒక్కసారిగా నేను అనుభవించిన యుద్ధం కండ్లముందు కదలాడింది. అమాయకులను మతం అడిగి మరీ కాల్చారని టీవీల్లో బాధితులు చెప్పింది విన్న తర్వాత నా మనసు కలిచివేసింది. ఆ దురాగతానికి మన వాళ్ల ప్రతీకారచర్య తప్పకుండా ఉంటుందని అనిపించిం ది. సామాన్య ప్రజలను చంప డం పెద్ద పొరపా టు. ఏకే 47తో అమాయలను మతం అడిగి చంప డం అమానుషం, అనాగరికం కిందకే వస్తుంది. దానికి వాళ్లు కచ్చితంగా అనుభవిస్తారు. 'ఆపరేషన్ సిందూర్'తో మీ మనసు శాంతించిందా? %-% 'ఆపరేషన్ సిందూర్'తో నేనొక్కడ్నే కాదు, యావత్ భారతం కొంత శాంతించింది. కానీ, శాశ్వత శాంతి కావాలని దేశం మొత్తం కోరుకుంటున్నది. అమాయకులు యుద్ధంలో బలికూడదనే ప్రాథమిక సూత్రం పాటించాలి. మన సైన్యం కూడా ఆపరేషన్ సిందూర్‌లో అదే చేసింది. ఇప్పటికి ఈ ప్రతీకార చర్య సమర్థనీయమే. పాకిస్థాన్ వంటి దేశంతో యుద్ధమంటే ఒకేసారి కొట్టిపడేయాలి. దశలవారీగా యుద్ధం చేయాలనుకోవడం మంచిది కాదు. త్రిముఖ వ్యూహంతో ఒకేసారి కొట్టాలి. మనోళ్ల సన్నద్ధత ఎలా ఉందనిపిస్తున్నది? మన వాళ్లు చాలా తెలివితో ఆలోచిస్తున్నారు. చాలా గొప్ప విషయం. చాలా సంయమనంతో ముందుకు వెళున్నారు.. అది అభినందించదగిన అంశం. అలా చేయడమంటేనే ముందస్తు సన్నద్ధతతో ఉన్నారని అర్థం. ఎలా వెళ్లాలి? సర్‌ప్రైజ్‌గా ఎలా కొట్టాలి? ఎంత గట్టిగా కొట్టాలి? ఎంత తెలివిగా తిరిగి రావాలి? అనే వ్యూహం అందుకు తగిన సాంకేతిక పరిజ్ఞానం మన దగ్గర చాలా ఉంది. అందులో ఎలాంటి అనుమానం లేదు. వాళ్ల ప్రణాళిక వాళ్లకు ఉన్నది. ఈ విష యం మీద మేం తక్కువగా మాట్లాడాలి. 'ఆపరేషన్ సిందూర్'తో దేశమంతా ఒక్కటే మాట మాట్లాడింది. సైనికుడిగా నేను గర్విస్తున్నాను ఇప్పటి యుద్ధ వాతావరణాన్ని చూస్తుంటే మీకు ఎలా అనిపిస్తున్నది? ప్రస్తుతం మనం మాట్లాడుకుంటున్న యుద్ధం మీడియా క్రియేట్ చేసిందే. ఏవేవో గ్రాఫిక్స్ పెట్టి.. మన దేశ సరిహద్దుల్లో యుద్ధం జరుగుతున్నట్టు క్రియేట్ చేస్తున్నారు. ఇలా చేయడమంటే ప్రత్యర్థులను మనమే అప్రమత్తం చేసినట్టు



అవుతుంది. మనవాళ్లు ప్రతీకార దాడి చేశారు. అది కూడా సాధారణ పౌరులపై కాదు. కేవలం ఉగ్రవాదులు ఉన్న స్థావరాలపైనే దాడులు జరిగాయి. దానిని ఆధారం చేసుకొని కొన్నిచోట్ల పాక్ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నట్టు తెలుస్తున్నది. వారికి గుణపాఠం చెప్పొద్దంటారా? అది నూటికి నూరుపాళ్లు జరగాలి. ఇప్పటికే గుణపాఠం చెప్పాం. మళ్లీ కవ్వింపు చర్యలకు పాల్పడితే ఈ సారి మనవాళ్లు చాలా గట్టిగానే కొడతారు. ఆ దెబ్బకు పాక్ విలవిల్లాడటం ఖాయం. చేసేది చేస్తూనే ఉండాలి. కానీ చెప్పుకోవాల్సిన అవసరం లేదు. వెళ్లాలి.. కొట్టాలి.. రావాలి. ఇలాంటప్పుడు ఇజ్రాయెల్ వంటి టెక్నిక్‌ను మనం ఉపయోగించుకోవాలి. వాళ్లు కూడా అంతే టార్గెట్ ఫిక్స్ చేస్తే మాటలు ఉండవు. అన్నీ చేతలే. అమెరికా బిన్‌లాడెన్‌ను కొట్టినట్టు కొట్టాలి. మనవాళ్లు కూడా ఆ టెక్నిక్‌ను ఉపయోగించాలి. ఇప్పుడు కొట్టినదానికంటే మరింత టెక్నిక్‌తో ఫినిష్ చేయాలి. మీ కాలికి ఇంకా నాటి యుద్ధం మిగిల్చిన జ్ఞాపకం ఉన్నట్టుంది? క్లుప్తంగా చెప్తారా? 1961లో నా మొదటి పోస్టింగ్ డెహ్రాడూన్. మాది ఉమ్మడి వరంగల్ జిల్లా జనగామ దగ్గర నేరుమాల గ్రామం. 1965 ఇండో-పాక్ వార్ ఖేమకరణ్ సెక్టార్‌లో జరిగినప్పుడు నేరుగా యుద్ధంలో పాల్గొన్నా. ఇప్పుడున్న మేజర్ జనరల్ రావత్‌తో కలిసి పనిచేశా. మా ఇద్దరిదీ ఒకటే రైఫిల్. అక్కడ సిపాయిలు మొత్తం గూర్ఖాలే ఉంటారు. ఆఫీసర్లుగా మేము ఉంటాం. అప్పుడు 22 రోజులపాటు యుద్ధం చేశాం. నా కుడి కాలికి బుల్లెట్ తగిలింది. చివరి యుద్ధం 1971లో జరిగింది. ఆర్మీలో తెలుగువాళ్లు తక్కువున్నట్టున్నరు? అవును. మన ఇండియన్ ఆర్మీలో తెలుగు రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యం చాలా తక్కువ. అయితే, మనవాళ్లకే ధైర్యం ఎక్కువ. అందరికంటే చాలా సాహసవంతులు. ఏపీ, తెలంగాణ సైనికులు చాలా ధైర్యవంతులు, తెలివిగల వాళ్లు కూడా. మిగతావారితో పోల్చితే మన వారికి పట్టుదల, మొండితనం చాలా ఉంటుంది. మన తెలుగు రాష్ట్రాల నుంచి ఆర్మీలో ఎక్కువ ప్రాతినిధ్యం ఉండాలి. ఖర్జూరపండ్లు, రొట్టె తిని మాత్రమే యుద్ధం చేశారని విన్నాం నిజమేనా? అప్పట్లో మేం యుద్ధంలో ఉన్నప్పుడు విజయంపైనే మా దృష్టంతా ఉండేది. ఏం తింటున్నామో, తాగుతున్నామో కూడా తెలిసేది కాదు. ఫుడ్ ఎప్పుడు వస్తుందో కూడా తెల్వకపోయేది. బుల్లెట్లతో పాటు రొట్టె, ఖర్జూర పండ్లు, మామిడికాయ పచ్చడి తీసుకెళ్లే వాళ్లం. ఫుడ్ లేని పక్షంలో రొట్టె మామిడికాయపచ్చడి వేసుకొని తిని వెళ్లేవాళ్లం. ఒక్కోరోజు ఖర్జూరపండ్లు తిని కొట్లాడేవాళ్లం. తెలుగువాడు తెలుగువాడే. అప్పట్లో మా ధైర్యమే వేరు. నాతో పాటు ఆ యుద్ధం చేసిన వారిలో ముగ్గురం బతికే ఉన్నాం. అప్పటి యుద్ధ సాంకేతికత.. ఇప్పటి సాంకేతికత చూస్తే మీకు ఏమనిపిస్తుంది? యుద్ధ పరికరాల్లో అంచనా వేయలేనన్ని మార్పులు వచ్చాయి. యుద్ధపరంగా సాంకేతికతను సమకూర్చుకోవడంలో, అత్యాధునిక ఆయుధాలను తయారు చేసుకోవడంతో మనకు మనమే సాటి. సైనికుల్లో ఎడ్యుకేషన్ పెరిగింది. టెక్నాలజీని బాగా వాడుతున్నారు. యుద్ధంలో ఆర్టిఫిషియల్ సాంకేతికత పెరిగింది. యుద్ధమంటే ఇప్పుడు మరోలా ఉంటున్నది. మిగతా దేశాలతో పోల్చితే భారత్ చాలా మెరుగ్గా ఉంది. కాబట్టి కొడితే ఒకేసారి గట్టిగా కొట్టాలనేది నా అభిప్రాయం. చర్యకు ప్రతిచర్య తప్పదు.. జైహింద్. అప్పటి యుద్ధానికి, ఇప్పటి యుద్ధాలకు మీరు ఎలాంటి తేడా గమనించారు? అప్పుడు సైనికులే ఫేస్ టు ఫేస్ యుద్ధాలు చేసేవారు. చనిపోతే యుద్ధాల్లో సైనికులు చనిపోయేవారు. ఏ దేశాలు కూడా పౌరుల జోలికి వెళ్లేవి కాదు. చాలా తక్కువ ఘటనల్లో అప్పుడు సాధారణ పౌరులు చనిపోయిన ఘటనలు ఉన్నాయి. కానీ, ఇప్పుడు యుద్ధం వేరు. యుద్ధం డెఫినిషన్ వేరు. ఇప్పుడు యుద్ధం జరిగితే సాధారణ పౌరులు ఎక్కువగా చనిపోయే అవకాశం ఉంది. భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉంది. 1965లో యుద్ధం చేసినప్పుడు మేం సైనికులుగానే తలపడ్డాం. ఒకవేళ పాకిస్తాన్ నేరుగా యుద్ధానికి వస్తే పరిస్థితి ఏంటి? ఎలా ఎదుర్కొంటే త్వరగా విజయం సాధించొచ్చు? పాకిస్తాన్ నేరుగా యుద్ధానికి వస్తే ఆ దేశానికి పెను నష్టం వాటిల్లుతుంది. మన దగ్గరున్న ఆయుధ సంపత్తి, సాంకేతిక పరిజ్ఞానం ముందు ఆ దేశం ఎటూ తలపడబోదు. మన మీదకు నేరుగా వస్తే మాత్రం నాది ఒక్కటే సూచన. త్రివిధ దళాలు ఒకేసారి యుద్ధరంగంలోకి దిగితే చాలా త్వరగా విజయం మనం సొంతం అవుతుంది. మన వైపు నష్టం తక్కువగా ఉంటుంది. అటువైపు పూర్తిగా తుడిచిపెట్టుకొని పోతుంది. ఆ విషయం పాక్‌కు కూడా తెలుసు. ఇప్పటికే మనవాళ్లు నైతికంగా నీళ్లు, ఎగుమతులు, దిగుమతులు, వాణిజ్యం వంటి అన్నింటిని ఆపేసి పరోక్షయుద్ధంలో విజయం సాధించారు కూడా.

# తొర్రూరులో రోడ్డెకిన రైతులు ధాన్యాన్ని తగులబెట్టి నిరసన



తొర్రూరు,మే 9: కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతులు రోడ్కెక్కిన ఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. తొర్రూరు మండలం హరిపిరాల, కరాల గ్రామాల రైతులు రెండు ట్రాక్టర్లలో ధాన్యంతో తొర్రూరులోని గాంధీ చౌరస్తాకు చేరుకుని రాస్తారోకో నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో కాంటా వేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధాన్యాన్ని తగులబెట్టి నిరసన తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం అంతటా ఇదే పరిస్థితి ఉన్నా స్థానిక ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. సేద్యం పిచ్చయ్యకు చెందిన ఆరెకరాల భూమిలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా, భూమిని ఖాళీ చేయాలని చెబుతున్నాడని రైతులు వివరించారు. ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో వడ్లను ఎటు తీసుకెళ్లాలని వారు వాపోయారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి సంఘీభావంరైతుల ఆందోళన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతులు రోడ్కెక్కిన ఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో శుక్రవారం జరిగింది. వారిని కలిసి సంఘీభావం తెలిపారు. అదనపు కలెక్టర్ వీరబ్రహ్మయ్యతో ఫోన్‌లో మాట్లాడడంతో రెండు లారీలను పంపించారు. అనంతరం ఎర్రబెల్లి మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదన్నారు. బోనస్ చెల్లింపులో జాప్యం నెలకొనడంతో రైతులు నష్టపోతున్నారని తెలిపారు. రైతు సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

# భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు.. కీలక వ్యాఖ్యలు చేసిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్.



అమెరికా భారత్-పాక్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్-పాక్ వివాదం అమెరికాకు సంబంధించిన విషయం కాదన్నారు. అయినప్పటికీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించేలా ప్రోత్సహిస్తున్నారని.. తాము చేయగలిగేది పరిస్థితి మరింత తీవ్రం కాకుండా ప్రోత్సహించడమేనన్నారు. కానీ, తాము యుద్ధంలో పాల్గొనబోమన్నారు. అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. విస్తృత ప్రాంతీయ యుద్ధం.. అణుయుద్ధానికి దారితీయకూడదని.. అలా జరుగబోతోంది అనుకోమన్నారు. ఈ విధంగా స్పందించారు. డొనాల్డ్ ట్రంప్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో వ్యాఖ్యలను ఉటంకిస్తూ.. వీలైనంత త్వరగా ఉద్రిక్తతలు తగ్గాలని అమెరికా కోరుకుంటుందని అన్నారు. భారత్‌కు పాకిస్తాన్‌తో కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. ఉద్రిక్తతలను తగ్గించమని రెండు దేశాలను ప్రోత్సహించగలమని.. తాము మధ్యలో జోక్యం చేసుకోమన్నారు. అయితే, రెండు దేశాల మధ్య ప్రాంతీయ యుద్ధం అణు యుద్ధంగా మారొచ్చని వాన్స్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇది జరిగితే ఖచ్చితంగా వినాశకరమైందన్నారు. ఈ పరిస్థితి రావొద్దని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించడంలో సహాయం చేస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. సహాయం చేయడానికి తాను ఏదైనా చేయగలిగితే, అంతకు తాను సిద్ధంగా ఉన్నానని ట్రంప్ పేర్కొన్నారు. భారతదేశం, పాకిస్తాన్ ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడం ఆపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# భారత సైన్యానికి మద్ధతుగా మైసమ్మ ఆలయంలో పూజలు




కడ్తాల్ : పాకిస్థాన్‌తోజరుగుతున్న పోరులో భారత సైన్యంగెలుపొందాలని, ఆపరేషన్ సిందూర్‌విజయవంతం కావాలని కోరుతూ శుక్రవారం మండలంలోని మైసిగండి మైసమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు మైసమ్మ ఆలయంలో అమ్మ వారికి అభిషేకం, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు. యుద్ధంలో దాయాది దేశం పాకిస్తాన్ తగిన గుణపాఠం చెప్పాలని, ధర్మా పోరాటానికి అమ్మ వారు అండగా ఉండాలని భక్తులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, చంద్రయ్య, రాములు, కృష్ణగౌడ్, శ్రీనివాస్, విజయ్‌గౌడ్, బాలబ్రహ్మాచారి, శ్రవణ్, అర్చకులు భానుప్రకాశ్‌శర్మ, సంతోశ్, ఆనంద్, వెంకటరమణ పాల్గొన్నారు.

# న్యాయవాద వృత్తిలో కోర్టు వ్యవహార శైలి పరిశీలించి రాణించాలి



**పత్తికొండ,దేవనకొండ మే 09:-** న్యాయవాద వృత్తిలో కొత్తగా చేరుతున్న న్యాయవాదులు ముందుగా కోర్టు వ్యవహార శైలి, కేసులు నడుస్తున్న విధానాలపై అవగాహనాలు కలిగి రాణించాలని పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జడ్జి జోష్ణ దేవి శుక్రవారం కర్నూలు జిల్లా పత్తికొండ న్యాయవాదుల సంఘం భవనంలో దేవనకొండ మండలం వెలమకూరు గ్రామానికి చెందిన గోపాలం ప్రవీణ్ కుమార్ కొత్తగా న్యాయవాద వృత్తి సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులవృత్తి యొక్క ఆవశ్యకత, జూనియర్ సీనియర్ న్యాయవాదుల సలహాలు సూచనలు పాటించి ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మధుబాబు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఘనంగా స్వాగతించిన నాయకులు, అధికారులు



**ఉరవకొండ మే 09:-** అనంతపురం జిల్లా, ఉరవకొండ నియోజకవర్గం, చాయాపురంలో హంద్రీనీవా సుజల స్రవంతి పనుల పరిశీలనకు ఇక్కడ కు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ని జిల్లా తెదేపా, కూటమి నేతలు ఘనంగా స్వాగతించారు. ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్, ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామా నాయుడు అనంతపురం అర్బన్ ఎమ్ ఎల్ ఏ దగ్గుబాటి వెంకట ప్రసాద్,, రాయదుర్గం ఎమ్ ఎల్ ఏ, చీఫ్ విప్ కాల్వ శ్రీనివాసులు, సింగనమల ఎమ్ ఎల్ ఏ బండారు శ్రావణి, గుంతకల్ ఎమ్ ఎల్ ఏ గుమ్మనూరు జయరాం తదితరులు ముఖ్యమంత్రి ని కలసి పుష్పగుచ్చాలిచ్చి శాలువలు కప్పి స్వాగతించారు. జిల్లాకలెక్టర్ వినోద్ కుమార్, యస్పి జగదీశ్ పుష్ప గుచ్చారు అందజేసి స్వాగతించారు.అనంతరం ముఖ్యమంత్రి హంద్రీ నీవా కాలువ వెడల్పు పనులను పరిశీలించారు.

# భారతమాత ముద్దుబిడ్డ మురళి నాయక్‌కి అశ్రునివాళి

● డాక్టర్ వై వి ఆర్ యాదవ్



**పులివెందుల మే 09:-** దేశభద్రత లో తన ప్రాణాలను ఫణంగా పెట్టి వీరమరణం పొందిన మురళి నాయక్ త్యాగాన్ని మరువలేనిదని,మురళి నాయక్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, ఆయన చూపిన ధైర్య, సాహసాలు రాష్ట్రానికే గర్వ కారణమంటూ డాక్టర్ వై వి ఆర్ యాదవ్ దిగ్భ్రాంతిని తెలియజేస్తూ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూశ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన జవాను మురళి నాయక్ యుద్ధభూమిలో ప్రాణాలు కోల్పోయిన వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. దేశం కోసం మురళి నాయక్ వీర మరణం పొందారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, మురళి నాయక్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాను. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మురళి కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా అండగా ఉండాలని డాక్టర్ వై వి ఆర్ యాదవ్ అన్నారు

# దిశ ఒన్ స్టాప్ కేంద్రం, మహిళా ప్రాంగనాన్ని పరిశీలించిన న్యాయమూర్తి

**కర్నూలు మే 09:-** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి శుక్రవారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో గల దిశ ఒన్ స్టాప్ కేంద్రం మరియు, మహిళా ప్రాంగనాన్ని (శక్తి సదన్) తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి వాటిని సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచనలు చేశారు అనంతరం అక్కడ వున్న వారికి ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తే 15100 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేస్తే వెంటనే న్యాయ సహాయం అందిస్తామని తెలియజేశారు. ప్రాంగణంలో సౌకర్యాలు, పరిశుభ్రతను పరిశీలించారు. అక్కడ ఉన్నవారు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ సదస్సులో పాల్గొన్న వారికి లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందేందుకు అందరూ అర్హులని తెలిపారు. వన్ స్టాప్ సెంటర్ నందు ప్రభుత్వం ద్వారా అందజేసే బాధితుల పరిహారానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ మరియు మహిళా ప్రాంగణం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌పై మండల సమన్వయ సమావేశం



**గాలివీడు మే 09:-** రాబోయే ఖరీఫ్ సీజన్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా శుక్రవారం గాలివీడు రైతు సేవా కార్యాలయంలో మండల సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల వ్యవసాయ అధికారి గౌతమి పాల్గొన్నారు. వారి తో పాటు ఏపిఎం రెడ్డయ్య, ఎన్ ఎఫ్ ఏ యశోద, మాస్టర్ ట్రైనర్ వెంకటరమణ, మోడల్ మేకర్ రామయ్య, ల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయ ఎన్ ఎఫ్ ఏ యశోద మాట్లాడుతూ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ యొక్క ఉద్దేశం, చేయబోయే కార్యక్రమం ఇందులోని దశలు, సన్నాహక దశ, కార్యనిర్వాహన దశ, డేటా సేకరణ దశ, గురించి వివరించారు.అనంతరం వ్యవసాయ అధికారి గౌతమి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ఈ సంవత్సరం చేయబోయే ప్రకృతి వ్యవసాయ ఖరీఫ్ ప్రణాళిక పకడ్బందీగా చేయాలని తెలిపారు. ఇందుకు మా సహకారం తప్పకుండా ఉంటుందని, రైతులు అందర్నీ ప్రకృతి వ్యవసాయంలోకి మార్చాలని కోరారు. అనంతరం ఏపీఎం రెడ్డయ్య మాట్లాడుతూ ప్రతి మహిళా సంఘం నుండి ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ కి పూర్తి సహాయ సహకారం అందిస్తామని, మా వంతు కృషి చేస్తామని తెలిపారు. పిఎండిఎస్ వల్ల ఉపయోగాలు అలాగే భూమి లేని నిరుపేద కూలీలు ప్రతి ఒక్కరు కూడా కిచెన్ గార్డెన్స్ వేసుకోవాలని అలాగే పీ ఎం డీ ఎస్ వేయడం వలన పురుగులు తెగులు, నేల గుల్లబారుట, నేల తేమను పట్టించే గుణం పెరుగుతుంది, కలుపు తగ్గుతుంది, అని వివరించారు. ఈ సందర్భంగా నేలతల్లి, వీడియో, సార్వత్రిక సూత్రాల వీడియో, పి ఎం డి ఎస్ వీడియో ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జెస్ బి. నాగరాజు, యశోదమ్మ, వి.నాగరాజు, ఎం వీ రమణ, స్వాతి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఎమ్మెస్ లు, వివోలు, ఓబిలు, ఐ సీ ఆర్ పి లు రైతులు తదితరులు పాల్గొన్నారు...

# పత్రికా రంగంపై దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

● వేంపల్లి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ● సాక్షి ఎడిటర్‌కు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సెర్చ్ చేయడాన్ని ఖండించిన జర్నలిస్టులు



**వేంపల్లి మే 09:-** సాక్షి ఎడిటర్ ఆర్.ధనుంజయరెడ్డి నివాసంపై విజయవాడ నగర సెంట్రల్ పోలీసులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా ప్రవేశించి సెర్చ్ చేయడాన్ని వైఎస్ఆర్ జిల్లా వేంపల్లి మీడియా జర్నలిస్టులు ఖండించారు.ఇది పత్రికా స్వేచ్ఛకు పూర్తి స్థాయి విఘాతంగా భావిస్తున్నామని. అవినీతి, అక్రమాలను వెలికితీయడంతోపాటు, ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించే ప్రక్రియలో భాగస్వాములవుతున్న పత్రికారంగంపై దాడిచేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టులాంటిదని తహసిల్దార్ హరినాథ్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. భవిష్యత్తులో మొత్తం మీడియాపై ఇవేదాడులు, ఇవే ఆంక్షలు, ఇలాంటి బెదిరింపులు కొనసాగే పరిస్థితిని ప్రభుత్వం తీసుకురావడం శోచనీయమని, ప్రజాస్వామ్యంలో నాల్గోవ స్తంభం అయిన మీడియా పరిరక్షణకు పత్రికా స్వేచ్ఛకు రక్షణ కల్పించాలి. ఇలాంటి చర్యలు ప్రజా స్వామ్యానికి మంచిది కాదని మేం భావిస్తున్నాం. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తల వస్తే వాటిని ఖండించడం, లేదా కోర్టు ద్వారా పరువు నష్టం దావాలు వేయటం వంటి చట్టపరమైన అవకాశాలున్నాగానీ ఎడిటర్ కుటుంబాన్ని భయ భ్రాంతులకు గురి చేసేలా ప్రవర్తించడం మంచిది కాదన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ప్రభుత్వ పెద్దలకు సాక్షి యాజమాన్యంపై ఉన్న రాజకీయ వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుని పోలీసులు సాక్షి జర్నలిస్టులపై ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు భావించాల్సి వస్తున్నదని, ఇలాంటి ధోరణి భావ్యం కాదని,సాక్షి పాత్రికేయులపై అక్రమ కేసులు బనాయించడం,సంపాదకుని ఇంటిలో సోదాలు చేయడం పాత్రికేయులను భయభ్రాంతులకు గురి చేయడానికేనని మేం భావిస్తున్నామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నామ్మనారు. తహసిల్దార్కు వినతి పత్రం అందించిన వారిలో సీనియర్ రిపోర్టర్లు మధుసూదన్ రెడ్డి, బాల మనోహర్, గఫార్, కేశవ ప్రతాప్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి,సుబ్బారెడ్డి, చిన్న దస్తగిరి రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి దివాకర్ రెడ్డి, దొంతు సతీష్ తో పాటు మరికొంతమంది జర్నలిస్టులు ఉన్నారు.

# భారత సైన్యం విజయం కోసం హెూమాలు

● గోమాతలకు శ్రీమంతం వేడుక

**మంగళగిరి మే 09:-** పెదవడ్లపూడి భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయిబాబా మందిరం గోమాత-గోశాలలో భారత సైనికుల విజయాన్ని ఆకాంక్షిస్తూ రాష్ట్ర బీజేపీ మీడియా ఇన్చార్జ్, మాజీ జడ్పీ ఛైర్మన్ పాతూరి నాగభూషణం ఆధ్వర్యంలో శుక్రవారం గోవులకు శ్రీమంతం వేడుక, గోపారాయణం పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచన, పంచగవ్య ప్రాశన, గోమాతకి పంచామృతాభిషేకం, శాంతి హెూమం, మహా పూర్ణాహుతి నిర్వహించారు. మూడు గోమాతలకు సీమంతం, దంపతీ పూజ నిర్వహించారు. గోశాల కన్వీనర్ పాతూరి శ్రీనివాసరావు, రాధిక దంపతులు పూజలు జరిపారు. మందిరం ఛైర్మన్ పాతూరి నాగభూషణం పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ పాతూరి మాట్లాడారు. పాకిస్తాన్ ఉగ్రవాదులు కాశ్మీర్లో మన యాత్రికులపై దాడి చేసి పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులపై భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రతిచర్య ద్వారా ఉగ్రవాదులకు బుద్ధి చెబితే, తిరిగి పాకిస్తాన్ మళ్లీ నేడు పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ లలో దాడులకు పాల్పడుతుందన్నారు. భారత సైన్యానికి కులమతాలు, పార్టీలకు అతీతంగా ప్రజలందరూ మద్దతుగా ఉండాలన్నారు. మన వేదాలలో గోమాతకు పవిత్రమైన స్థానం ఉందన్నారు. దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సైన్యం ఒక తాటిపై ఉండి, వారికి ఆత్మస్థైర్యం కలిగించేలా ఉండాలని గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామన్నారు. భారత సైన్యం ప్రస్తుతం విజయం సాధించిందని, మరల విజయం సాధించాలని భగవంతుడు సైన్యం కు ఆయురారోగ్యాలు కలిగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జవ్వాది అమ్మయ్య చౌదరి, జి సాంబశివరావు, వాసం శ్రీనివాసరావు, మునగాల నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు అన్నే శరత్, గడ్డిపాటి సాంబశివరావు, చల్లపల్లి కిరణ్, యేళ్ల ప్రవీణ్, జవ్వాది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.





# భారత్‌తో పెట్టుకుంటే ఉగ్రవాదులకు కాలం చెల్లినట్లే: విశ్వహిందూ పరిషత్



**ప్రొద్దుటూరు మే 09:-** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భారత సైనికులకు తామంతా వారి వెంటే ఉంటాం అంటూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని రామేశ్వరం వద్ద గల ముక్తి రామలింగేశ్వరం స్వామి దేవాలయం వద్ద నుండి గాంధీ రోడ్డు, టీబిరోడ్డు, రాజీవ్ సర్కిల్ మీదుగా జయహెూ భారత్ అనే నినాదాలతో పుట్టపర్తి సర్కిల్ వరకు ఈ ర్యాలీ సాగింది. విశ్వహిందూ పరిషత్ నాయకులు చీరాల నాగార్జున రావు, మారెళ్ళ మల్లికార్జునరావు మాట్లాడుతూ పహల్గంలో జరిగిన మారణకాండము బదులుగా మన సైనికులు పాకిస్తాన్ ఉగ్రముకల మీద దాడి చేసి 9 చోట్ల వారి స్థావరాలను ధ్వంసం చేసి ఉగ్రవాదులను మట్టు పెట్టడం జరిగిందన్నారు. ఉగ్రవాదులు తమ ఆడవారి నుదుటున బొట్టు తీసి వారి ఉసురు కొట్టుకున్నారని, అందుకనే భారత ప్రభుత్వం సింధూర అనే పేరుతో మహిళా సైనికులతోనే వారిని మట్టు పెట్టడం జరిగింది భారత శక్తి ఉగ్రముకులకు పాకిస్తాన్ సైనికులకు తెలియజేసేలా దెబ్బ కొట్టింది కానీ భారత సైనికులు మీద యుద్ధం చేతకాక భారత్లోని సామాన్య పౌరుల మీద దాడి చేసి చంపడం పిరికిపంద చర్య అని వివరించారు. కానీ భారత్ అలా చేయకుండా ఉగ్రవాదుల స్థావరాలు మీద పాకిస్తాన్ ఆర్మీ మీద దాడులు చేస్తూ విరోచితంగా విజయం విజయం సాధించిందన్నారు. ఈ విజయానికి సంఘీభావంగానే సైనికులకు మద్దతుగా ఈ ర్యాలీ నిర్వహించినట్లు వారన్నారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు నాగ ముని రెడ్డి, కాల్వ చలపతి, మార్కండేయ, మురళి, బిజెపి పట్టణ అధ్యక్షుడు వంగదార నరేంద్రరావు, భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, చలపతి, రాగల రమణయ్య, నరేష్ కుమార్ , రవితేజ,పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా పనుల వేగవంతానికి సీఎం ఆదేశం

**● నాలుగు సార్లు వర్షాలతో పనులకు ఆటంకం**



**ఉరవకొండ మే 09:-** హంద్రీనీవా పనుల వేగవంతానికి సీఎం చంద్రబాబు నాయుడు ఆ శాఖ అధికారులను ఆదేశించారు. నాలుగు సార్లు వర్షాలు కురవడంతో పనులకు కొంత మేరకు ఆటంకం కలిగిందని అధికారులు చంద్రబాబు దృష్టికి తెచ్చారు. దీంతో ఆయన నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.అనంతపురం జిల్లా, ఉరవకొండ నియోజకవర్గం, చాయాపురంలో హంద్రీనీవా సుజల స్రవంతి పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామా నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఇతర ప్రజా ప్రతి నిధులతో కలసి సీయం పరిశీలించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల గురించి ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. హంద్రీనీవా పనులపై అధికారులు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. కి.మీ మేర సాగుతున్న పనులను డ్రోన్ ద్వారా పరిశీలించారు. ప్రోగ్రామింగ్ ద్వారా రోజూ ఎంతమేర పనులు చేశారో డ్రోన్ ద్వారా పర్యవేక్షించాలని సూచించారు. నాలుగు ఏజన్సీల ద్వారా పనులు జరుగుతున్నాయని ఈ సందర్భంగా అధికారులు సీఎంకు వివరించారు. ఇటీవల నాలుగుసార్లు వర్షాలు కురవడంతో పనులకు కొంతమేర ఆటంకం ఏర్పడిందని సీయం దృష్టికి తెచ్చారు. దీనితో ఇకపై వేగంగా పనులు సాగించాలని సీఎం సూచించారు. నిర్దేశిత కాలానికి ఎట్టిపరిస్థితుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులను చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

# కార్మికుల మెడకు ఉరి తాళ్లుగా మారే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**● పల్లె కృష్ణ, సిఐటియు తాడేపల్లి మండల నాయకులు**



**తాడేపల్లి మే 09:-** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నాలుగు లేబర్ కోడ్ ల ను వెంటనే రద్దు చేయాలని, సిఐటియు తాడేపల్లి మండల నాయకులు పల్లె కృష్ణ డిమాండ్ ప్రభుత్వాన్ని చేశారు. ఎంటిఎంసి పరిధిలోని ప్రాతూరు గ్రామంలో శుక్రవారం సిఐటియు తాడేపల్లి మండల నాయకులు పల్లె కృష్ణ పారిశుద్ధ్య కార్మికులను కలిసి మే 20వ తేదీన జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి , కార్మికుల మెడకు ఉరితాళ్లను వేసేందుకు పూనుకుందని అన్నారు. కార్మిక వర్గానికి వ్యతిరేకంగా, యాజమాన్యానికి అనుకూలంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, ఆల్ ట్రేడ్ యూనియన్లు దేశవ్యాప్తంగా మే 20 సమ్మె చేస్తున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్లకు అనుకూలంగా అనేక చట్టాలు చేస్తుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ తాడేపల్లి మండల అధ్యక్షులు చొక్కా మరియదాసు, పాతూరు గ్రామ పారిశుద్ధ్య కార్మికులు కనపాల ప్రశాంత్, బండ్ల రవికుమార్, ఇసుకపల్లి నాగరాణి, ప్రాతూరు నాగేశ్వరరావు, బండ్ల హనుమంతు, ప్రాతూరు మరియమ్మ, సిద్దెల ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**ఆదోని మే 09:-** స్థానిక ఆదోనిలో సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక లోకానికి ఐఎఫ్టియు పిలుపునిస్తున్నది. ఈ సందర్భంగా సిపిఐ ఎమ్ ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి వెంకప్ప మాట్లాడుతూ బీజేపీ నాయకత్వంలోని 11 సంవత్సరాల ఎన్డీఏ ప్రభుత్వ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాల ఫలితంగా నిరుద్యోగం పెరుగుతుంది అన్నారు. కానీ ఉద్యోగాల గ్యారంటీ,నాణ్యత అమానుష స్థాయికి దిగజారింది.మరో పక్క కార్పొరేట్ కంపెనీల లాభాలు అనేక రెట్లు పెరిగాయి.దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగి పైనున్న 5 శాతం జనాభా వద్ద మొత్తం సంపదలో 70 శాతం ఉండగా,అట్టడుగున ఉన్న 50 శాతం ప్రజల వద్ద 3 శాతమే ఉన్నది.అసంఘటిత కార్మికుల వేతనాలు 2017-18తో పోల్చినపుడు 2023-24కు బాగా తగ్గాయి.ప్రపంచ ప్రజలంతా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతికిన కరోనా కాలంలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మికవర్గం బ్రిటీష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక అనుకూల చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ను అమల్లోకి తెచ్చింది. నేడు దీని అమలుకై రాష్ట్రాలకు ఆదేశాలిచ్చింది. ఇవి అమల్లోకి వస్తే ఈ కోడ్స్ వలన నిర్దేశిత కాల ఉద్యోగాల (ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్) ప్రవేశంతో ఉద్యోగ భద్రత ఉండదు. .రాష్ట్రంలో మే 20న రాష్ట్రంలోని లక్షలాది మంది సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, ఉద్యోగులు సమ్మెలో పాల్గొనాలని ఐఎఫ్టియు జయప్రదం చేయాలనీ కార్మికవర్గానికి విజ్ఞప్తి చేస్తున్నది. ఈ సమావేశంలో పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మణి, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు అఖండ,రైతు కూలి సంఘం నాయకులు సౌరప్ప, ఐఎఫ్టియు నాయకులు నారాయణ,కుమార్, తదితర ఐ ఎఫ్ టివి నాయకులు పాల్గొని సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మాట్లాడారు.




# పాక్ కాల్పుల్లో అనంత వీర జవాన్ మురళి నాయక్ వీర మరణం

**● వీరజవాన్‌కు అశృనివాళి**



**ఉరవకొండ మే 09:-** ఇండోపాక్ యుద్ధంలో వీరోచితంగా పోరాడుతూ వీర మరణం పొందిన మూడవత్ మురళీ నాయక్ మృతికి బంజారా ఫౌండేషన్ అధ్యక్షులు కమల్ సింగ్, గ్రామీణ సేవా సమితి అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు మాలపాటి శ్రీనివాసులు, జిల్లా సహచ కార్యదర్శి మీనుగ మధు బాబు తమ ప్రగాఢ సంతాపాన్ని ఓ ప్రకటన లో తెలిపారు. జన్మ భూమి కోసం ఆయన ప్రాణ త్యాగం చేశారని ఆయన సేవలు కొనియాడారు. ప్రతి వ్యక్తి లో దేశభక్తి భావనలు పెంపొందించుకోవాలన్నారు. యువతకు మురళి నాయక్ సేవలు స్ఫూర్తి దాయకం అన్నారు. శనివారం మురళి నాయక్ మృత దేహాన్ని కల్లి తండాకు తరలిస్తారని తెలిపారు. దేశం, అనంతపురం జిల్లా ఒక వీర జవాన్ ను కోల్పోయిందన్నారు. భారత్ పాకిస్తాన్ కు తగిన మూల్యం చెల్లించుకొంటుదన్నారు. సీమాంతర ఉగ్ర వాదాన్ని తుడముట్టించాలన్నారు. ఉగ్ర మూకలను తుడముట్టించాలని కోరారు గోరంట్ల మండలం, గడ్డం తండా పంచాయితి చెందిన కల్లి తండా నివాసికి బంజారా ఫౌండేషన్ ఛైర్మన్ కమల్ సింగ్ రాథోడ్ అశృనివాళి ఘూటించారు ఇండియన్ ఆర్మీలో చేరి గత ఐదు సం. గా సేవలు చేస్తున్న మురళీ నాయక్ గారికి పాకిస్తాన్ యుద్ధం చేయడానికి అయన అన్నివిధాలా యోగ్యుడు అని భావించి ఆయనను ఎన్నుకున్నారు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచితంగా పోరాడి ప్రాణాలను వదిలిన అందరి గుండెల్లో దేవుడిగా నిలిచారాని తెలిపారు. అయన సేవలు దేశాన్ని అంకితం చేసిన మహా పోరాట యోధుడని అయన సేవలను పునస్మరణం చేసుకున్నారు.

# పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ కాలువల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయండి: కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి మే 09:-** నగరంలో పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను, అఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. నగరంలోని కొర్లగుంట ఆరోగ్య ఫార్మసీ వద్ద, కరకంబాడి మార్గంలోని సిపిఆర్ అపార్ట్మెంట్ వద్ద, రామానుజ కూడలి నుండి శంకరంబాడి కూడలి వరకు పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులను స్మార్ట్ సిటీ ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, ఆప్కాన్స్ సంస్థ ప్రతినిధులతో కలసి శు క్రవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ కాలువల వలన ప్రజలకు, వాహన చోదకులకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. అధికారులు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు సమన్వయం చేసుకుని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. అలాగే గరుడ వారధి డివైడర్ల మధ్యలో ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్తవి నాటాలని, అలాగే పూల మొక్కలు కూడా ఎక్కువగా నాటి సుందరంగా ఉండేలా చూడాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, డి.ఈ.లు రాజు, ఏసిపి లు బాలాజి, మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, ఆప్కన్స్, ఏఈకాం ప్రతినిధులు, తదితరులు ఉన్నారు

# సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా నిరంతరం ఉండాలి: కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి మే 09:-** గంగ జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గంగ జాతర సందర్భంగా ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం వివిధ శాఖల అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గంగ జాతరను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. 12 వ తేదీ సాయంత్రం నుండి 14 వ తేదీ ఉదయం వరకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేశామని అన్నారు. గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భక్తులు పొంగళ్ళు పెట్టుకునేందుకు మార్కెట్ లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. భక్తులు అందరూ ప్రశాంతంగా వచ్చి అమ్మవారిని దర్శించుకుని వెళ్ళాలని అన్నారు. వృద్ధులు, వికలాంగులు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ట్రాఫిక్ పోలీసులు కూడా వాహనాలు లోనికి రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, డీఎస్పీ లు భక్తవత్సలం, రామకృష్ణ ఆచారి, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఆలయ ఈవో జయకుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసీపీ బాలాజి, తదితరులు ఉన్నారు.

# గర్భిణీ మహిళలకు ఆహారము పంపిణి



**అంబేద్కర్ కోనసీమ మే 09:-** అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం మండలం ప్రభుత్వఆసుపత్రి నందు శుక్రవారం వేణి ఫౌండేషన్ చైర్మన్ నల్లా గంగా ఈశ్వరావు రాధ కృష్ణ పణి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మాతృత్వ యోజనకార్యక్రమం లో బాగముగా ప్రతి నెల 9వ సుమారు 200 మంది గర్భిణీ మహిళలకు డా, శీరిస యం డి వో కె వి ప్రసాద్ యం పి పి మతి జి నాగ లక్ష్మి శ్రీనివాస్ కాపు నాయకులు కల్వకొనను తాతజి నల్లా పెద్ద కాపు అంబేద్కర్ రిపబ్లిక్ పార్టీ పి గన్నవరం రాజోలు అసెంబ్లీ సెక్రటరీ గోదావరి పార్టీ అధినేత డా, నేలపూడి రామకృష్ణ టి సారధి టి స్వామి నాయుడు టి సుబ్బారావు వాకర్ ప్రెసిడెంట్ వేణి ఫౌండేషన్ ప్రతి నిధులు ఏ రాజా రావు కె వెంకట్ జె ప్రసాద్ కె సూరిబాబు తదితరులు పాల్గొన్నారు



# కిషోరీ బాలికలకు పోషకాలపై అవగాహన కార్యక్రమం

**ప్రొద్దుటూరు మే 09:-** ప్రొద్దుటూరు అర్బన్ దస్తగిరిపేట సెక్బార్ ఫరిదిలో శుక్రవారం నడింపల్లి -2 సచివాలయం లోని అంగన్ వాడి సెంటర్ నందు వార్డు స్థాయి కిశోర బాలికల వికాసం వేసవి శిక్షణా కార్యక్రమంలో భాగంగా నా పోషణ అవసరాల కార్యక్రమం సూపర్వైజర్ నాగేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ హైమావతి విచ్చేసి మాట్లాడుతూ పోషణ అంటే ఏమిటి, మనం తినే ఆహారం నుంది పోషకాలు ఎలా పొందాలి, ఆహర సమూహాల గురించి, స్థూల, సూక్ష్మ పోషకాలు మనకు ఎక్కడ లభిస్తాయని వివరించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్ వైజర్ నాగేశ్వరి, ఏఎన్ఎం పద్మావతమ్మ, సచివాలయం ఎం. ఎస్. కె లు శైలజ, సురేఖ, అంగనవాడీ టీచర్లు సరస్వతి, లక్ష్మీ నారాయణమ్మ, శారద, జయలక్ష్మి కిషోరీ బాలికలు పాల్గొన్నారు.

# ఘనంగా మంగంపేట మాజీ సర్పంచ్ చౌడవరం శంకరయ్య ద్వితీయ వర్ధంతి

**- ఘన నివాళులర్పించిన కుటుంబ సభ్యులు సిపిఐ నాయకులు**



**ఓబులవారిపల్లి మే 09 :-** ప్రముఖ రాజకీయవేత్త కార్మిక నాయకులు మంగపేట మాజీ సర్పంచ్ కామ్రేడ్ చౌడవరం శంకరయ్య ద్వితీయ వర్ధంతి ని పురస్కరించుకొని శుక్రవారం మంగంపేట కడప చెన్నై హైవే పక్కన ఉన్న ఆయన స్మృతి వనంలో ఆయన సమాధి వద్ద కుటుంబ సభ్యులు రామకృష్ణ శంకరయ్య కిరణ్ బాబులు పలువురు సిపిఐ నాయకులు పార్టీలకతీతంగా పెద్దలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మాట్లాడుతూ శంకరయ్య లేకపోయినా ఆయన ఆశయాలు ముందుకు సాగా లని మంచికి మానవత్వానికి పేరుగాంచిన కామ్రేడ్ శంకరయ్య దళితుల ఆణిముత్యం అని పలువురు ప్రశంసించారు అంతేకా కుండా ఆయన సమాధి వద్ద కార్మిక నాయకులు పలువురు పెద్దలు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు

# రాయల్ చెరువు ప్రభుత్వ ఆసుపత్రిలో పీ.ఎం.ఎస్.ఎం.ఏ. కార్యక్రమం

**యాడికి, మే 09:-** యాడికి మండలంలో వైద్యులు దేవరాజన్ ఆధ్వర్యంలో పి.ఎం. ఎస్.ఎం .ఏ. కార్యక్రమం ప్రారంభించబడింది.ఈ కార్యక్రమం లో 32 మంది హై రిస్క్ గర్భ వ తులు వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించు కున్నారు ఎండాకాలం కావున ఉదయం 11.నుండి 4 గంటలవరకు తోట పనులకు బయటి పనులకు గర్భవ తు లు వెల్ల రాదని ప్రతి రోజు 6 లీటర్ ల మంచినీరు త్రాగవలేను వ్యక్తిగత పరిశుభ్రత , పరిసరాల పరిశుభ్రత పాటించ వలెనని, మంచి పోషక పదార్థాలు తీసుకొనవలెనని , ఆరోగ్య సమస్యలు ఉంటే ఆసుపత్రినకు రావలె నని ,కాన్పు ప్రభుత్వ ఆసుపత్రి లోనే కా వలెనని ఆరోగ్య పర్యవేక్షకులు షబ్బీర్ తెలిపినారు. మధ్యానం భోజన ఏర్పాటు .రంజిత్ కుమార్ చేసినారు . ఈ కార్యక్రమం లో సరోజమ్మ ఎం.పి.హెచ్.ఎ.వైద్యులు అప్పయ్య, సబితా రాణి. ఎం.పి. హెచ్.ఎ ,రజని సుజాత,రంగమ్మ రామలక్ష్మి , సాయి లత టెక్నీషియన్ ఆశాలు పాల్గొన్నారు.






# భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు

**● ఐపిఎల్‌ను నిరవధికంగా వాయిదా వేసిన బిసిసిఐ**

**న్యూఢిల్లీ,మే9:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025 సీజన్‌ను బీసీసీఐ నిరవధికంగా వాయిదా వేసింది ఇండో-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకుంది. భారత్-పాకిస్థాన్ యుద్ధం అంతకంతకూ ముదురుతుండటంతో ఐపీఎల్-2025ను కొనసాగిస్తారా.. లేదా.. అనే అనుమానాలు నెలకొన్నాయి. భద్రతా కారణాల రీత్యా నిన్న ఢిల్లీ క్యాపిటల్స్-పంజాబ్ కింగ్స్ మధ్య ధర్మశాలలో జరగాల్సిన మ్యాచ్‌ను బీసీసీఐ రద్దు చేసింది. దీంతో పూర్తి సీజన్‌ను నిలిపివేస్తారా అనే అనుమానాలు మొదలయ్యాయి. అందుకు తగ్గట్లే శుక్రవారం మీటింగ్ తర్వాత ఐపీఎల్-2025ను నిరవధికంగా వాయిదా వేసింది. మిగతా మ్యాచులు జరుగుతాయా.. లేదా అనేది స్పష్టత ఇవ్వలేదు. నిరవధికంగా వాయిదా వేస్తున్నామని చెప్పడంతో ఇక ఈ సీజన్ క్లోజ్ అయినట్లేనని విశ్లేషకులు అంటున్నారు. ఈ విషయంలో బీసీసీఐ మరింత స్పష్టత ఇస్తుందేమో చూడాలి. యుద్ధ పరిస్థితులు చల్లబడ్డాక టోర్నీ నిర్వహణ విషయంలో తమ నిర్ణయాన్ని బోర్డు పెద్దలు మార్చుకుంటారా అనేది చెప్పలేం.

# క్రికెట్ స్టేడియంపై భారత్ డ్రోన్ దాడి..

**● దెబ్బకు పాక్ లీగ్ మ్యాచ్‌లు తరలింపు**

భారత్, పాకిస్థాన్ మధ్య ఏర్పడిన యుద్ధంతో క్రికెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతోంది. భారత్‌లో జరుగుతున్న ఐపీఎల్‌తోపాటు పాకిస్థాన్‌లో జరుగుతున్న పీఎస్‌-ఎల్‌పై తీవ్ర ప్రభావం పడుతోంది. భారత్ చేస్తున్న దాడులతో పాకిస్థాన్ గజగజ వణుకుతుండగా.. క్రికెటర్లకు కూడా అదే పరిస్థితి ఎదురైంది. భారత్ చేస్తున్న దాడుల్లో పాక్‌లోని ప్రముఖ స్టేడియంపై కూడా తీవ్ర ప్రభావం పడింది. ఆ స్టేడియంపై భారతదేశం ప్రయోగించిన డ్రోన్ పడడంతో క్రికెటర్లు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకున్నారు. భారత్ దెబ్బకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు వెంటనే మ్యాచ్‌లన్నింటిని ఇతర నగరానికి తరలించింది. ఆ వార్త వివరాలు ఇలా ఉన్నాయి. పాకిస్థాన్‌లో ఉన్న స్టేడియాల్లో రావల్పిండి ప్రధానమైనది. అక్కడ పాకిస్థాన్ సూపర్ లీగ్ ప్రస్తుతం జరుగుతోంది. ఈ లీగ్ మ్యాచ్‌ల్లో భాగంగా రావల్పిండి స్టేడియంలో కూడా మ్యాచ్‌లు జరుగుతున్నాయి. ఇదే స్టేడియంలో గురువారం పెషవర్ జల్మీ, కరాచీ కింగ్స్ మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. కానీ భారత్‌తో నెలకొ న్న యుద్ధ వాతావరణంతో ఈ స్టేడియంలో మ్యాచ్‌పై సందిగ్ధం ఏర్పడింది. ఇదే క్రమంలో ఆ స్టేడియంపై భారతదేశం డ్రోన్‌ను ప్రయోగించింది. దీంతో జరగాల్సిన ఆ మ్యాచ్ అర్ధంతరంగా ఆగిపోయింది. భారత్ చేసిన దాడిపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు దిగ్భ్రాంతికి గురయ్యింది. క్రీడాకారుల క్షేమం దృష్ట్యా పీఎస్ఎల్ మ్యాచ్‌లన్నింటిని రావల్పిండి నుంచి కరాచీకి తరలించారు. జరగాల్సిన 10 మ్యాచ్‌లు అక్కడకు తరలించారని తెలుస్తోంది. భారతదేశంలో కూడా యుద్ధ ప్రభావం తీవ్రంగా ఉంది. సరిహద్దు ప్రాంతాల్లో భీకర వాతావరణం ఉన్న నేపథ్యంలో ఐపీఎల్ మ్యాచ్‌లపై సందిగ్ధం నెలకొంది. మే 11వ తేదీన ఐపీఎల్‌లో భాగంగా జరగాల్సిన ముంబై ఇండియన్స్, పంజాబ్ కింగ్స్ మ్యాచ్ ధర్మశాలలో కాకుండా అహ్మదాబాద్‌కు తరలించారు. ప్రస్తుతం యుద్ధం నేపథ్యంలో ధర్మశాలలో తీవ్ర ఆంక్షలు అమల్లో ఉన్నాయి. గగనతలం మూసివేయడంతో అక్కడకు క్రికెటర్లు వెళ్లలేని పరిస్థితి. అంతేకాకుండా పాక్ నుంచి దాడులు జరిగే అవకాశం ఉండడంతో ఆ మ్యాచ్‌ను అహ్మద్‌బాద్‌కు పంపించారు.

# ఇన్‌స్టాగ్రామ్‌లో భారత సైన్యానికి మద్దతుగా కోహ్లీ పోస్ట్



టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఇండియన్ ఆర్మీ గురించి ఇన్‌స్టాగ్రామ్‌లో ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. ప్రస్తుతం భారత్, పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు, దాడి ప్రతిదాడుల మధ్య కోహ్లీ ఈ పోస్ట్ చేయడం ఆసక్తికరంగా మారింది. "ఈ క్లిష్ట సమయాల్లో మన దేశాన్ని తీవ్రంగా రక్షించినందుకు మన సాయుధ దళాలకు మేం సంఘీభావం తెలియజేస్తున్నాం. వారికి నా సెల్యూట్. మన వీరుల అచంచల ధైర్యసాహసాలకు, మన గొప్ప దేశం కోసం వారు, వారి కుటుంబాలు చేసే త్యాగాలకు హృదయపూర్వక కృతజ్ఞతకు మేం ఎప్పటికీ రుణపడి ఉంటాం. జై హింద్" అంటూ కోహ్లీ ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టాడు. అంతకంటే ముందు రోహిత్ శర్మ సైతం ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. ఇలా భారత క్రికెటర్లు మన దేశ సైనికులకు నైతిక మద్దతు ఇవ్వడం వారిలో మరింత ఆత్మవిశ్వాసం పెంచుతుందని నెటిజన్లు అంటున్నారు.ఇకపోతే ఐపీఎల్ 2025ను బీసీసీఐ వారం రోజుల పాటు వాయిదా వేసింది. అయితే వారం తర్వాత అయినా మ్యాచ్‌లు తిరిగి ప్రారంభిస్తారా అనే విషయంపై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. ఒక వేళ భారత్, పాక్ మధ్య ఈ యుద్ధ వాతావరణం తగ్గుముఖం పడితే మ్యాచ్‌లు తిరిగి నిర్వహించే ఛాన్స్ ఉంది. ఒక వేళ అలా జరగకపోతే.. తిగిరి ఆగస్టులో మిగిలిన ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహించే ఆలోచనలో బీసీసీఐ ఉంది. ప్రస్తుతం ఐపీఎల్ 18వ సీజన్‌లో 12 లీగ్ మ్యాచ్‌లు, నాలుగు ప్లేఆఫ్ మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. సీజన్ చివరిలో %ఖ్రూా% మ్యాచ్‌లు షెడ్యూల్ చేసిన వేదికలు ధర్మశాల, అహ్మదాబాద్, జైపూర్ సరిహద్దుకు దగ్గరగా ఉన్నాయి. దీంతో ఐపీఎల్‌ను ప్రస్తుతానికి నిలిపివేయడమే మంచిదని బీసీసీఐ భావించింది.అయితే.. ఆగస్టులో తిరిగి మ్యాచ్‌లు నిర్వహించాలని బీసీసీఐ సూచన ప్రాయంగా అనుకున్నప్పటికీ.. దానికి ఇంకా మూడు నెలలకు పైగా సమయం మిగిలి ఉన్నందున, మ్యాచ్‌ల షెడ్యూల్, వేదికలను తరువాత పరిశీలించనున్నారు. ఆ తర్వాత ఆగస్టు-సెప్టెంబర్‌లో ఆసియా కప్ జరగాల్సి ఉంది. కానీ పెరుగుతున్న సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో బంగ్లాతో సిరీస్, ఆసియా కప్ రెండు రద్దు అయ్యే అవకాశం ఉంది. దీంతో ఆ టైమ్‌లో ఐపీఎల్‌లోని మిగిలిన మ్యాచ్‌లు నిర్వహించాలని బీసీసీఐ భావిస్తోంది. ఆ మ్యాచ్‌లను కూడా దక్షిణాది రాష్ట్రాల్లో చెన్నై, హైదరాబాద్, తిరువనంతపురం, బెంగళూరు వేదికల్లోనే మిగిలిన మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది.

# రోహిత్ రిటైర్మెంట్‌పై మౌనం వీడిన బీసీసీఐ!



టెస్ట్ క్రికెట్ నుండి రోహిత్ శర్మ ఆకస్మిక పదవీ విరమణపై బీసీసీఐ స్పష్టత ఇచ్చింది. జూన్ 20న ఇంగ్లాండ్‌లో ప్రారంభమయ్యే ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌కు ముందు రోహిత్ తన రిటైర్మెంట్ ప్రకటించగా, ఇది పూర్తిగా అతని వ్యక్తిగత నిర్ణయమేనని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వెల్లడించారు. బోర్డు ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆటగాళ్లు తమ భవిష్యత్‌ను నిర్ణయించుకునే స్వేచ్ఛను కలిగి ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. రోహిత్ టెస్ట్ కెరీర్‌గురించి మాట్లాడుతూనే శుక్లా, అతని సహకారం అపారమైనదని కొనియాడారు. వన్డేలు ఇంకా కొనసాగించనున్న రోహిత్, భారత క్రికెట్‌కు తన అనుభవాన్ని అందించగలడని ఆశాభావం వ్యక్తం చేశారు.రోహిత్ శర్మ తన టెస్ట్ కెరీర్‌లో మిశ్రమ ఫలితాలు సాధించాడు. 67 టెస్టుల్లో అతను కొన్ని అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడినా, అవి స్థిరంగా కొనసాగలేకపోయాయి. ముంబై దేశీ క్రికెట్‌లో అద్భుత శతకాలు సాధించిన రోహిత్, అంతర్జాతీయంగా 2007లో అరంగేట్రం చేసినా టెస్ట్ కెప్టెన్‌గా 2013లో మాత్రమే అవకాశం లభించింది. ఆ తర్వాత కూడా టెస్ట్ ఫార్మాట్‌లో తన స్థానం నెమ్మదిగా స్థిరపరిచాడు. దేశీయ మైదానాల్లో రోహిత్ అసాధారణ ఆటతీరు కనబర్చినా, విదేశాల్లో అస్థిరత అతని కెరీర్‌ను వెంటాడింది. విశ్వవ్యాప్తంగా ఉన్న అభిమానులను తన అస్థిర ఆటతీరుతో నిరాశపరిచిన సందర్భాలు కూడా చాలానే ఉన్నాయి. కానీ, అతని సాంకేతిక నైపుణ్యం, శాంతమైన మనస్తత్వం, 'హిట్‌మ్యాన్'గా గెలుచుకున్న గౌరవం అతనిని చరిత్రలో ఒక ప్రత్యేక స్థానంలో నిలబెడతాయి.రోహిత్ రిటైర్మెంట్ తర్వాత, భారత టెస్ట్ కెప్టెన్సీ బాధ్యత ఎవరు తీసుకుంటారన్నది ఇప్పుడు ఆసక్తికరమైన అంశంగా మారింది. జస్ప్రీత్ బుమ్రా, కెఎల్ రాహుల్, శుభ్మాన్ గిల్ వంటి ఆటగాళ్లు కెప్టెన్సీ రేసులో ఉన్నారని తెలుస్తున్నా, ఇది పూర్తిగా సెలక్షన్ కమిటీ పరిధిలోనిదేనని శుక్లా స్పష్టం చేశారు. ఊహాగానాలకు ఆస్కారం లేదని ఆయన సూచించారు. రోహిత్ శర్మ తన టెస్ట్ కెరీర్‌తో భారత క్రికెట్‌కు అందించిన సేవలు, అతని ఆటలోని మేధస్సు, నాయకత్వ నైపుణ్యం సుదీర్ఘకాలం పాటు అభిమానుల మదిలో నిలిచిపోతాయి. అతను చూసిన ఎత్తులు, తట్టుకున్న దిగువలు, ఇవన్నీ కలిపి ఒక ఆత్మవిశ్వాసమైన ఆటగాడి పూర్తి చిత్రం తయారవుతుంది.

# అరుణ్ జైట్లీ స్టేడియానికి బాంబు బెదిరింపులు

భారత్, పాక్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దాయాది దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న తరుణంలో ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపింది. ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్కు శుక్రవారం ఉదయం అరుణ్ జైట్లీ స్టేడియాన్ని బాంబులు పెట్టి పేల్చివేస్తామని బెదిరింపు ఈ-మెయిల్ వచ్చింది. దేశ రాజధానిలోని ఈ స్టేడియం ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీకి ఇది హోంగ్రౌండ్. ఐపీఎల్ టోర్నమెంట్‌ను ఒక వారం పాటు నిలిపివేయడానికి ముందు ఉన్న షెడ్యూల్ ప్రకారం.. మే 11న ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య జరగనున్న ఐపీఎల్ 2025 మ్యాచ్ కు ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది.డీడీసీఏ ఉన్నతాధికారి ఒకరు దీనిని ధ్రువీకరించారు. దీని గురించి ఢిల్లీ పోలీసులకు సమాచారం అందించామని ఆయన చెప్పారు. ఉదయం బెదిరింపు మెయిల్ రావడంతో ఢిల్లీ పోలీసులను సంప్రదించామని.. వారు స్టేడియాన్ని తనిఖీ చేశారని కూడా వెల్లడించారు. భారత్ అంతటా పాకిస్థాన్ కు విధేయులైన స్లీపర్ సెల్స్ ఉన్నాయని.. ఆపరేషన్ సిందూర్ కోసం వాటి యాక్టివేట్ చేస్తామని బెదిరింపు ఈ-మెయిల్‌లో ఉంది.ఇదిలా ఉండగా.. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా భారత్ తీసుకున్న సైనిక చర్య తర్వాత జాతీయ భద్రతా సమస్యలను పేర్కొంటూ బీసీసీఐ శుక్రవారం అధికారికంగా ఐపీఎల్‌ను వారం పాటు నిలిపివేసింది. ధర్మశాలలో జరిగిన పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్‌కు వైమానిక దాడి అంతరాయం కలిగించిన ఒక రోజు తర్వాత ఈ నిర్ణయం వచ్చింది. ఐపీఎల్ ఇప్పుడు ఒక వారం పాటు వాయిదా పడింది. పరిస్థితిని బట్టి ఐపీఎల్ కొత్త షెడ్యూల్ ప్రకటించబడుతుంది. సరిహద్దులో ఉద్రిక్తత ఒక వారం కంటే ఎక్కువ కాలం కొనసాగితే.. జూన్ మొదటి వారంలో టీమిండియా ఇంగ్లాండ్ లో పర్యటించాల్సి ఉన్నందున బీసీసీఐ దానిని చాలా కాలం పాటు వాయిదా వేయాల్సి ఉంటుంది. ఆ పరిస్థితి ఏర్పడితే బోర్డు దృష్టి ఆగస్టు-సెప్టెంబర్ విండోపై ఉంటుంది.



# ఫేక్ న్యూస్ స్ప్రెడ్ చేయకండి..!

**● భారత్-పాక్ దాడులపై రోహిత్ శర్మ**

భారత్ పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్ని విషయం తెలిసిందే. ఒక రకంగా రెండు దేశాల మధ్య అనధికారిక యుద్ధం మొదలైందని నిపుణులు అంటున్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ ఆపరేషన్ సిందూర్ పేరిట దాడులు చేపట్టింది. దీనికి ప్రతీకారంగా పాకిస్థాన్ జమ్మూ కశ్మీర్‌తో పాటు పలు ప్రాంతాలపై దాడికి యత్నించింది. కానీ, వాటిని భారత్ తిప్పికొట్టింది. ఆ తర్వాత భారత్ పాక్‌పై దాడి చేసినట్లు ఇప్పటి వరకు సమాచారం అందుతోంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియాలో పలు వీడియోలు వైరల్ అవుతున్నాయి. వాటిలో 90 శాతం ఫేక్ వీడియోలు, ఏఐ జనరేటెడ్ వీడియోలు అంటూ కొంతమంది ఫ్యాక్ట్ చేసి నిరూపిస్తున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో టీమిండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. ఫేక్ వీడియోలతో పాటు, పాకిస్థాన్ దాడులను తిప్పికొడుతూ, పాక్‌పై దాడి చేస్తున్న సాయుధ దళాల గురించి కూడా రోహిత్ ఎక్స్ వేదికగా స్పందించాడు. "గడిచే ప్రతి క్షణం, తీసుకునే ప్రతి నిర్ణయంతో నేను మన భారత సైన్యం, భారత వైమానిక దళం, భారత నావికాదళం పట్ల చాలా గర్వంగా ఉన్నాను. మన యోధులు మన దేశ గౌరవానికి అండగా నిలుస్తున్నారు.

# భారత సైన్యం నుంచి ధోనీకి పిలుపు!

**● రక్షణ మంత్రిత్వ శాఖ గెజిట్ జారీ**



పాకిస్థాన్‌తో యుద్ధం నేపథ్యంలో భారత సైన్యానికి సాయం అందించాలంటూ ప్రాదేశిక సైన్యానికి పిలుపు అందింది. ఈ మేరకు రక్షణ మంత్రిత్వ శాఖ గెజిట్ జారీ చేసింది. ప్రాదేశిక సైన్యం సేవలను ఉపయోగించుకునేందుకు భారత సైనిక అధ్యక్షుడికి పూర్తి అధికారం ఉందని చెప్పింది. సైన్యానికి అనుబంధంగా ఉంటూ ప్రాదేశిక సైన్యం చేయూత అందించనుంది.గతంలో కూడా సైన్యానికి ప్రాదేశిక సైనిక వర్గం సేవలు అందించింది. ఇప్పుడు కూడా సేవలు అందించబోతుంది. ఆపరేషన్ పరాక్రమ్, కార్గిల్ యుద్ధ సమయంలోనూ ప్రాదేశిక సైన్యం.. భారత సైనిక దళానికి సేవలు అందించింది. ఈ ప్రాదేశిక సైన్యంలో చాలా మంది ప్రముఖులు ఉన్నారు. లెఫ్టినెంట్ కల్నల్ హోదాలో టీమిండియా మాజీ కెప్టెన్‌లు మహేంద్ర సింగ్ ధోనీ, కపిల్ దేవ్ ఉండగా.. మాజీ కేంద్ర మంత్రి సచిన్ పైలెట్ కూడా ప్రాదేశిక సైన్యంలో కెప్టెన్ హోదాలో కొనసాగుతున్నారు. ప్రాదేశిక సైన్యం అనేది స్వచ్ఛంద పౌరులతో కూడిన సైనిక సంస్థ, వీరు దేశానికి అవసరమైనప్పుడు సేవ చేయడానికి శిక్షణ పొందుతారు.మహేంద్ర సింగ్ ధోనీకి 2011లో భారత ప్రాదేశిక సైన్యం గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదాను ప్రదానం చేసింది. ఇది క్రికెట్‌కు చేసిన సేవలకు గుర్తింపుగా దక్కింది. ధోనీ పారాట్రూపర్ శిక్షణ కూడా తీసుకున్నాడు. ఆ ట్రైనింగ్‌లో అర్హత కూడా సాధించాడు. 2019 వన్డే ప్రపంచకప్ పరాజయం అనంతరం.. ధోనీ తన బెటాలియన్‌తో కలిసి కాశ్మీర్ లోయలో దాదాపు 15 రోజుల పాటు పెట్రోలింగ్, గార్డ్, పోస్ట్ డ్యూటీ వంటి విధుల్లో పాల్గొన్నాడు. ఇది అతని అభ్యర్థన మేరకు ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ అనుమతి ఇచ్చింది.ప్రాదేశిక సైన్యంలో ధోనీ గౌరవ హోదాలో ఉన్నందున, అవసరమైతే అతన్ని కూడా విధులకు పిలిచే అవకాశం ఉంది. కానీ ప్రత్యేకంగా ధోనీకి భారత సైన్యం నుంచి ఎలాంటి పిలుపు రాలేదు. ధోనీ తరహాలోనే క్రికెట్‌కు చేసిన సేవలకు గుర్తింపుగా కపిల్ దేవ్‌కు కూడా భారత ప్రాదేశిక సైన్యంలో గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదా దక్కింది. మాజీ కేంద్ర మంత్రి సచిన్ పైలెట్..



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అట్లీ-బన్నీ మూవీలో మరో కొత్త పేరు

**• శ్రీనిధిశెట్టి హీరోయిన్ అంటూ వార్తలు**

తమిళ దర్శకుడు అట్లీతో అల్లు అర్జున్ 22వ చిత్రం లాక్ అయిన విషయం తెలిసిందే. సన్ పిక్చర్స్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని, భారీ బడ్జెట్‌తో హై వీఎఫ్ఎక్స్ టెక్నాలజీని వాడుకుంటూ ఊహించని విధంగా తెరకెక్కించబోతున్నారు. అయితే ఇలాంటి సినిమాలో హీరోయిన్‌ని సెలక్ట్ చేయడం అంటే ఛాలెంజింగ్ అనే చెప్పాలి. అందుకే ఇప్పటి వరకు ఈ సినిమాలో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారని ప్రచారం జరుగుతుంది. ఇందులో భాగంగా చాలా మంది బ్యూటీల పేర్లు తెరపైకి వచ్చాయి. దీపికా పదుకొనే, శ్రద్ధా కపూర్, జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, అనన్య పాండే, సమంత పేర్లు తెరపైకి రాగా. వీళ్లలో ముగ్గురు భాములు ఎవరు అవుతారన్నది ఆసక్తికరంగా మారింది. కానీ అందరూ ఎక్కువగా సామ్‌కే ఓటేశారు కానీ. తన 'శుభం' మూవీ ప్రమోషన్స్ దీని పై క్లారిటీ ఇచ్చింది. తాజాగా కన్నడ బ్యూటీ- శ్రీనిధి శెట్టి పేరు తెరపైకి వస్తుంది. ఇందులో అల్లు అర్జుకి మెయిన్ లీడ్ గా ఈ భామనే



తీసుకుంటున్నారనే కొత్త వార్తలు వెలుగులోకి వచ్చాయి. అట్లీ రాసిన పాత్రకు శ్రీనిధి పర్ఫెక్ట్‌గా సెట్ అవుతుందని అందుకే తొలి అవకాశం ఆమెకే ఇస్తున్నట్లు- కోలీవుడ్ టాక్. ఇక రీసెంట్ గా 'హిట్ 3'లో ఈ అమ్మడు యాక్టింగ్ కు మంచి మార్కులు పడగా, గ్లామర్ పరంగా కూడా బాగానే ఆకట్టుకుంది. మరి బన్నీ మూవీలో ఈ శ్రీనిధి శెట్టి.. ఎంతవరకు నిజమో తెలియాల్సి ఉంది.




# సరిహద్దుల్లో ఉద్రిక్తతలు

**• థగ్‌లైఫ్ ఆడియో రిలీజ్ ప్రోగ్రామ్ రద్దు**

కమల్‌హాసన్ హీరోగా మణిరత్నం దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'థగ్ లైఫ్' భారీ తారాగణంతో పాన్ ఇండియా స్థాయిలో సిద్ధమవుతోంది. జూన్‌లో ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో ఈ నెలలో భారీస్థాయిలో ఆడియో విడుదల కార్యక్రమాన్ని నిర్వహించాలని టీమ్ భావించింది. ఈవెంట్ కోసం మే 16న ముహూర్తం కూడా ఫిక్స్ చేసింది. కానీ, ప్రస్తుతం దేశ సరిహద్దుల్లో ఏర్పడిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకున్న టీమ్ ఆడియో రిలీజ్‌ను క్యాన్సిల్ చేసింది. త్వరలోనే కొత్త ఆడియో రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని తెలిపింది. దేశ సరిహద్దుల్లో ఏర్పడిన పరిస్థితుల రీత్యా మే 16న జరగనున్న 'థగ్ లైఫ్' ఆడియో రిలీజ్‌ను వాయిదా వేయాలని మేము భావిస్తున్నాం. మన మాతృభూమి పరిరక్షణలో సైనికులు ఎంతగానో పోరాడుతోన్న వేళ ఇది వేడుకలకు సమయం కాదని నమ్ముతున్నాం. సైనికులకు మా మద్దతు తెలియ జేస్తున్నాం. దేశ పౌరులుగా ఇది మా బాధ్యతని కమల్‌హాసన్ ప్రకటన విడుదల చేశారు. ఈవెంట్‌కు సంబంధించి కొత్త డేట్‌ను త్వరలోనే ప్రకటిస్తామని ఆయన చెప్పారు. నాయకన్' (1987) లాంటి హిట్ తర్వాత కమల్ – మణిరత్నం కాంబినేషన్‌లో వస్తోన్న చిత్రమిది. గ్యాంగ్‌స్టర్, యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా ఇది సిద్ధమవుతోంది. త్రిష, శింబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కమల్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు-కున్నాయి. జూన్ 5న ఈ సినిమా విడుదల

# మావారికి నేను హీరోయిన్ అని తెలీదు



**• అసలు విషయం చెప్పిన నటి అమలాపాల్**

కొంతమంది హీరోయిన్లు తక్కువ సినిమాలే చేసిన కూడా ప్రేక్షకుల్లో బాగా గుర్తుండి పోతారు. అందులో మలయాళం కుట్టి అమలాపాల్ ఒకరు. తెలుగులో అల్లు అర్జున్ తో 'ఇద్దరమ్మాయిలతో', రామ్‌చరణ్ 'నాయక్' , నాగ చైతన్యతో 'బెజవాడ', నాని 'జెండాపై కపిరాజు' వంటి మంచి సినిమాలతో పేరు తెచ్చుకున్న ఈ అమ్మడు, ఎందుకనో ఆ తర్వాత సరైన అవకాశాలు లేక తెలుగుకు దూరమైంది. అప్పటివరకు డీసెంట్ చిత్రాలే చేసుకుంటూ వచ్చిన అమ్మడు ఆ తర్వాత తన స్టైల్‌ను పూర్తిగా మార్చేసి, బోల్డ్ సినిమాలు చేయడం ప్రారంభించింది. ఈ క్రమంలో 'ఆమె' అనే సినిమాలో నగ్నంగా కూడా నటించి అందరికీ షాక్ ఇచ్చింది. అదే వరుసలో వెబ్ సీరిస్‌లు చేస్తూ లిప్‌లాక్‌లతోనూ రెచ్చి పోయింది. ఇక కెరీర్ విషయం పక్కన పెడితే.. 2014లో తమిళ దర్శకుడు ఎల్. విజయ్‌ను ప్రేమించి వివాహం చేసుకున్న అమల పాల్ 2017లో విడాకులు తీసుకుని సింగిల్‌గానే ఉంది. తర్వాత చాలా కాలం ఒంటరిగా ఉన్న అమాలాపాల్ తన పుట్టినరోజు వేడుకలో, ఓ స్నేహితుడు ప్రపోజ్ చేయగా ఆమె ఓకే చెబుతూ.. అతనిని ముద్దులతో ముంచేసింది. అది జరిగిన వారం రోజులలోపే వివాహం కూడా చేసుకుని ఒక్కటయ్యారు. వెంటనే గుడ్ న్యూస్ కూడా చెప్పిన ఈ అమ్మడు పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే తాజాగా ఒక అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న అమలాపాల్ తన భర్త కు సంబంధించిన విషయాలు మీడియాతో పంచుకుంది. ఆమె మాట్లాడుతూ.. ' మేము ఇద్దరం గోవాలో కలిశాం. జగత్ గుజరాతీ అయినప్పటికీ అక్కడే ఉంటున్నారు. నేను కేవలం కేరళకు చెందిన అమ్మాయినని మాత్రమే అని అతనికి చెప్పాను. అతను ఎక్కువగా దక్షిణాది సినిమాలు చూడడు. నేను నటినని కూడా అతనికి చెప్పలేదు. కేవలం నా వ్యక్తిగత ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను మాత్రమే అతనికి చూపించాను. నేను ప్రెగ్నెంట్ గా ఉన్న సమయంలో తనకు నేను హీరోయిన్ అని తెలిసింది. దీంతో నేను గర్భంతో ఇంట్లో ఉన్నప్పుడు, అతను ఒక్కొక్కటిగా నా సినిమాలు చూడటం ప్రారంభించాడు. అతనికి అవార్డుల కార్యక్రమాలు చూడటమంటే చాలా ఇష్టం. నేను అవార్డులు తీసుకోవడం, రెడ్ కార్పెట్‌పై నడవడం, స్టేజ్‌పై మాట్లాడటం చూసి చాలా ఆశ్చర్య పోయాడు' అంటూ చెప్పుకోచ్చింది అమలాపాల్.

# లక్కీ ఛాన్స్ కొట్టేసిన శ్రీలీల

కిసిక్ అంటూ టీటౌన్‌లో కాదు బాలీవుడ్‌లోనూ క్రేజ్ తెచ్చుకుంది డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల. ఒక్క పాటతో నార్త్ ఆడియన్స్‌ను ఫిదా చేసింది. అంతకు ముందు సుమారు డజన్ సినిమాలు చేసినా రాని ఐడెంటిటీ- పుష్ప2 స్పెషల్ సాంగ్‌తో తెచ్చుకుంది. ఈ మధ్య కాలంలో సౌత్‌లో కాస్త క్లిక్ అయితే చాలు ఇక్కడి ముద్దుగుమ్మ లకు నార్త్ వెంటనే రెడ్ కార్పెట్ వేస్తోంది. అలా శ్రీలీలకు ఛాన్స్ ఇచ్చింది. బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన నటిస్తోంది. దీనికి ఆషికి 3 అనే -టైటిల్ పరిశీలనలో ఉంది. అనురాగ్ బసు దర్శకత్వంలో వస్తోన్న ఈ సినిమాని దీపావళికి రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా రిజల్ట్ తేలకుండానే మరో ఛాన్స్ కొట్టేసిందట శ్రీలీల. యంగ్ హీరో సిద్దార్థ్ మల్హోత్రా సరసన జోడీ కడుతోంది. దర్శకుడు రాజ్ సాండియాలా నెక్స్ట్ ఫిల్మ్‌లో కమిటైనట్లు- తెలుస్తోంది. ఆనంద్ ఎల్ రాయ్ సినిమాను నిర్మిస్తున్నట్లు- టాక్. త్వరలోనే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కబోతుందని సమాచారం. బాలీవుడ్‌లో ఈ క్రేజీ ఆఫర్లు చూస్తుంటే మేడమ్ ఫేట్ ను వాళ్ళు ఏ మాత్రం పట్టించుకోనట్లే కనిపిస్తోంది. తెలుగులో ఇప్పటి వరకు తొమ్మిది సినిమాలు చేస్తే నాలుగు మాత్రమే సూపర్ హిట్స్. అందులో ఒకటి స్పెషల్ సాంగ్. మిగిలినవన్నీ ప్లాప్సే. అయినప్పటికీ ఇప్పటికీ ఆఫర్లు కొల్లగొడుతూనే ఉంది. మాస్ జాతర, లెనిన్ లైన్ లో ఉన్నాయి. చరణ్ పెద్దిలో స్పెషల్ సాంగ్ చేయబోతున్నట్లు- టాక్. ఇవేకాదు తమిళంలో పరాశక్తితో ఎంట్రీ ఇవ్వబోతుంది. శ్రీ లీల కెరీర్ లో భయకంరమైన ప్లాప్స్ ఉన్నా బాలీవుడ్ పిలిచి మరి ఆఫర్స్ ఇస్తోంది.



# సరదా..సరదాగా సాగిన ట్రియాంగిల్ లవ్ యూవీ..సింగిల్



శ్రీవిష్ణు.. వరుస సినిమాలతో దూసుకెళ్తున్నాడు. గతేడాది ఓం భీమ్ బుష్, శ్వాగ్ చిత్రాలతో రెండు సూపర్ హిట్లను తన ఖాతాలో వేసుకున్న శ్రీవిష్ణు.. ఇప్పుడు సింగిల్' అంటూ ప్రేక్షకుల ముందకు వచ్చాడు. ఈ చిత్రంలో కేతిక శర్మ హీరోయిన్‌గా నటించగా, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మించిన ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. . ఇప్పటికే విడుదలైన టీజర్ -ట్రైలర్ పాటలు సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. దానికి తోడు ప్రమోషన్స్ కూడా గట్టిగా చేయడంతో 'సింగిల్'పై హైప్ క్రియేట్ అయింది. భారీ అంచనాల మధ్య శుక్రవారం ప్రేక్షకుల ముందకు వచ్చింది. ఇదొక ట్రయాంగిల్ లవ్‌స్టోరీ. విజయ్ ఓ బ్యాంక్‌లో పని చేస్తుంటాడు. 30 ఏళ్లు దాటినా సింగిల్‌గానే ఉంటాడు. తన జీవితంలోకి కూడా ఒక అమ్మాయి రావాలని ప్రతి రోజు ఆ దేవుడిని కోరుకుంటాడు. ఓ సారి మెట్రో ట్రైన్‌లో పూర్వ(కేతికా శర్మ)ను చూసి ప్రేమలో పడిపోతాడు. ఆమెను ఇంప్రెస్ చేయడానికి స్నేహితుడు అరవింద్(వెన్నెల కిశోర్)తో కలిసి రకరకాల ప్లాన్ వేస్తాడు. ఇదే సమయంలో విజయ్ లైఫ్‌లోకి హరిణి(ఇవానా) వస్తుంది. పూర్వని ప్రేమలో పడేయడానికి విజయ్ ఏంఏం పనులో చేస్తాడో.. హరిణి కూడా కూడా అలానే చేస్తుంది. అసలు హరిణి ఎవరు? విజయ్ ఛీ కొట్టినా అతని వెనకాలే ఎందుకు తిరిగింది? చివరకు విజయ్ ప్రేమను పూర్వ అంగీకరించిందా? లేదా హరిణి ప్రేమలో విజయ్ పడిపోయాడా? లేదంటే మళ్లీ విజయ్ సింగిల్‌గానే మిలిగిపోయాడా? అన్నదే కథ. హీరో ఒక హీరోయిన్‌ని ప్రేమించడం, మరో హీరోయిన్ అతన్ని ప్రేమించడం.. చివరకు ఈ విషయం ముగ్గురికి తెలిసి.. ఒకరు త్యాగం చేసి మరొకరు హీరోని పెళ్లి చేసుకోవడం.. ట్రయాంగిల్ లవ్‌స్టోరీలు అన్ని ఇలానే ఉంటాయి. దర్శకుడు కార్తీక్ రాజు రాసుకున్న స్టోరీ కూడా ఇలానే ఉంటుంది కానీ క్లైమాక్స్‌లో ఆయన ఇచ్చిన ట్విస్ట్ కొత్తగా ఉంటుంది. ముగింపు డిఫరెంట్‌గా ప్లాన్ చేశాడు. కథ పరంగా చూస్తే ఇదొక్కటే కొత్త పాయింట్. మిగతాదంతా రొటీన్, రెగ్యులర్ స్టోరీ. కానీ దర్శకుడు దానికి ఇచ్చిన ట్రీ-ట్‌మెంట్ , రాసుకున్న స్క్రీన్‌ప్లే సినిమాను కాపాడాయి. తెలిసిన కథే అయినా తెరపై శ్రీవిష్ణు వేసే పంచ్ డైలాగులకు, వెన్నెల కిశోర్ ఇచ్చే ఎక్స్‌ప్రెషన్స్ ఫుల్ ఎంటర్టైన్‌మెంట్‌ని అందిస్తాయి. ఎలాంటి సాగదీతలు లేకుండా సినిమా ప్రారంభంలోనే -ట్రైయాంగిల్ ప్రేమకథను మొదలు పెట్టాడు దర్శకుడు. పూర్వని పడేసేందుకు విజయ్ చేసే పనులన్నీ రొటీన్‌గానే ఉన్నా.. శ్రీవిష్ణు బాడీ లాంగ్వేజ్, వన్‌లైన్ పంచ్‌లు బాగా పెలడంతో బోర్ కొట్టదు. సెకండాఫ్‌లో కొన్ని సీన్లు సాగదీతగా అనిపిస్తాయి. అయితే మూర్తి(రాజేంద్ర ప్రసాద్) పాత్ర ఎంట్రీ తర్వాత కథనం కొంతమేర ఎమోషనల్‌గా సాగుతుంది. ఇక చివరి 20 నిమిషాలు డిఫరెంట్‌గా ప్లాన్ చేశాడు దర్శకుడు. ఓ యంగ్ హీరో తో పాటు- ఇద్దరు హీరోయిన్లు గెస్ట్ అప్పీయరెన్స్ ముగింపు మరింత కొత్తగా అనిపిస్తుంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861